RNI No. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

నిజం మా నిజన్

Epaper.Telanganapatrika.in

తెలంగాణ తల్లి

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
నిజం మా నిజన్
18వ వసంతంలోకి

EDITOR :BOORLA VENKATESHAM KARIMNAGAR VOLUME:18 ISSUE:97 WEDNESDAY ,SEPTEMBER 16,2026 PAGES:12 COST: 2 /-

ఎడిటర్ : బూర్ల వెంకటేశం కరీంనగర్ సంపుటి :18 సంచిక :97 బుధవారం, సెప్టెంబర్ 16, 2026, పేజీలు -12 వెల :2/-

CIRCULATED BY : ADILABAD, ASIFABAD, BHADRADRI KOTHAGUDEM, HYDERABAD, JAGITYAL, JAYASHANKER, JOGULAMBA, KAMAREDDY, KHAMMAM, MAHABUBABAD, MAHABOOBNAGAR, MANCHIRYAL, MEDCHAL, MALKAJGIRI, NAGARKARNOOL, NALGONDA, NIRMAL, NIJAMABAD, RAJANNA SIRCILLA, RANGAREDDY, SANGA REDDY, SIDDIPET, SURYAPET, VIKARABAD, WANAPARTHY, WARANGAL (RURAL), WARANGAL (URBAN), YADADRI

## హైదరాబాద్ ట్రాఫిక్, కాలుష్యానికి చెక్

**నగరానికి నలువైపులా కొత్త బస్ టెర్మినల్స్.. కీలక ప్రకటన చేసిన మంత్రి పొన్నం.!**






**తెలంగాణ పత్రిక ప్రతినిధి :** హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నగరంలోకి వచ్చే దూరప్రాంత, అంతర్జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి సిటీ. హైదరాబాద్ నగరంలో రోజురోజుకూ పెరుగుతున్న ట్రాఫిక్ రద్దీ, వాహన కాలుష్యాన్ని తగ్గించడంతో పాటు ప్రజలకు మెరుగైన ప్రజా రవాణా సౌకర్యాన్ని అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకు వెళ్తోందని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. హైదరాబాద్ నగరానికి నలువైపులా ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు [illegible] చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. మిగతా2లో






**సైఫాబాద్ ఘటనపై కేటీఆర్‌కు ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కౌంటర్**

- కేటీఆర్ కంటే తాము ఘాటుగా తిట్టగలమన్న వెంకట్
- తమ తల్లిదండ్రులు సంస్కారం నేర్పించారని వ్యాఖ్య
- తాతా మధు వాడిన భాషనే కేటీఆర్ పీఏ, పీఆర్వోలు పోలీసులపై వాడారని మండిపాటు

2



**నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు**

2

సైఫాబాద్ పోలీస్ స్టేషన్ లో ముసుగులు ధరించిన వ్యక్తులు దాడికి పాల్పడ్డారన్న కేటీఆర్

పీఎస్ బయట, లోపల ఉన్న సీసీటీవీ ఫుటేజీని భద్రపరచాలని డిమాండ్



## ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి



**ప్రిన్స్ ఆగా ఖాన్-5ను కోరిన సీఎం**

**మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు**

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్ :**ఆగా ఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. వీరి ఆధ్వర్వంలోనే మండలి భవనం పునరుద్ధరించినట్లు వివరించారు. సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సాయం కోరుతున్నట్లు చెప్పారు. మూసీ పరివాహక ప్రాంతంలో ఉన్న సిటీ కాలేజ్, ఉస్మానియా ఆసుపత్రి భవనాల పునరుద్ధరణకు సహకరించాలని అగాఖాన్ ఫౌండేషన్‌ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కోరారు. హైదరాబాద్ తాజ్ ఫలక్‌నుమా ప్యాలెస్‌లో మిగతా2లో



## కాంగ్రెస్ భవిష్యత్తు వ్యూహాలు..

- లండన్ బాటలో ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్!
- కొత్త బాస్ వేటలో ఏఐసీసీ హైకమాండ్

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అత్యంత వేగంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లనుండటంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలను కొత్తవారికి మిగతా2లో

## రోడ్డుపై ప్రత్యక్షమైన రూ.15 లక్షల విలువైన ప్రభుత్వ మందులు.!



**తెలంగాణ పత్రిక కామారెడ్డి ప్రతినిధి:** ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే మందులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. సుమారు రూ. 15 లక్షల విలువైన ప్రభుత్వ మందుల నిల్వలను గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డు పక్కన పారబోసిన ఘటన మిగతా2లో

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు

## కాంగ్రెస్ ఓటమి ఖాయం

- ఉద్యోగులతో విభేదించిన ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి రాలేదని కవిత వ్యాఖ్య
- కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని విమర్శలు
- ఉద్యోగులు, ఉపాధ్యాయులను ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని ఆరోపణ
- 630 మండలాలకు 8 మంది పర్మినెంట్ ఎంఈవోలే ఉన్నారని విమర్శ



**తెలంగాణ పత్రిక :**ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై మిగతా2లో



## కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే..

- పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనతోనే ఏఐసీసీ చర్య తీసుకుందని వెల్లడి
- పార్టీ హద్దులు దాటితే ఎవరిపైనైనా చర్యలు తప్పవని స్పష్టీకరణ
- ప్రభుత్వం, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళ్తున్నామని వెల్లడి

2

## దూసుకొస్తున్న గాడ్జిల్లా ఎల్ నినో




**పసిఫిక్‌లో మార్పులను గుర్తించిన ఇస్రో ఉపగ్రహం.!**

**తెలంగాణ పత్రిక ప్రతినిధి హైదరాబాద్:** పసిపిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నీనో ప్రభావంతో దేశవ్యాప్తంగా వర్షాలు కరువైన సంగతి మనకు తెలిసిందే. అయితే ఈ ఎల్‌నీనో అనేది రోజురోజుకూ మరింత బలపడుతుందని.. రాబోయే రోజుల్లో ఇది గాడ్జిల్లా ఎల్‌నీనోగా మారే ప్రమాదం కూడా ఉందని.. ఇటీవల ఇస్రో ప్రయోగించిన జుూా-06 అనే భూపరిశీలన శాటిలైట్ కనిపెట్టింది. సముద్రజీవావరణం, వాటి నుంచి వచ్చే గాలుల్లో మార్పుల ఆదారంగా శాటిలైట్ దీనిని పసిగట్టినట్టు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూఉపరితలంపై జరిగే పరిణామాలను అంచనా వేసేందుకు ఇస్రో పంపిన EOS-06 (ఓషన్‌శాట్-3) మిగతా2లో

# హైదరాబాద్ ట్రాఫిక్, కాలుష్యానికి చెక్..

హైదరాబాద్ నగరానికి నలువైపులా ఆధునిక బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని మంత్రి తెలిపారు. గాజులరామారం, శంషాబాద్, ఎల్బీనగర్, ఘట్కేసర్ ప్రాంతాల్లో బస్ టెర్మినల్స్ ఏర్పాటు చేసే ప్రతిపాదనలపై ప్రభుత్వం దృష్టి సారించిందన్నారు. కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్రతో పాటు ఔటర్ రింగ్ రోడ్డు వైపు నుంచి హైదరాబాద్‌లోకి వచ్చే దూరప్రాంత, అంతర్ జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగరంలోని అంతర్గత ప్రాంతాల్లోకి రాకుండా ఆయా దిశల్లో ఏర్పాటు చేసే టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధంగా కార్యాచరణ రూపొందిస్తున్నట్లు మంత్రి తెలిపారువిమానాశ్రయం వైపు వెళ్లే బస్సులు, హైదరాబాద్‌కు వచ్చే అంతర్‌జిల్లా బస్సులు కూడా అవసరాన్ని బట్టి నిర్దేశిత టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి ప్రయాణికులను నగరంలోని వివిధ ప్రాంతాలకు తరలించే విధంగా లాస్ట్ మైల్ కనెక్టివిటీని బలోపేతం చేయనున్నట్లు వెల్లడించారు. టెర్మినల్స్ నుంచి ప్రయాణికులు తమ గమ్యస్థానాలకు సులభంగా చేరుకునేలా సిటీ ఆర్టీసీ బస్సులు, మెట్రో రైలు, ఎంఎంటీఎస్ సేవలను సమన్వయం చేయాలని ప్రభుత్వం భావిస్తోందన్నారు. దీంతో నగరంలోకి వచ్చే ప్రయాణికులకు సౌకర్యవంతమైన, వేగవంతమైన ప్రజా రవాణా అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు.

**ప్రైవేట్ బస్సుల ఇష్టానుసారం:**

హైదరాబాద్ నగరంలో ప్రైవేట్ బస్సులు ఇష్టానుసారంగా పార్కింగ్ చేయడం, రాత్రి సమయాల్లో రోడ్లపైకి పెద్ద సంఖ్యలో రావడం వల్ల ట్రాఫిక్ రద్దీతో పాటు కాలుష్యం కూడా పెరుగుతోందని మంత్రి తెలిపారు. ఈ సమస్యకు పరిష్కారంగా ప్రైవేట్ బస్సులను కూడా నిర్దేశిత బస్ టెర్మినల్స్ ద్వారా నిర్వహించే విధానంపై ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందన్నారు. అవసరమైన నిబంధనల మేరకు యూజర్ ఛార్జీలు వసూలు చేస్తూ టెర్మినల్స్‌ను వినియోగించుకునే విధానాన్ని పరిశీలిస్తున్నట్లు తెలిపారు. వివిధ రాష్ట్రాలకు వెళ్లే ప్రైవేట్ బస్సులు, ఆర్టీసీ దూరప్రాంత బస్సులు నగరంలోని రద్దీ ప్రాంతాల్లోకి ప్రవేశించకుండా టెర్మినల్స్ వరకు మాత్రమే నడిపించే విధానం అమలులోకి వస్తే నగర ప్రధాన రహదారులపై ట్రాఫిక్ ఒత్తిడి గణనీయంగా తగ్గే అవకాశం ఉందన్నారు. బస్ టెర్మినల్స్ ఏర్పాటుకు అవసరమైన భూమి విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. గాజులరామారం ప్రాంతంలో సుమారు 100 ఎకరాలు, శంషాబాద్ వైపు సుమారు 150 ఎకరాల భూమిని బస్ టెర్మినల్ అవసరాలకు కేటాయించే అంశంపై ప్రభుత్వం సానుకూలంగా పరిశీలిస్తోందన్నారు. భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని టెర్మినల్స్‌ను ఆధునిక సౌకర్యాలతో అభివృద్ధి చేయడంతో పాటు, ప్రయాణికులకు వేచి ఉండే ప్రదేశాలు, పార్కింగ్, కనెక్టివిటీ తదితర సౌకర్యాలను కల్పించేలా ప్రణాళిక రూపొందించనున్నట్లు మంత్రి తెలిపారు. 2,200 ఎలక్ట్రిక్ బస్సులతో ప్రజా రవాణ హైదరాబాద్ నగరంలో ప్రజా రవాణా వ్యవస్థను మరింత బలోపేతం చేసేందుకు రానున్న 2,200 ఎలక్ట్రిక్ బస్సులను సమర్థవంతంగా వినియోగించనున్నట్లు మంత్రి తెలిపారు. కొత్త ఎలక్ట్రిక్ బస్సుల ద్వారా నగరంలోని వివిధ ప్రాంతాలకు మెరుగైన సిటీ బస్ కనెక్టివిటీ కల్పించడంతో పాటు, బస్ టెర్మినల్స్ నుంచి నగరంలోని ప్రతి ప్రాంతానికి ప్రయాణికులు సులభంగా చేరుకునేలా రూట్లను రూపొందించనున్నట్లు తెలిపారు. టెర్మినల్ ఆధారిత ప్రజా రవాణా వ్యవస్థతో నగరంలోకి వచ్చే బస్సుల సంఖ్యను నియంత్రించడంతో పాటు, ప్రయాణికులకు ప్రత్యామ్నాయ ప్రజా రవాణా మార్గాలను అందుబాటులోకి తీసుకురావచ్చన్నారు.

**ట్రాఫిక్, కాలుష్య నియంత్రణకు కీలక అడుగు**

హైదరాబాద్ నగర భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టుకొని ప్రజా రవాణా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. నగరంలోకి వచ్చే దూరప్రాంత, అంతర్‌జిల్లా, అంతర్రాష్ట్ర బస్సులను నగర శివార్లలోని టెర్మినల్స్ వద్దే నిలిపి, అక్కడి నుంచి సిటీ బస్సులు, మెట్రో, ఎంఎంటీఎస్ ద్వారా ప్రయాణికులను గమ్యస్థానాలకు చేర్చే విధానం వల్ల నగరంలోని ప్రధాన రహదారులపై ట్రాఫిక్ రద్దీ తగ్గడంతో పాటు వాహన కాలుష్యం కూడా తగ్గుతుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌ను మరింత సుస్థిరమైన, సమర్థవంతమైన ప్రజా రవాణా నగరంగా తీర్చిదిద్దడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని మంత్రి పొన్నం ప్రభాకర్ స్పష్టం చేశారు.

## ఆ భవనాల పునరుద్ధరణకు సాయం చేయండి. ప్రిన్స్ ఆగా ఖాన్-5ను కోరిన సీఎం

**మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు**

అగాఖాన్ ఫౌండేషన్‌పై అత్యంత గౌరవం ఉందన్న రేవంత్ రెడ్డి కుతుబ్ షాహీ టూంబ్స్ వంటి వారసత్వ సంపద పునరుద్ధరణలో కీలక పాత్ర పోషించారని కొనియాడారు. అగాఖాన్ ఫౌండేషన్ సహకారంతో ఇటీవలే శాసనమండలి భవనాన్ని పునరుద్ధరించుకున్నామని గుర్తు చేసుకున్నారు. ఉస్మానియా ఆసుపత్రి కోసం గోషామహల్‌లో కొత్త భవనాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. ప్రస్తుతం ఉన్న ఉస్మానియా ఆసుపత్రి భవనాన్ని వారసత్వ సంపదగా తీర్చిదిద్దాలని భావిస్తున్నట్లు చెప్పారు. మూసీ నది పునరుజ్జీవం కోసం ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామని, నైట్ ఎకానమీ కోసం తీర్చిదిద్దుతామని వివరించారు.

**30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నాం**

డిసెంబర్ 7, 8, 9 తేదీల్లో ఫ్యూచర్ సిటీలో తెలంగాణ గ్లోబల్ సమ్మిట్ నిర్వహిస్తున్నామని తప్పకుండా హాజరు కావాలని ప్రిన్స్ రహీమ్ అగా ఖాన్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. 100కు పైగా దేశాల ప్రతినిధులు సదస్సుకు హాజరవుతారని చెప్పారు. 2047 నాటికి దేశ జీడీపీలో తెలంగాణ వాటాను 10 శాతానికి పెంచాలన్న లక్ష్యంతో పనిచేస్తున్నట్లు రేవంత్ రెడ్డి చెప్పారు. 30 వేల ఎకరాల్లో ఫ్యూచర్ సిటీని నిర్మిస్తున్నామని, నెట్-జీరో సిటీగా ఉండబోతుందని పేర్కొన్నారు.

# దూసుకొస్తున్న గాడ్జిల్లా ఎల్ నినో..

పసిపిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్‌నీనో ప్రభావంతో దేశ వ్యాప్తంగా వర్షాలు కరువైన సంగతి మనకు తెలిసిందే. అయితే ఈ ఎల్‌నీనో అనేది రోజురోజకూ మరింత బలపడుతుందని.. రాబోయే రోజుల్లో ఇది గాడ్జిల్లా ఎల్‌నీనోగా మారే ప్రమాదం కూడా ఉందని.. ఇటీవల ఇస్రో ప్రయోగించిన జూరా-06 అనే భూపరిశీలన శాటిలైట్ కనిపెట్టింది. సముద్రజీవావరణం, వాటి నుంచి వచ్చే గాలుల్లో మార్పుల ఆదారంగా శాటిలైట్ దీనిని పసిగట్టినట్టు శాస్త్రవేత్తలు చెబుతున్నారు. భూఉపరితలంపై జరిగే పరిణామాలను అంచనా వేసేందుకు ఇస్రో పంపిన జూరా-06 (ఓషన్‌శాట్-3) ఉపగ్రహం అద్భుతమైన పనితీరును కనబరుస్తోంది. భూమికి 741 కిలోమీటర్ల ఎత్తులోని కక్ష్యలో ఉన్న ఈ ఉపగ్రహం, పసిఫిక్ మహాసముద్రంలో బలపడుతున్న శక్తివంతమైన గాడ్జిల్లా ఎల్ నినో ప్రారంభ సంకేతాలను గుర్తించింది రికార్డు చేసింది. వాతావరణ మార్పులు, వర్షపాతంలో తేడాలు స్పష్టంగా కనిపించడానికి ముందే సముద్ర జీవావరణంలో, గాలుల్లో వస్తున్న మార్పులను శాటిలైట్ పసిగట్టింది. ఔమీ అంచనాల ప్రకారం జూన్--ఆగస్టు మధ్య ఎల్ నినో బలపడటానికి 80శాతం అవకాశం ఉందని.. ఇది ఆగస్టు--అక్టోబర్ నాటికి మరింత తీవ్రమై, 2027 ఆరంభం వరకు కొనసాగే ప్రమాదం ఉందని తెలిపింది. అయితే తాజాగా జూరా-06 నుండి వచ్చిన పరిశీలనలు కూడా ఔమీ అంచనాలకు అనుగుణంగా ఉన్నాయని శాస్త్రవేత్తలు తెలిపారు. అయితే వీటి ఆదారంగా శాస్త్రవేత్తలు గమనిస్తున్న కీలక సంకేతం ఏమిటంటే సముద్ర ఆహార గొలుసుకు పునాది అయిన ఫైటోప్లాంక్టన్ అనే సూక్ష్మ సముద్ర మొక్కలు లోని క్లోరోఫిల్ పరిమాణం ఉష్ణమండల పసిఫిక్ ప్రాంతంలో బాగా తగ్గిపోయిందని.. 2024, 2025 సాధారణ పరిస్థితులతో పోలిస్తే 2026 జూన్‌లో ఈ తగ్గుదల చాలా ఎక్కువ ఉన్నట్లు హైదరాబాద్‌లోని నేషనల్ రిమోట్ సెన్సింగ్ సెంటర్ చీ=రాజ గుర్తించింది. ఈ పరిశీలనలోని ప్రత్యేకత ఏమిటంటే సముద్ర ఉపరితల ఉష్ణోగ్రత నమోదు కావడానికి కొన్ని వారాలు పడుతుంది. కానీ క్లోరోఫిల్‌లో మాత్రం మార్పులు వెంటనే కనిపిస్తాయి. కాబట్టి, జూరా-06 లోని ఓషన్ కలర్ మానిటర్, స్కాటరోమీటర్ లు ఎల్ నినోను ముందే గుర్తించి కీలక హెచ్చరిక జారీ చేస్తుందని తెలిపారు. అంచనా వేసినట్లుగా ఎల్ నినో మరింత తీవ్రమైతే, రాబోయే నెలల్లో పసిఫిక్ అంతటా తక్కువ క్లోరోఫిల్ ఉన్న ప్రాంతం మరింత స్పష్టంగా కనిపించవచ్చని ఇస్రో శాస్త్రవేత్తలు పేర్కొన్నారు. సాధారణంగా తూర్పు నుంచి పశ్చిమానికి వీచే గాలులు బలహీనపడి, పడమర వైపు నుంచి వీయడం అనేది ఇది ఎల్ నినో లక్షణాల్లో ఒకటి. సాధారణ పరిస్థితుల్లో వాణిజ్య పవనాలు వెచ్చని ఉపరితల జలాలను పసిఫిక్ మీదుగా పశ్చిమం వైపుకు నెట్టివేస్తాయి, దీనివల్ల దక్షిణ అమెరికా సమీపంలో చల్లని, పోషకాలు అధికంగా ఉన్న జలాలు పైకి వస్తాయి. అదే ఎల్ నినో సమయంలో, ఈ పవనాలు బలహీనపడం లేదా వ్యతిరేక దిశలో వీయడం జరుగుతుంది. దీని ఫలితంగా వచ్చే మార్పులు ప్రపంచవ్యాప్తంగా వాతావరణ ప్రసరణ సరళిని మార్చి, అనేక ఖండాలలో వర్షపాతం, కరువు, వరదలు, ఉష్ణోగ్రతలను ప్రభావితం చేస్తాయి. భారతదేశం మరియు వర్షాకాలంపై ప్రభావం: భారతదేశానికి ఎల్ నినో చాలా ముఖ్యమైనది, ఎందుకంటే చారిత్రాత్మకంగా దీనికి బలహీనమైన నైరుతి రుతుపవన వర్షపాతంతో సంబంధం ఉంది. భారతదేశంలో ప్రతి ఎల్ నినో కరువుకు దారితీయదు.. కానీ బలమైన ఎల్ నినో పరిస్థితులు ఏర్పడినప్పుడు భారతదేశంలో నైరుతి రుతుపవనాలు బలహీనపడటం, వర్షపాతం తగ్గడం, వ్యవసాయంపై ప్రతికూల ప్రభావం పడటం వంటి సమస్యలు తలెత్తుతాయి. ప్రస్తుతం భూమధ్యరేఖ పసిఫిక్‌లో మోస్తరు ఎల్ నినో పరిస్థితులు ఉన్నప్పటికీ, రాబోయే నెలల్లో ఇది మరింత తీవ్రమయ్యే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ పేర్కొంది. మాన్‌సూన్ మిషన్ కపుల్డ్ ఫోర్‌కాస్ట్ సిస్టమ్ (మీమీా) అంచనాలు కూడా ఈ సీజన్‌లో ఎల్ నినో పరిస్థితులు మరింత బలపడతాయని సూచిస్తున్నాయి. అయితే ఈ ఎల్‌నీనో ప్రభావాన్ని కేవలం భారతదేశం మాత్రమే గమనించడం లేదు. ప్రపంచ వాతావరణ సంస్థ కూడా చాలా బలమైన ఎల్ నినో ఆవిర్భవిస్తోందని, అది 2027 ప్రారంభం వరకు కొనసాగవచ్చని హెచ్చరించింది. అదే జరుగుతే జూరా-06 ఉపగ్రహం సేకరిస్తున్న సమాచారం ద్వారా రాబోయే వాతావరణ విపత్తులను, తీవ్ర ఎల్ నినో ప్రభావాన్ని ప్రపంచం మరింత వేగంగా అంచనా వేయడానికి వీలవుతోంది.

## కొండా సురేఖ బర్తరఫ్ బాధాకరమే.. కానీ,: మహేశ్ గౌడ్ కీలక వ్యాఖ్యలు

కొండా సురేఖను మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయడం బాధాకరమేనని టీపీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. అయితే పార్టీ క్రమశిక్షణను ఉల్లంఘించినందుకే ఏఐసీసీ ఈ నిర్ణయం తీసుకుందని స్పష్టం చేశారు. పార్టీ నిర్దేశించిన హద్దులు దాటితే ఎంతటివారిపైనైనా చర్యలు తప్పవని తేల్చిచెప్పారు. హైదరాబాద్‌లో మంగళవారం మీడియాతో చిట్‌చాట్ సందర్భంగా మహేశ్‌కుమార్ గౌడ్ పార్టీ అంతర్గత వ్యవహారాలు, ఇటీవలి పరిణామాలపై మాట్లాడారు. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి, తనకు మధ్య ఎలాంటి విభేదాలు లేవని స్పష్టం చేశారు. ప్రభుత్వాన్ని, పార్టీని సమన్వయంతో ముందుకు తీసుకెళుతున్నామని తెలిపారు. "పార్టీ క్రమశిక్షణే అత్యంత ప్రధానం. ఏఐసీసీ నిర్దేశించిన హద్దులు, పార్టీ లైన్ దాటితే చర్యలు తప్పవు" అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. పార్టీలో ఏమైనా సమస్యలు ఉంటే అంతర్గత వేదికలపై చర్చించుకోవాలని సూచించారు. విషయాలను బహిరంగంగా మాట్లాడి క్రమశిక్షణ ఉల్లంఘిస్తే అధిష్ఠానం ఉపేక్షించదని స్పష్టం చేశారు. రేవంత్‌రెడ్డితో కలిసి ప్రజా సంక్షేమం విస్తరణ, తెలంగాణలో కాంగ్రెస్‌ను మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని మహేశ్‌కుమార్ గౌడ్ చెప్పారు. తమ మధ్య గ్యాప్ ఉందంటూ జరుగుతున్న ప్రచారాన్ని ఎవరూ నమ్మొద్దని కోరారు. కాంగ్రెస్ కార్యకర్తల కష్టంతోనే తెలంగాణలో పార్టీ అధికారంలోకి వచ్చిందని ఆయన పేర్కొన్నారు. సాధారణ కార్యకర్తలకు సైతం పార్టీలో కీలక పదవులు దక్కుతున్నాయని చెప్పారు.

## ఉద్యోగులతో పెట్టుకుంటున్నారు.. కాంగ్రెస్ ఓటమి ఖాయం

ఉద్యోగులు, ఉపాధ్యాయులతో పెట్టుకున్న ప్రభుత్వాలు మళ్లీ అధికారంలోకి వచ్చిన దాఖలాలు లేవని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత అన్నారు. ఉద్యోగులు, ఉపాధ్యాయుల సమస్యలపై హైదరాబాద్ బాగ్ లింగంపల్లిలో మంగళవారం నిర్వహించిన సదస్సులో ఆమె మాట్లాడారు. ఉద్యోగులు, ఉపాధ్యాయులను కాంగ్రెస్ ప్రభుత్వం తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోందని ఆరోపించారు. వారిని చిన్నచూపు చూస్తూ నిర్లక్ష్యం చేస్తోందని మండిపడ్డారు. ఈసారి ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం ఓడిపోవడం ఖాయమని వ్యాఖ్యానించారు. తాము అధికారంలోకి వస్తే ప్రభుత్వ ఉద్యోగులను రాష్ట్ర అభివృద్ధిలో కీలక భాగస్వాములుగా చూస్తామని కవిత చెప్పారు. ఉద్యోగులను గౌరవించేలా, వారు సంతోషంగా పనిచేసేలా తమ ప్రభుత్వం విధానాలు రూపొందిస్తుందని తెలిపారు. తెలంగాణ ఉద్యమ సమయంలో ఉపాధ్యాయులు ఉద్యోగం కన్నా ఉద్యమానికే ప్రాధాన్యం ఇచ్చి పోరాడారని కవిత గుర్తు చేశారు. రాష్ట్రంలో 630 మండలాలకు కేవలం ఎనిమిది మంది పర్మినెంట్ మండల విద్యాధికారులు (ఎంఈవోలు) ఉండటం విద్యా వ్యవస్థపై ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని విమర్శించారు. ఉచిత, నాణ్యమైన విద్య అందాలంటే బలమైన యంత్రాంగం అవసరమని అన్నారు. విద్యార్థుల వివరాలు, రిపోర్టుల పేరుతో ఉపాధ్యాయులను బోధనకు దూరం చేస్తున్నారని ఆరోపించారు. ఒక్క ఉపాధ్యాయుడితో నడుస్తున్న పాఠశాలల్లో పరిస్థితి మరింత దారుణంగా ఉందన్నారు. ఉద్యోగుల సహకారం లేకుండా ప్రభుత్వం ఏ కార్యక్రమాన్నీ సమర్థంగా అమలు చేయలేదని కవిత అన్నారు. రాష్ట్రంలో సంక్షేమ పథకాల అమలు కూడా ఆశించిన స్థాయిలో లేదని విమర్శించారు.

## కాంగ్రెస్ భవిష్యత్తు వ్యూహాలు..

తెలంగాణ కాంగ్రెస్ పార్టీలో అత్యంత వేగంగా రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఏఐసీసీ ఇన్‌చార్జ్ మీనాక్షి నటరాజన్ ఉన్నత చదువుల నిమిత్తం విదేశాలకు వెళ్లనుండటంతో రాష్ట్ర పార్టీ బాధ్యతలను కొత్తవారికి అప్పగించేందుకు కాంగ్రెస్ అధిష్ఠానం కసరత్తు ముమ్మరం చేసింది. లండన్ స్కూల్ ఆఫ్ ఎకనామిక్స్‌లో సుమారు 10 నెలల కాల పరిమితి కలిగిన ప్రత్యేక కోర్సు, రీసెర్చ్ ప్రోగ్రామ్ కోసం ఆమె ఈ నెల 18 నుంచి లండన్ వెళ్లనున్నారు. ఈ మేరకు ప్రత్యక్ష రాజకీయ కార్యకలాపాలు, పార్టీ అధికారిక బాధ్యతల నుంచి తాత్కాలిక విరామం తీసుకునేందుకు ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ నుంచి ఆమె ఇప్పటికే అనుమతి పొందారు. రేసులో కీలక నాయకులు తెలంగాణలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికి, పార్టీ యంత్రాంగానికి మధ్య సమర్థవంతంగా సమన్వయం సాధించే సీనియర్ నేతను ఇన్‌చార్జ్ స్థానంలో నియమించాలని హైకమాండ్ భావిస్తోంది. ఈ క్రమంలో ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, సీనియర్ దళిత నాయకుడు ముకుల్ వాస్నిక్ పేరు ప్రధానంగా పరిశీలనలో ఉంది. వివాదరహిత నాయకుడిగా గుర్తింపు పొందిన ఆయనను రాష్ట్రంలో ట్రబుల్ షూటర్‌గా ఉపయోగించుకోవచ్చని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. అలాగే దక్షిణాది రాష్ట్రాలకు చెందిన తమిళనాడు ఎంపీ జోతిమణి సెంథిల్, మాజీ ఎంపీ చెల్లకుమార్ పేర్లు కూడా అధిష్ఠానం పరిశీలనలో ఉన్నాయి.

**స్థానిక సంస్థల ఎన్నికలే లక్ష్యంగా వ్యూహాలు**

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు, పార్టీ సంస్థాగత బలోపేతమే లక్ష్యంగా కాంగ్రెస్ అధిష్ఠానం నిర్ణయాలు తీసుకుంటోంది. గాంధీభవన్‌లో అంతర్గత విభేదాలకు తావులేకుండా పార్టీని ముందుకు నడిపించే కొత్త ఇన్‌చార్జ్‌పై ఏఐసీసీ త్వరలోనే అధికారిక ప్రకటన విడుదల చేసే అవకాశం ఉంది.

## రోడ్డుపై ప్రత్యక్షమైన రూ.15 లక్షల విలువైన ప్రభుత్వ మందులు.!

ప్రజల ఆరోగ్య రక్షణ కోసం ప్రభుత్వం ఉచితంగా సరఫరా చేసే మందులు తీవ్ర నిర్లక్ష్యానికి గురయ్యాయి. సుమారు రూ. 15 లక్షల విలువైన ప్రభుత్వ మందుల నిల్వలను గుర్తుతెలియని వ్యక్తులు రోడ్డు పక్కన పారబోసిన ఘటన కామారెడ్డి జిల్లా పరిధిలో స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

**ఘటన వివరాలు:**

కామారెడ్డి జిల్లా పరిధిలోని రహదారి పక్కన భారీ ఎత్తున ప్రభుత్వ ఆసుపత్రులకు చెందాల్సిన మందుల పెట్టెలు, ట్యాబ్లెట్ స్ట్రిప్పులు, సిరప్‌లు రోడ్డుపై పారబోసి ఉండటాన్ని స్థానికులు గుర్తించారు. ఉచితంగా పేదలకు అందాల్సిన కాఫ్ సిరప్‌లు, యాంటీబయోటిక్స్, ఇతర అత్యవసర మందులు దారిపొడవునా పడి ఉండటం చూసి ప్రయాణికులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

**అధికారుల నిర్లక్ష్యమే కారణమా?**

కాంట్రాక్ట్ వాహనదారులు లేదా సంబంధిత అధికారుల నిర్లక్ష్యం వల్లే ఈ మందులు రోడ్డుపాలు అయ్యాయా లేక గడువు తీరిపోవడంతో ఎవరికీ తెలియకుండా ఇలా పారబోశారా అనే కోణంలో పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పేద రోగులకు అందాల్సిన అమూల్యమైన మందులు ఈ విధంగా వీధుల పాలవ్వడంపై ప్రజలు, ప్రజాసంఘాలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి, ప్రభుత్వ ధనాన్ని వృధా చేసిన బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## సైఫాబాద్ ఘటనపై కేటీఆర్‌కు ప్రభుత్వ విప్ బల్మూరి వెంకట్ కౌంటర్

బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, ఆయన పీఏ, పీఆర్వోల ప్రవర్తనపై తెలంగాణ ప్రభుత్వ విప్, కాంగ్రెస్ ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్ తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. ఢిల్లీలో మీడియాతో మాట్లాడిన ఆయన, ప్రతిపక్షంలో ఉన్నామనే నిరాశతో బీఆర్ఎస్ నేతలు మీడియా దృష్టిని ఆకర్షించేందుకే నాటకాలాడుతున్నారని దుయ్యబట్టారు. కేటీఆర్ కంటే ఘాటుగా తిట్టడం తమకు వచ్చని, అయితే తమ తల్లిదండ్రులు విజ్ఞత, సంస్కారం నేర్పించారని పేర్కొన్నారు. సైఫాబాద్ పోలీస్ స్టేషన్‌లో కేటీఆర్ పీఏ, పీఆర్వోలపై ఎలాంటి దాడి జరగలేదని ఉన్నతాధికారులు ఇప్పటికే తేల్చిచెప్పారని, గణేశ్ మండపం డీజే అనుమతి కోసం వచ్చిన కొందరు యువకుల సమక్షంలో కేటీఆర్ సిబ్బంది అనవసరంగా రాద్ధాంతం చేశారని మండిపడ్డారు. స్పీకర్‌పై ఎమ్మెల్సీ తాతా మధు వాడిన అనుచిత భాషనే కేటీఆర్ పీఏ, పీఆర్వోలు కూడా పోలీసులపై ఉపయోగించారని, ఇది కేటీఆర్ అహంకారపూరిత వైఖరికి నిదర్శనమని విమర్శించారు. బీఆర్ఎస్ తీరు వల్ల ఒక సామాజిక వర్గానికి చెడ్డపేరు వస్తోందని, తెలంగాణ సమాజానికి, దళితులకు కేటీఆర్ తక్షణమే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. పదేళ్లు ప్రతిపక్షంలో ఉన్నప్పుడు తన పక్కటెముకలు విరిగినా ఏనాడూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించలేదని వెంకట్ అన్నారు. కేటీఆర్ సిబ్బంది ప్రవర్తన మార్చుకోకపోతే పోలీసులు చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారని హెచ్చరించారు.

## నా పీఆర్ఓ, పీఏపై 15 మంది గూండాలు దాడి చేశారు: కేటీఆర్

హైదరాబాద్ లోని సైఫాబాద్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో తన పీఆర్ఓ మహేశ్ మాణిక్య, పీఏ మహేందర్ రెడ్డిపై దాడి చేశారంటూ బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మండిపడ్డారు. యూనిఫాంలో ఉన్న పోలీసు అధికారుల సమక్షంలోనే ముసుగులు ధరించిన 15 మంది గుండాలు లోపలికి చొరబడి పక్కా ప్రణాళికతో ఈ దాడికి పాల్పడ్డారని... రాష్ట్రంలో లా అండ్ ఆర్డర్ వైఫల్యానికి ఇది నిదర్శనమని అన్నారు. ముఖ్యమంత్రి, హోంమంత్రిగా ఉన్న రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ రౌడీ రాజ్యంలా మారిందని, అణచివేతకు తలొగ్గని ప్రతీ పౌరుడికీ భవిష్యత్తులో ఇలాంటి పరిస్థితులే ఎదురవుతాయని ఆందోళన వ్యక్తం చేశారు. అసెంబ్లీ గేటు ఘటనకు సంబంధించి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చి ఉన్నప్పటికీ, రాజకీయ కక్షసాధింపు చర్యల్లో భాగంగానే విచారణ పేరుతో ఉదయాన్నే స్టేషన్‌కు పిలిపించి చీకటి పడే వరకు కాలయాపన చేసి ఈ కుట్రకు తెరలేపారని కేటీఆర్ ఆరోపించారు. కాంగ్రెస్ గుండాలు ఈ దాడికి పాల్పడ్డారా? లేక పోలీసులే మఫ్టీలో ముసుగులు వేసుకుని వచ్చారా? అనే దానిపై నిజాలు బయటకు రావాలంటే తక్షణమే సిట్టింగ్ జడ్జితో స్వతంత్ర విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లోపల, బయట ఉన్న సీసీటీవీ ఫుటేజీని వెంటనే భద్రపరచాలని, గాయపడిన తన సిబ్బందికి రక్షణ కల్పించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. ఈ చర్యలను నిరసిస్తూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని 'ఎక్స్' వేదికగా ట్యాగ్ చేస్తూ 'వెల్‌డన్ కాంగ్రెస్' అంటూ వ్యంగ్యాస్త్రాలు సంధించారు.

# ఎమ్మెల్యే స్పందించాలి.... అధ్వాన్నంగా పాలకుర్తి బస్‌స్టేషన్





-సీసీ రోడ్లు నిర్మించి మౌలిక వసతులు కల్పించాలి
-ఐప్వా రాష్ట్ర కార్యదర్శి అనంతోజు రజిత

పాలకుర్తి,సెప్టెంబర్ 15(తెలంగాణ పత్రిక):

నియోజకవర్గ కేంద్రంలోని పాలకుర్తి బస్‌స్టేషన్ అధ్వాన్నంగా మారి ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదని అఖిల భారత ప్రగతిశీల మహిళా సంఘం (ఐప్వా) రాష్ట్ర కార్యదర్శి, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ రాష్ట్ర కమిటీ సభ్యురాలు అనంతోజు రజిత విమర్శించారు. సోమవారం ఆమె పాలకుర్తి బస్‌స్టేషన్‌ను సందర్శించి పరిస్థితిని పరిశీలించారు. ప్రయాణికులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. బస్‌స్టేషన్ ఆవరణలో సీసీ రోడ్లు లేకపోవడంతో చిన్నపాటి వర్షాలకే గుంతలు ఏర్పడి రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయని ప్రయాణికులు రజిత దృష్టికి తీసుకువచ్చారు. వర్షం పడినప్పుడు గుంతల్లో నీరు నిలిచిపోవడంతో బస్సులు, ద్విచక్ర వాహనాల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని తెలిపారు. గుంతల్లో నీరు నిలిచి దోమలకు ఆవాసాలుగా మారుతున్నాయని, దీంతో ప్రయాణికులు అసౌకర్యానికి గురవుతున్నారని చెప్పారు. ప్రతిరోజూ పెద్ద సంఖ్యలో ప్రజలు వినియోగించే బస్‌స్టేషన్‌లో కనీస మౌలిక వసతులు లేకపోవడం పట్ల రజిత ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలోని బస్‌స్టేషన్ పరిస్థితి ఇంత దయనీయంగా ఉన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడం విచారకరమన్నారు. ప్రయాణికుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి వెంటనే స్పందించాలని డిమాండ్ చేశారు. బస్‌స్టేషన్ ఆవరణలో సీసీ రోడ్లు నిర్మించి గుంతల సమస్యను శాశ్వతంగా పరిష్కరించాలని, ప్రయాణికులకు అవసరమైన మౌలిక వసతులు కల్పించాలని కోరారు. సంబంధిత అధికారులు తక్షణమే బస్‌స్టేషన్ సమస్యలను పరిశీలించి అభివృద్ధి పనులు చేపట్టాలని అనంతోజు రజిత డిమాండ్ చేశారు.

# కాంగ్రెస్ సర్కారులో విద్యార్థులకు బంగారు భవిష్యత్తు





-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు పౌష్టికంగా ఉండాలి..
-రేవంతన్న ప్రభుత్వంలో మెరుగైన విద్యావ్యవస్థ..
-పెద్దపల్లి నియోజకవర్గంలో రూ. 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల..
-రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అల్పాహార కార్యక్రమాన్ని హరే రామ కృష్ణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఆలోచన మేరకు పెద్దపల్లి నియోజకవర్గంలోని కాల్వశ్రీరాంపూర్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రభుత్వవిప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ప్రారంభించారు అనంతరం విద్యార్థులతో కలిసి అల్పాహారంచేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ.ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థులు ఉదయ 9:00 గంటలకే హాజరవుతారని పిల్లల తల్లితండ్రులు గ్రామీణ ప్రాంతంలో వ్యవసాయ, ఇతర పనుల నిమిత్తం ఉదయం 8 గంటలలోపే పనులకు వెళ్లిపోవడం జరుగుతుందని కాబట్టి తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టిలో ఉంచుకొని పిల్లల బంగారు భవిష్యత్తు కోసం వారు పౌష్టికంగా ఉండాలని నాణ్యమైన విద్యను అభ్యసించాలని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు అల్పాహారం పాలు పంపిణీ కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా చేపట్టడం జరిగిందని తెలిపారు. వారానికి 6 రోజులు పిల్లలకు అల్పాహారం ఇడ్లీ సాంబార్, పూరీ ఆలుకుర్మ, దోస, ఉక్మా, మిల్లెట్ ఇడ్లీ సాంబార్, బోండా 6 రకాల టిఫిన్స్ను అందించడం జరుగుతుందని మన పిల్లలు బాగా చదువుకోవాలని విద్యావంతులు కావాలని మన ప్రాంతానికి గ్రామానికి మంచి పేరు తేవాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని తెలిపారు. మన పెద్దపల్లి నియోజకవర్గంలోనే 65 కోట్ల రూపాయలతో పలు ప్రభుత్వ పాఠశాలల్లో కాంపౌండ్ వాల్స్, కొత్త పాఠశాల భవన నిర్మాణాలు, టాయిలెట్స్, పాఠశాల బిల్డింగ్ ఆధునీకరణ మరియు పలు అభివృద్ధి పనులను పూర్తి చేసుకోవడం జరిగిందని గుర్తు చేశారు. శ్రీరాంపూర్ మండల కేంద్రంలో ప్రభుత్వ పాఠశాలను ఆరోజు నేను శాసనసభ్యుడిగా ఉన్నప్పుడు నిర్మాణం చేస్తే మోడల్, కస్తూర్బా పాఠశాలకు దాదాపు రెండున్నర కోట్ల రూపాయలతోని సాంక్షన్ తీసుకొని దాదాపు 30 లక్షలతోని కాంపౌండ్ వాల్ ఇతర పనులను ప్రారంభించుకున్నాంఅన్నారు. గత ప్రభుత్వం విద్యా వ్యవస్థను నిర్వీర్యం చేసిందని కానీ మన ప్రజా ప్రభుత్వం కాంగ్రెస్ సర్కార్లో రెండున్నర సంవత్సరాలల్లో 65 కోట్ల రూపాయలు మన నియోజకవర్గంలో ఇప్పటివరకు ఖర్చు చేసి పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని తెలిపారు. ప్రయివేట్ పాఠశాలల విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో వచ్చి చదువుకుంటున్నరంటే ప్రభుత్వ పాఠశాలలో విద్యా ప్రమాణాలు ఏ విధంగా మెరుగుపడ్డాయో ఇదే నిదర్శనం అని తెలిపారు. అలాగే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు విద్యావ్యవస్థపై 2 గంటల పాటు అసెంబ్లీలో చర్చించినప్పుడు రెండున్నర సంవత్సరాలలో విద్య వ్యవస్థ ఏ విధంగా మెరుగుపరిచామో అసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్షుణంగా వివరించారని తెలిపారు. విద్యను అభివృద్ధి చేయడం కోసం ప్రభుత్వం ముందు ఆలోచనతోని ఉందని అలాగే ఆరుట్లలో తెలంగాణ పబ్లిక్ పాఠశాలను ప్రభుత్వం ప్రారంభించి 1600 విద్యార్థులతోని ఆ పాఠశాల నడుస్తోందని అలాగే రాబోయే రోజుల్లో ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో విద్య ప్రమాణాలను పెంచడమే కాకుండా విద్యార్థులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పెద్దపల్లి నియోజకవర్గంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణం కోసం పనులు ప్రారంభించుకోవడం జరిగిందని పిల్లర్లు వరకు కూడా నిర్మాణం పూర్తి కావడం జరిగిందని సంవత్సర కాలంలో పాఠశాలను పూర్తిచేసుకుని బీసీ ఎస్సీ,మైనారిటీ,ఎస్టి హాస్టల్స్ విద్యార్థులను ఒకే దగ్గరికి చేర్చి ఒకే దగ్గర చదువుకునే విధంగా, ఎలాంటి కుల మత బేధాలు లేకుండా విద్య విషయంలో అందరూ సమానులే అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని చేపట్టారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యాభ్యాసం పొందే పేద విద్యార్థుల ఆకలి బాధలు తీర్చేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ అల్పాహార కార్యక్రమాన్ని ప్రవేశపెట్టడం సంతోషకరమని వారికి పెద్దపల్లి నియోజకవర్గ ప్రజల తరుపున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్,వైస్ చైర్మన్, సింగిల్ విండో చైర్మన్లు మాజీ ఎంపీపీ మాజీ జడ్పీటీసీ, లు మండల పార్టీ అధ్యక్షులు, పలు గ్రామాల సర్పంచ్లు, ఉపసర్పంచ్లు, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# భూపతిపూర్ లో నాలుగవ గిరి ప్రదక్షిణ కార్యక్రమం

రాయికల్ సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక ):



ప్రతీ నెల స్వాతి నక్షత్రం రోజు జగిత్యాల జిల్లా రాయికల్ మండల భూపతిపూర్ గ్రామంలోని నక్కల గుట్ట నరసింహ స్వామీ దేవాలయ గిరిప్రదక్షిణ నిర్వహణ అర్చకులు కాకుస్తం వెంకట రమణ వెంకట కృష్ణ నిర్వహిస్తారని గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు భక్త బృందం తెలిపారు. స్వయంభుగా వెలిసి భక్తుల కొంగుబం గారమై కోరిన కోర్కెలు తీర్చుతున్న శ్రీ లక్ష్మీనరసి ంహ స్వామివారి అవతార స్వాతి నక్షతం మంగ ళవారం రోజు భక్తులు గోవింద నామంతో నినాదా లతో గిరిప్రదక్షిణ చేసారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాప కులైన గ్రామ వాస్తవ్యులు గోనె రాములు యాదవ్ భక్తులు కలిసి ధర్మగ్రంథాలను తలపై ఎత్తుకుని శ్రీ లక్ష్మినారసింహ స్వామి వారి గుట్ట చుట్టు నాలుగవ గిరిప్రదక్షిణ చేసారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు కాకుస్తం వెంకటరమణ, కాకుస్తం వెంకట కృష్ణ మాట్లాడుతూ భక్తుల అభీష్టం మేరకు ప్రతి నెలకు ఒక సారి వచ్చే స్వాతి నక్షత్రం రోజు గిరిప్రదక్షిణ చేపట్టాలని నిర్ణయించామని, భగవత్ కార్యాన్ని భగవంతుడే చేయించుకుంటు న్నాడని అన్నారు. గిరిప్రదక్షిణ వ్యవస్థాపక గురుస్వామి గోనె రాములు యాదవ్ మాట్లాడుతూ శ్రీ కొండ గట్టు గిరిప్రదక్షిణ ప్రారంభైన నుండి ప్రతీసారి పాల్గొనడం ద్వారా స్వగ్రామమైన భూపతిపూర్ లో శ్రీ లక్ష్మీనర సింహ స్వామివారి గిరిప్రదక్షిణ కూడా చేపట్టాలనే సంకల్పం రావడంతో దేవుడి అనుగ్రహం తో తేది: 25/06/2026 న పరాభవనామ సంవత్సరం జ్యేష్ఠ శుక్లపక్షం స్వాతి నక్షత్రం రోజు భక్తులతో కలిసి మొదటి గిరిప్రదక్షిణ చేయడం జరిగిందని అన్నారు. ఆధ్యాత్మికతతోనే మానసిక ప్రశాంతతో సర్వసం కల్పాలు నెరవేరుతాయని అన్నారు. గిరిప్రదక్షిణ కి భక్తులు తరలివచ్చి శ్రీలక్ష్మీనరసింహ స్వామివారి అను గ్రహం పొందాలని అర్చకులు కోరారు. ఈ కార్యక్ర మంలో గ్రామ సర్పంచ్ గుర్రం మహేందర్ -భావన, నాయకులు జక్కుల సాగర్, క్యాతం రాజారెడ్డి, నారా యణ, మల్లయ్య, నర్సారెడ్డీ, అనిల్, సంతోష్, శ్రీనివాస్, వెంకటాద్రి, అశోక్,మహిళలు పాల్గొన్నారు.

# వినాయక చవితి సందర్భంగా గ్రామ దేవతలకు ప్రత్యేక పూజలు

తెలంగాణ పత్రిక సెప్టెంబరు 15.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం లింగరాజుపల్లి గ్రామంలో. వినాయక చవితి శుభదినాన్ని పురస్కరించుకుని గ్రామ ప్రజల సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, గ్రామాభివృద్ధి కోసం ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామ సర్పంచ్ బొడిగే లింగస్వామి ఆధ్వర్యంలో గ్రామ దేవతలకు ప్రత్యేక పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్, పాలకవర్గ సభ్యులు పాల్గొని గ్రామ దేవతలకు భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు. గ్రామ ప్రజలందరూ సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని, గ్రామం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని దేవతలను ప్రార్థించారు. ఈ సందర్భంగా సర్పంచ్ బొడిగే లింగస్వామి మాట్లాడుతూ గ్రామ ప్రజలందరికీ వినాయక చవితి శుభాకాంక్షలు తెలిపారు.

# బాల గణేశుల నిమజ్జనం

తానూర్:15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)




మండలంలో వినాయక చవితి సందర్భంగా ఇళ్లలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించిన ప్రతిమలను నిమజ్జనానికి తీసుకొచ్చారు. గణేష్ విగ్రహాలను చిన్నారులు ఎత్తుకొని గణపతి బొప్పా మోరియా నినాదాలు చేస్తూ సందడి చేశారు. మంగళవారం ఉదయం సమయంలో స్థానిక వాగులో నిమజ్జనం చేశారు.

# బూర చిన్న రమేష్ కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే చల్లా

- నారాయణ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించిన చల్లా ధర్మారెడ్డి



ఆత్మకూరు, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):

ఆత్మకూరు మండలంలోని తిరుమలగిరి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకులు బూర చిన్న రమేష్, బూర సాంబయ్యల తండ్రి నారాయణ ఇటీవల మృతి చెందారు. విషయం తెలుసుకున్న పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం తిరుమలగిరి గ్రామానికి వెళ్లి నారాయణ కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా నారాయణ మృతికి సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మృతుడి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. నారాయణ ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు మనోధైర్యం కలగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో రేవూరు సుధాకర్ రెడ్డి, ఎండి జాకీర్ అలీ, సావురే కమలాకర్ , కాంతాల కేశవరెడ్డి, వంగాల భగవాన్ రెడ్డి, రంపిస మనోహర్ బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యూత్ నాయకులు, గ్రామానికి చెందిన పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొని నారాయణకు నివాళులర్పించారు.

# గిరిజన రిజర్వేషన్ల పెంపు ఘనత కేసీఆర్‌దే



జగిత్యాల పట్టణం (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 15

గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన ఘనత మాజీ సీఎం కేసీఆర్‌కే దక్కుతుందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్‌రెడ్డి అన్నారు. సెప్టెంబర్ 17న కేటీఆర్ పిలుపు మేరకు ప్రతి తండా, గూడెంలో కేసీఆర్‌కు క్షీరాభిషేకం నిర్వహించాలని పిలుపునిచ్చారు.జగిత్యాల బీఆర్ఎస్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గిరిజనుల స్వయం పాలన కోసం తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చడంతో పాటు గురుకులాలు, ఇతర అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టిన ఘనత కేసీఆర్‌దేనన్నారు. పోలీస్ స్టేషన్‌లో జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని, దాడికి పాల్పడిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో దావ వసంత సురేష్‌తో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## భోసి వరసిద్ధి కర్ర వినాయకుడిని దర్శించుకున్న :ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్

తానూర్:15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



మండలంలోని భోసి గ్రామంలో మంగళవారం ఎమ్మెల్యే పవర్ రామారావు పాటిల్ కర్ర వినాయకుడిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని స్వామివారిని వేడుకున్నారు. గ్రామం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని వినాయకుడిని ప్రార్థించినట్లు తెలిపారు.అనంతరం ఆయన్ను ఆలయ కమిటీ సభ్యులు గ్రామస్తులు సన్మానించారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, నాయకులు, గ్రామస్థులు, భక్తుల తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

- డిప్యూటీ తాసిల్దార్ కు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు



ఆత్మకూరు: (తెలంగాణ పత్రిక): సెప్టెంబర్ 15:

17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా అధికారికంగా నిర్వహించాలని బీజేపీ ఆత్మకూరు మండల అధ్యక్షుడు ఉప్పుగల్ల శ్రీకాంత్‌రెడ్డి కోరారు. ఈ మేరకు బీజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆత్మకూరు డిప్యూటీ ఎమ్మార్వోకు వినతిపత్రం అందజేశారు. 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ భారతదేశంలో విలీనమైన చారిత్రక ఘట్టాన్ని స్మరించుకునేలా ప్రతి ఏడాది అధికారిక కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. విమోచన పోరాట చరిత్రను భావితరాలకు తెలియజేసేందుకు పాఠశాలలు, కళాశాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని, హైదరాబాద్‌లో విమోచన మ్యూజియం, జిల్లాల్లో స్మృతి కేంద్రాలు ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా ఉపాధ్యక్షుడు ముత్యాల శ్రీనివాస్‌గౌడ్, గురిజాల శ్రీరామ్‌రెడ్డి, ఆర్‌టీఐ జిల్లా కన్వీనర్ ఎదులాపురం శ్రవణ్‌కుమార్, ఇర్సడ్ల సదానందం, ప్రధాన కార్యదర్శి రవ్వ శివప్రసాద్, మామూనూరి శ్రీనివాస్, పోరెడ్డి ప్రదీప్‌రెడ్డి, జక్కుల మహేందర్, దినేష్, సునీల్‌రెడ్డి, వీరాస్వామి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా: చల్లా

- మృతుల కుటుంబాలకు పరామర్శ
- గాయపడిన నాయకుడికి ఆత్మీయ పలకరింపు

ఆత్మకూరు: (తెలంగాణ పత్రిక):





పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి మంగళవారం ఆత్మకూరు మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి ఇటీవల మృతిచెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తల కుటుంబాలను పరామర్శించారు. నాగయ్యపల్లి, పెద్దాపూర్ గ్రామాల్లో మాజీ వార్డు సభ్యులు అప్పని రాజీరు, బింగి రాజయ్య, చాపర్తి సమ్మయ్య కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. అనంతరం పెంచికలపేట గ్రామంలో ఇటీవల మృతిచె ందిన మందపెల్లి సూరయ్య, కందకట్ల మధుసూదన్ కుటుంబాలను పరామర్శించారు. అలాగే రోడ్డు ప్రమాదంలో గాయపడిన నీరుకుల్ల గ్రామ బీఆర్ఎస్ నాయకుడు పిట్టల ప్రభాకర్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా చల్లా ధర్మారెడ్డి మాట్లాడుతూ కార్యకర్తల కుటుంబాలకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని తెలిపారు. కార్యక్రమాల్లో బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## బీరుపూర్ శ్రీ లక్ష్మీనర్సింహా స్వామి రెండవ గిరి ప్రదర్శనలో పాల్గొన్న భక్తులు

బీరుపూర్, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల జిల్లా బీరుపూర్ మండల కేంద్రంలో పూర్వం కొండపై వెలసిన శ్రీ లక్ష్మి నరసింహా స్వామి రెండవ గిరి ప్రదర్శన వైభవంగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ చీర్నెని శ్రీనివాస్ ఆలయ కార్యనిర్వహణ అధికారి కిరణ్ ఆధ్వర్యంలో ఉదయం 8 గంటలకు రథశాల నుండి మొదలుపెట్టి ప్రదర్శనను భక్తులు భక్తి శ్రద్ధాలతో చేపట్టారు. శ్రీ లక్ష్మి నరసింహా స్వామి జన్మ నక్షత్రం అయిన ప్రతి నెల స్వాతి నక్షత్రంన తప్పకుండ గిరి ప్రదర్శన ఉంటుందని భక్తులందరు భక్తి శ్రద్ధాలతో గిరి ప్రదర్శనలో పాల్గోని స్వామివారి అనుగ్రహం పొందాలని చైర్మన్ సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ ఎలమట్ల హరీష్, ఉప సర్పంచ్ ఏనుగంటి జితేందర్ అర్చకులు సంతోష్ మధు సంతోష్ పాలకవర్గం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలి







- -క్షేత్రస్థాయి పనులను వేగవంతం చేసి నాణ్యతా ప్రమాణాలు పాటించాలి
- -సుల్తానాబాద్‌లో అదనపు తరగతి గదులను రెండు నెలల్లోగా పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తేవాలి
- -ఎస్ఐఆర్ విచారణను మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలి
- -నోటీసులు అందుకున్న ఓటర్లు సంబంధిత పత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలి
- -ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా నమోదు చేయాలి
- -ర్యాకల్ దేవ్‌పల్లి, సుల్తానాబాద్‌లో పాఠశాలలు, ఎస్ఐఆర్ ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి, ప్రతినిధిసెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను నిర్ణీత గడువులోగా పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షఅధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్షమంగళవారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనులను, సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాల అదనపు తరగతి గదుల పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

అనంతరం సుల్తానాబాద్ 5వ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించిఅధికారులకు పలు సూచనలు చేశారు.

**యంగ్ ఇండియా పాఠశాల పనులు వేగవంతం చేయాలి**

ర్యాకల్ దేవ్‌పల్లిలో నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ పాఠశాల నిర్మాణ పనుల పురోగతిని పరిశీలించారు. నిర్ణీత కాలపరిమితికి అనుగుణంగా పనులు పూర్తి చేసేలా ముందస్తు ప్రణాళికతో ముందుకు సాగాలని సూచించారు. క్షేత్రస్థాయిలో చేపట్టాల్సిన పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడవద్దని అధికారులను ఆదేశించారు.

**అదనపు తరగతి గదులను రెండు నెలల్లో పూర్తి చేయాలి**

సుల్తానాబాద్‌లో నూతనంగా నిర్మిస్తున్న ప్రాథమిక పాఠశాల, ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చేపడుతున్న అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను పరిశీలించారు. అదనపు తరగతి గదుల నిర్మాణ పనులను రెండు నెలల వ్యవధిలో పూర్తి చేసి విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు అవసరమైన మౌలిక వసతులు సకాలంలో అందేలా పనులను వేగవంతం చేయాలని, నిర్మాణ పనుల్లో నాణ్యతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు.

**ఎస్ఐఆర్ విచారణను మార్గదర్శకాల ప్రకారం నిర్వహించాలి**

సుల్తానాబాద్ 5వ వార్డులోని శ్రీ వాణి డిగ్రీ అండ్ పీజీ కళాశాలలో జరుగుతున్న ఎస్ఐఆర్ ప్రక్రియను పరిశీలించారు. ఎస్ఐఆర్ విచారణను నిర్దేశిత మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లు తమకు సంబంధించిన ఆధార పత్రాలను సమర్పించేలా చర్యలు తీసుకోవాలని, సమర్పించిన ప్రతి పత్రాన్ని క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు.

**ఓటర్ల సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి**

ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా ఓటర్లకు సంబంధించిన సమస్యలను సాధ్యమైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. నోటీసులు అందుకున్న ఓటర్లకు అవసరమైన సమాచారం అందించి, సంబంధిత పత్రాలను పరిశీలించిన అనంతరం సమస్యలను పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఓటర్ల వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేసే సమయంలో పూర్తి ఖచ్చితత్వంతో నమోదు చేయాలని, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు.ఈ పర్యటనలో టీజీఈడబ్ల్యూఐడీసీ ఈఈ అశోక్ కుమార్, తహసీల్దార్ లు యాకన్న, బషీరోద్దీన్,డిప్యూటీ ఈఈ బాబు రెడ్డి, మారుతి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు,సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధికి అందరూ సహకరించాలి







- -పెద్దపల్లి పట్టణం మరింత సుందరంగా తీర్చిదిద్దుతాం..
- -రోడ్డు వెడల్పు పనులు వేగవంతం చేయాలి..
- -పట్టణాభివృద్ధిలో భాగంగానే మెయిన్ రోడ్డు విస్తరణ..
- -నాణ్యత విషయంలో ఎలాంటి రాజీ లేదు..
- -రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లిఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు..

పెద్దపల్లి, ప్రతినిధి సెప్టెంబర్ 15 ( తెలంగాణ పత్రిక )

పెద్దపల్లి జిల్లా కేంద్రంలోని జెండా చౌరస్తా నుండి మజీద్ వరకు జరుగుతున్న రోడ్డు వెడల్పు సుందరీకరణ పనులను రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు స్థానిక నాయకులు అధికారులతో కలిసి పరిశీలించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూ..పెద్దపల్లి పట్టణంలో జెండా చౌరస్తా నుండి మజీద్ చౌరస్తా వరకు జరుగుతున్న రోడ్డు పనులను పరిశీలించి రోడ్డు నిర్మాణంతో పాటు రెండు పక్కల అండర్ గ్రౌడ్ డ్రైనేజి నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. గత కొన్ని రోజుల నుండి రోడ్డు పనులు జరుగుతున్నాయని బుధవారం నుండి డ్రైనేజీ పనులు ప్రారంభించడం జరుగుతుందని వినాయక చవితి నిమర్జనం లోపు రోడ్డు పనుల్లో ఎలాంటి సమస్యలున్న పరిష్కారం చేస్తామని తెలిపారు. రోడ్డు వెడల్పు కోసం ప్రతి ఒక్కరు సహకరించాలని ప్రభుత్వ విప్ విజయరమణ రావు కోరారు. రోడ్డు 80 ఫిట్లు ఉండాలి కానీ ప్రజల ఆలోచన మేరకే, వ్యాపారస్తుల అభిప్రాయంతో 55 ఫిట్లకు కుదించడం జరిగిందని అన్నారు. జెండా చౌరస్తా నుండి మసీదు వరకు నూతనంగా నిర్మించే రోడ్డు పెద్దపల్లి పట్టణానికి తలమణికంగా ఉంటుందని పెద్దపల్లి పట్టణ ప్రాంతాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తానని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల నుండి జెండా చౌరస్తా ప్రాంతానికి షాపింగ్ కోసం వచ్చే ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చర్యలు తీసుకుంటామని అలాగే రోడ్డు వెడల్పు పనులకు వ్యాపార వర్గాలు ప్రజలందరూ సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు కోరారు.ఈ కార్యక్రమంలో పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్, కమిషనర్, కౌన్సిలర్లు మరియు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.

# గిరిజనులకు పది శాతం రిజర్వేషన్ కల్పించిన ఘనత కేసీఆర్ కే దక్కుతుంది

- టి. జీవన్ రెడ్డి
- -సెప్టెంబర్ 17 న ప్రతి తండాలో కెసిఆర్ కు క్షీరాభిషేకం చేయాలని పిలుపు

జగిత్యాల, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):



జగిత్యాల విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంతసురేష్ విలేకరుల సమావేశంలో మాట్లాడుతు తెలంగాణ ఉద్యమ నేత మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ గిరిజనుల హక్కుల రక్షణ కోసం రిజర్వేషన్ 6 నుండి 10 శాతం పెంచారని రిజర్వేషన్ పెంపు పై సెప్టెంబర్ 17 న కేటిఆర్ ఆదేశాల మేరకు ప్రతి తండాలో కెసిఆర్ కు క్షీరాభిషేకం చేయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో రేవంత్ రెడ్డి డైరెక్షన్ లో దాడులు జరుగుతున్నాయని పోలీస్ స్టేషన్ లో దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామని దాడి చేసిన వారిపై తక్షణమే కేసులు నమోదు చేయాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు. కెసిఆర్ గిరిజనులు హక్కుల రక్షణ తోపాటు స్వయం పాలన కోసం తండాలను పంచాయతీలుగా ఏర్పాటు చేశారని స్థానిక సంస్థలలో రిజర్వేషన్లు కల్పించారని గుర్తు చేశారు. 50 శాతానికి మించి రిజర్వేషన్లు పెంచకూడదనే ఇంద్ర సహాని కేసు ఉన్నప్పటికీ గిరిజనుల జనాభాకు అనుగుణంగా రిజర్వేషన్ 6 నుండి 10 శాతానికి పెంచి న్యాయపరమైన చిక్కులు రాకుండ కేంద్ర ప్రభుత్వం ఆమోదం కోసం నివేదిక కూడ పంపారని తెలిపారు. రేవంత్ రెడ్డి పాలనలో ప్రజలకు పోలీస్ స్టేషన్ లో కూడ రక్షణ కరువైందని దుయ్యబట్టారు. నేరంతో సంబంధం లేకపోయిన అరెస్టు చేయడం సీ సీ కెమెరాలు ఉండగా కాంగ్రెస్ గుండాలు పోలీసు విచారణ గదిలోకి వెళ్ళి దాడి చేయడాని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో దాడులు రేవంత్ రెడ్డి స్క్రీన్ ప్లే, డైరెక్షన్ లో నడుస్తున్నాయని మండిపడ్డారు. కేటీఆర్ పిఆర్ఓను అరెస్టు చేసి పోలీసు స్టేషన్ లో దాడి చేయడం పరోక్షంగా కేటీఆర్ పై కుట్ర పూరిత దాడియేనని అన్నారు. దాడి చేసిన గుండాలపై తక్షణమే కేసు నమోదు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జగిత్యాల జిల్లా పరిషత్ మాజీ ఛైర్పర్సన్ దావా వసంతసురేష్ మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో ఎస్టీలకు 6 శాతం రిజర్వేషన్ ఉంటే తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత కేసీఆర్ గిరిజనుల హక్కుల రక్షణ కోసం 6 నుండి 10 శాతం రిజర్వేషన్ పెంచారని గుర్తు చేశారు. గిరిజనుల ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ జయంతినీ అధికారికంగా నిర్వహించాలని రాబోయే రోజుల్లో రేవంత్ రెడ్డికి ప్రజలు తగిన గుణపాఠం చెప్పే రోజుకు దగ్గరలోనే ఉన్నారని హెచ్చరించారు. ఈ సమావేశంలో కౌన్సిలర్స్ దేవేందర్ నాయక్ తోట హరీష్ సర్పంచ్లు జున్ను రాజేందర్ పొనగంటి మహేష్ శీలం సురేందర్ నాయకులు ఐల్నేని వెంకటేశ్వరరావు కోలుముల రమణ కళ్లేపల్లి దుర్గయ్య ఆనంద్ రావు వొల్లెం మలేశం రాధాకిషన్ గుండ మధు తేలు రాజు ధర్మయ్య బానోవత్ వసంత్ బానోవత్ పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలి







**-తరగతి గదిలో పాఠాలు బోధించిన కలెక్టర్**

**-జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా**

**ముధోల్:15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**

విద్యార్థులు చదువుపై దృష్టి పెట్టాలని నిర్మల్ జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని (కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం) కేజీబీవీ ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. పాఠశాలకు చేరుకున్న కలెక్టర్ ను విద్యార్థులు మర్యాదపూర్వకంగా స్వాగతం పలికారు. పాఠశాల పరిసరాలను కలెక్టర్ పరిశీలించి చుట్టూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని స్థానిక ఎంపీడీవో లవ కుమార్ కు సూచించారు.అనంతరం తరగతి గదిలో విద్యార్థులకు పాఠాలను బోధించి ప్రశ్నలు అడిగి సమాధానాలు రాబట్టారు. గణితం పై విద్యార్థులు పట్టు సాధించాలని గంటపాటు పాఠాలను కలెక్టర్ బోధించారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూసుకోవాలని సిబ్బందికి సూచించారు. సిలబస్ ప్రకారం తరగతులను ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు వార్షిక పరీక్షలను ప్రణాళిక ప్రకారంగా సిద్ధం చేయాలని అన్నారు. వార్షిక పరీక్షల విషయమై పదవ తరగతి విద్యార్థులను పూర్తయిన సిలబస్ ను అడిగే తెలుసుకున్నారు. తరగతి గదులు లెక్కలు చెప్పిన కలెక్టర్ సరైన సమాధానాలు ఇచ్చిన విద్యార్థులకు పెన్నులను ప్రధానం చేశారు. దీంతో నిర్మాణంలో ఉన్న కేజీబీవీ పాఠశాల పనులను కలెక్టర్ పరిశీలించారు. అనంతరం పాఠశాలలో ప్రతిష్టించిన వినాయకుని కి ప్రత్యేక పూజలను చేసి మొక్కులను తీర్చుకున్నారు. ఈ తనిఖీల్లో డిఈవో భోజన్న, తహసిల్దార్ శ్రీలత, సర్పంచ్ షబానా ఏజజ్జోదిన్,ఎంపీడీవో లవ కుమార్, మండల విద్యాధికారి రమణారెడ్డి,కేజీబీవీ ప్రిన్సిపాల్ ఫరత్ బేగం, ఆయా శాఖాలాధికారులు తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ రక్షణ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడిగా ఎన్నికైన క్రాంతి కుమార్

**-కల్వకుంట్ల కవితకు మర్యాదపూర్వకంగా కృతజ్ఞతలు తెలిపిన జిల్లా బాధ్యుడు.**

**భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15**



తెలంగాణ రక్షణ సేన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బాధ్యతలను సముద్రాల క్రాంతి కుమార్ చేపట్టారు. పార్టీ అధిష్ఠానం తనపై నమ్మకంతో జిల్లా బాధ్యతలను అప్పగించిన నేపథ్యంలో ఆయన తెలంగాణ రక్షణ సేన చీఫ్ కల్వకుంట్ల కవితను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా జిల్లా బాధ్యతలు అప్పగించినందుకు కల్వకుంట్ల కవితకు సముద్రాల క్రాంతి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. జిల్లాలోని అన్ని మండలాలు, పట్టణాలు, గ్రామాల్లో పార్టీ కార్యకలాపాలను విస్తరించడంతో పాటు ప్రజా సమస్యలను గుర్తించి వాటి పరిష్కారం కోసం ప్రజల తరఫున పోరాటాలు నిర్వహించేందుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారు. యువత, మహిళలు, కార్మికులు, రైతులు, విద్యార్థులు తదితర వర్గాలను పార్టీతో అనుసంధానం చేసేందుకు చర్యలు చేపడతామని తెలిపారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో తెలంగాణ రక్షణ సేనకు బలమైన కేడర్‌ను నిర్మించేందుకు, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సమన్వయంతో ముందుకు సాగుతానని సముద్రాల క్రాంతి కుమార్ స్పష్టం చేశారు. పార్టీ అధినేత కల్వకుంట్ల కవిత సూచనలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తూ జిల్లాలో పార్టీకి ప్రజల్లో మరింత ఆదరణ తీసుకురావడమే లక్ష్యంగా ముందుకు సాగుతామని తెలిపారు.

# ఐలమ్మను మహిళాలు స్ఫూర్తిగా తీసుకోవాలి

**-సబ్కా సాత్ --సబ్కా వికాత్**

**-నినాదాలకే పరిమితమైన బిజెపి**

**-ఐద్వా జాతీయ కార్యదర్శి కనినిక గోష్**

**పాలకుర్తి,సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**







సబ్కా సాత్ సబ్ నినాదాలకి బిజెపి పరిమితమైందని పోరాటాల ద్వారానే ప్రభుత్వం మెడలు వంచాలని ఐద్వా జాతీయ కార్యదర్శి కనినిక గోష్ అన్నారు. మంగళవారం పాలకుర్తి నియోజకవర్గ కేంద్రంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారోత్సవాలను పురస్కరించుకొని వీరవానితుల స్ఫూర్తి యాత్ర పాలకుర్తిలో ప్రారంభ సందర్భంగా వీరనారి ఐలమ్మ కాంస్య విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు, అనంతరం ఏర్పాటు చేసిన సభకు ఐద్వా జిల్లా కార్యదర్శి ఎండి షబానా అధ్యక్షత వహించగా. ముఖ్యఅతిథిగా కనినిక గోష్, జాతీయ ఉపాధ్యక్షురాలు ఎస్ పుణ్యావతితో కలిసి వారు మాట్లాడుతూ 1946 సంవత్సరం నుండి 1951 సంవత్సరం వరకు ఐదు సంవత్సరాల పాటు సాగిన సమరం మొదటి భూస్వాములు దొరలు జాగిన్దారులు నైజాంతో జరిగిన పోరాటం తర్వాత యూనియన్ సైన్యాలతో కొనసాగిందన్నారు.కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చాక మహిళలపై అత్యాచారాలు, దాడులు అణిచివేత పెరగాయని నాటి నైజాం కు నేటి బిజెపి ప్రభుత్వానికి తేడా ఏం లేదన్నారు, అప్పటి హైదరాబాద్ రాజ్యంలోని తెలంగాణ రైతాంగం తిరుగుబాటు చేశారని కులమత ప్రాంతంగా భేదాలు లేకుండా ఆ పోరాటంలో ప్రజలు భాగస్వాములు అయ్యారని పోరాట ఫలితంగా హైదరాబాద్ సంస్థానం భారతదేశంలో సెప్టెంబర్ 17న విలీనమైందన్నారు.చాకలి ఐలమ్మ పోరాటంతో ఉద్యమం మొదలై దొడ్డి కొమురయ్య అమరత్వంతో నైజాం రాజ్యం అంత అగ్గి రగులుకుందని, విసునూరు రాపాక రామచంద్ర రెడ్డి ని గడగడ లాడించిన ఐలమ్మ, మల్లు స్వరాజ్యం స్ఫూర్తితో నేటి బిజెపి ప్రభుత్వం పైన మహిళలుఉద్యమించవలసిన అవసరం ఏర్పడిందని వారు అన్నారు.ఐద్వ రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి మాట్లాడుతూ..తెలంగాణ రైతాంగ తిరుగుబాటులో ఆర్ఎస్ఎస్ బిజెపి పాత్ర లేదని ఐద్వ రాష్ట్ర కార్యదర్శి మల్లు లక్ష్మి అన్నారు, హిందూ మహాసభ నాయకులు భూస్వాములకే వంత పాడారని. సాయిదా రైతాంగ పోరాటాన్ని హిందూ ముస్లింల మధ్య పోరుగా చిత్రీకరిస్తున్నారని, ఇది వారి వంకర బుద్ధికి నిదర్శనమని, ఉద్యమం దొరలు భూస్వామునకు జాబిందార్లకు వ్యతిరేకంగా రైతులు సబ్బండ వర్గాలు జరిగిన ఉద్యమాన్ని హిందూ దొరలు హిందూ ప్రజలను పిప్పి చేశారని, ముస్లిం రాజైన నిజాం హిందూదళల దోపిడీకి అండగా నిలబడాలని, ఈ వాస్తవాన్ని మరిపించి ఎన్నో ముస్లిం తగాదాగా చిత్రీకరించడం అంటే దొరల దోపిడీకి కొమ్ము కాయడమేనని, ప్రజా పోరాటాన్ని అవమానించడం రాజకీయ లబ్ధి కోసం బిజెపి చేస్తున్న వక్రీకరణ కుట్రనుష్ట తిప్పికొట్టాలని వారు పిలుపునిచ్చారు.

# రీ-సర్వే పనులను పకడ్బందీగా వేగవంతంగా పూర్తి చేయాలి

**-జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్ లత**

**-నాన్ కెడస్ట్రాల్ రిసర్వే ఎంజాయ్మెంట్ రీ-సర్వే పనుల పరిశీలన**

**జగిత్యాల, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని శనివారంపేట్ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే ఎంజాయ్ మెంట్ రీ-సర్వే పనులను జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) బి.ఎస్ లత క్షేత్రస్థాయిలో పరిశీలించారు. రీ-సర్వే ప్రక్రియను ప్రణాళికా బద్ధంగా పకడ్బందీగా చేపట్టి నిర్ణీత గడువులోగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇప్పటి వరకు ఎంత విస్తీర్ణంలో రీ సర్వే పూర్తయిందని ఇంకా ఎంత మేర చేపట్టాల్సి ఉందని పనులు ఎన్ని రోజుల్లో పూర్తవుతాయనే వివరాలను రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. సర్వే నంబర్ల వారీగా ఎలాంటి పొరపాట్లు లేకుండ ఖచ్చితంగా రీ-సర్వే నిర్వహించాలని సూచించారు. భూ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలనే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా భూముల రీసర్వే కార్యక్రమాన్ని చేపడుతోందని తెలిపారు. ఈ రీసర్వేలో భాగంగా గ్రామ సరిహద్దులను నిర్ధారించి ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం అత్యాధునిక సర్వే పరికరాల సహాయంతో వ్యవసాయ భూములను సర్వే చేయనున్నట్లు చెప్పారు. సర్వే పూర్తయిన అనంతరం భూ వివరాలను ప్రజలకు తెలియజేస్తారని పేర్కొన్నారు. మొదట గ్రామ బౌండరీపై లైసెన్సుడ్ సర్వేయర్లు మండల సర్వేలు కలిసి రీ సర్వే చేస్తారని తర్వాత ఒక్కొక్క రైతు వారిగా రీసర్వే నిర్వహిస్తారని తెలిపారు. జగిత్యాల జిల్లాలో మొదటి విడతగా 70 గ్రామాల్లో రీసర్వే చేపట్టాలని ప్రభుత్వం ఆదేశించిందని తెలిపారు. ప్రస్తుతం ఎంజాయ్మెంట్ రీసర్వే కొనసాగుతుందని నడికుడ గ్రామంలో నాన్ కెడస్ట్రాల్ రీసర్వే చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ మండల సర్వేయర్ రెవెన్యూ సిబ్బంది గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## పేదల పక్షపాతి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

**- ఎమ్మెల్యే సంజయ్ కుమార్**



**జగిత్యాల, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**

జగిత్యాల రూరల్ మండల్ తిప్పన్నపెట్ గ్రామానికి చెందిన చింతకుంట రాజా నర్సయ్య ఇటీవల విద్యుత్ షాక్ తో మరణించగా అతని భార్య లక్ష్మి కి మంజూరైన విద్యుత్ ప్రమాద చెక్కు 50 వేలు జగిత్యాల పట్టణం బుడిగ జంగాల కాలనికి చెందిన సిరిగిరీ ఎల్లవ్వ విద్యుత్ షాక్ తో మరణించగా భర్త వెంకటయ్యకు 4 లక్షల 50 వేల బాండ్ ను తెలంగాణ ప్రభుత్వం విద్యుత్ శాఖ ద్వారా మంజూరైనా చెక్కులను ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ క్యాంప్ కార్యాలయంలో లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షులు గాజంగి నందయ్య కౌన్సిలర్ పిట్ట ధర్మరాజు జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు కౌన్సిలర్ దుమాల రాజ్ కుమార్ టీపీసీసీ సెక్రటరీ బండ శంకర్ కో-ఆప్షన్ సభ్యుడు గట్టు సతీష్ నాయకులు తిరుమలయ్య సమీండ్ల శ్రీనివాస్ అడువాల లక్ష్మణ్ బాలముకుందం నక్కల రవీందర్ రెడ్డి రౌతు గంగాధర్ ములసపు మహేష్ లైశెట్టి విజయ్ గోపి శ్రీనివాస్ ఏడిఈ జవహర్ నాయక్ ఏఈలు బంగారు ప్రవీణ్ సుందర్ గట్టు రాజు విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లా రబ్బీ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా పుస్కూరి శ్రీనివాస్ రావు



**పాలకుర్తి,సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**

జనగాం జిల్లా రబ్బీ అసోసియేషన్ నూతన చైర్మన్‌గా పుస్కూరి శ్రీనివాస్ రావుని జనగాం జిల్లా రబ్బీ అసోసియేషన్ కమిటీ సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ సందర్భంగా నూతన చైర్మన్‌గా ఎన్నికైన పుస్కూరి శ్రీనివాస్ రావుకి కమిటీ సభ్యులు శుభాకాంక్షలు తెలిపారు.

## భోసి వినాయకుడి సన్నిధిలో అధికారుల పూజలు

**-వరసిద్ధి కర్ర వినాయకుడిని దర్శించుకున్న:ముధోల్ సిఐ రవీందర్ నాయక్ ,తానూర్ ఎస్సై షేక్ జుబేర్, ఎంపీడీవో శ్రీధర్**



**తానూర్:15సెప్టెంబర్ (తెలంగాణ పత్రిక)**

మండలంలోని భోసి గ్రామంలోని శ్రీ వరసిద్ధి కర్ర వినాయకుడిని మంగళవారం ముధోల్ సీఐ రవీందర్ నాయక్, తానూర్ ఎస్సై షేక్ జుబేర్, ఎంపీడీఓ శ్రీధర్, దర్శించుకున్నారు. ఈ సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అధికారులను ఘనంగా సన్మానించి, జ్ఞాపికలను అందజేశారు.



## బాల గణేశుల నిమజ్జనం

**తానూర్:15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)**



మండలంలో వినాయక చవితి సందర్భంగా ఇళ్లలో భక్తిశ్రద్ధలతో ప్రతిష్టించిన ప్రతిమలను నిమజ్జనానికి తీసుకొచ్చారు. గణేష్ విగ్రహాలను చిన్నారులు ఎత్తుకొని గణపతి బొప్పా మోరియా నినాదాలు చేస్తూ సందడి చేశారు. మంగళవారం ఉదయం సమయంలో స్థానిక వాగులో నిమజ్జనం చేశారు.

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

# భక్తి శ్రద్ధలతో వినాయక చవితి



తానూర్: 15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల వ్యాప్తంగా సోమవారం వినాయక చవితి పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఆయా మండపాల్లో పండితుల చేతుల మీదుగా విఘ్నేశ్వర విగ్రహాలను ప్రతిష్ఠించి పూజలు చేశారు. అనేక కుటుంబాలు నియమ నిశిష్టత ఇళ్లలో ముందు గుంద్రాలు గీసి బొజ్జగణపయ్య స్వాగతం పలికారు. పర్యావరణహితంలో భాగంగా ఎక్కువమంది మట్టి ప్రతిమలను ప్రతిష్ఠించి పూజలు,దూప, దీవ, నైవేద్యాలు సమర్పించారు.

# మట్టి గణపతి విగ్రహాల పంపిణీ

-పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతులు

తానూర్: 15 సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)



వినాయక చవితి ని పురస్కరించుకొని సోమవారం బైంసా పట్టణంలో శ్రీ దత్త సాయి మల్టీ స్పెషలిస్ట్ ఆసుపత్రి ప్రాంగణంలో డాక్టర్ విజయ్ ఆనంద్ జాదవ్, డాక్టర్ హర్ష గారి ఆధ్వర్యంలో గాథ తొమ్మిదేళ్లుగా మట్టి గణపతి ప్రతిమలను ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. వినాయక చవితి సందర్భంగా రసాయనాలతో తయారు చేసిన విగ్రహాలకు బదులుగా మట్టి ప్రతిమలను వినియోగించాలని ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు. డాక్టర్ మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. మట్టి గణపతి ప్రతిమలను ప్రతిష్ఠించడం ద్వారా నీటి కాలుష్యాన్ని నివారించవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వైద్యులు, ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు, ఆస్పత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# ఎనగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా పసుల ప్రణయ్ కుమార్



రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 15, తెలంగాణ పత్రిక.

ఈరోజు ఎనగల్ గ్రామ కాంగ్రెస్ పార్టీ నూతన అధ్యక్షుడిగా ఎన్నికైన పసుల ప్రణయ్ కుమార్ ఆధ్వర్యంలో, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ని మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా తన ఎన్నికకు సహకరించి, ప్రోత్సహించిన ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ కి ప్రణయ్ కుమార్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ ముసుకు ముకుంద రెడ్డి, మాజీ జెడ్పీటీసీ నాగం కుమార్ గారు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గసికంటి ప్రభాకర్, లాండే తిరుపతి, లింగంపల్లి సత్తయ్య, పల్లి ప్రశాంత్ గౌడ్, లింగంపల్లి హన్మంత్, గొర్రె సంతోష్, ఎదురుగట్ల అజయ్, లాండే సత్తయ్య, బంటు శంకర్, రేగుల నారాయణ, గడ్డం దేవయ్య, రేగుల వెంకటేశం, పసుల సంతోష్, పడమటి మధు, సిరిసిల్ల ఆశయ్య, కట్కూరి రవి, పడమటి గంగారం, లాండే నందయ్య, పాకిడే ఉదయ్, గసికంటి సంతోష్, గడ్డం అన్వేష్ గౌడ్, కట్కూరి దేవానందం తదితరులు పాల్గొన్నారు.

# స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేసిన సర్పంచ్

ముథోల్:15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక ):



మండలంలోని వెంకటాపూర్ గ్రామంలో సర్పంచ్ శ్రావణి గంగా శేఖర్ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన రేషన్ స్మార్ట్ కార్డులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రభుత్వం రేషన్ వ్యవస్థను మరింత పారదర్శకంగా సులభతరంగా మార్చేందుకు స్మార్ట్ రేషన్ కార్డులను అందజేస్తోందన్నారు. వీటి ద్వారా రేషన్ సరుకుల పంపిణీ ప్రక్రియ వేగంగా సులభంగా జరిగే అవకాశం ఉందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబం ప్రభుత్వం అందిస్తున్న రేషన్ సౌకర్యాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అదేవిధంగా రేషన్ లేనివారు మీ సేవలో దరఖాస్తు చేసుకున్నట్లయితే రేషన్ పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మెరుగైన సేవలే లక్ష్యంగా అధికారులు పనిచేయాలి

-భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలి.
-ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం త్వరితగతిన పూర్తి చేయాలి.
-యంగ్ ఇండియా పాఠశాల నిర్మాణ పనులను వేగవంతం చేయాలి.
-విధుల్లో నిర్లక్ష్యంపై ఆర్ఐ, ఎంపీడీవోపై చర్యలకు ఆదేశాలు.
-జిల్లా కలెక్టర్ అంకిత్.





భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15

దుమ్ముగూడెం మండలం మల్కానపల్లి, చిన్నబండిరేవు గ్రామాల్లో జరుగుతున్న వివిధ అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ అంకిత్ మంగళవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ప్రజలకు ప్రభుత్వ పథకాలు, సేవలు సకాలంలో అందేలా అధికారులు బాధ్యతాయుతంగా పనిచేయడంతో పాటు, పరస్పర సమన్వయంతో పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో కొనసాగుతున్న భూ రీ సర్వే పనులను కలెక్టర్ అంకిత్, భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠతో కలిసి పరిశీలించారు. సుమారు 2 కిలోమీటర్లు అటవీ ప్రాంతం గుండా నడిచి క్షేత్రస్థాయిలో సర్వే పనుల పురోగతిని పరిశీలించారు. గ్రామ సరిహద్దులు, భూముల విస్తీర్ణం, ఎంజాయర్ల వివరాలు, పాత రెవెన్యూ రికార్డులు, క్షేత్రస్థాయి కొలతలు, రీ సర్వే పురోగతిపై అధికారులను అడిగి తెలుసుకున్నారు. గ్రామ సరిహద్దుల నిర్ధారణ పూర్తయినప్పటికీ రీ సర్వే ప్రక్రియ పెండింగ్‌లో ఉండటంపై కలెక్టర్ సంబంధిత అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. పాత రికార్డులు, మ్యాప్‌లు, క్షేత్రస్థాయి కొలతలను సమన్వయం చేసి భూ రికార్డుల్లో పూర్తి స్పష్టత తీసుకురావాలని సూచించారు. సర్వే పరిధిలో సుమారు 120 మంది ఎంజాయర్లు ఉన్నట్లు అధికారులు వివరించగా, వారి సంఖ్య, భూ వివరాలు, పట్టాదారు పాసుపుస్తకాల పరిస్థితి, రీ సర్వే పురోగతిపై కలెక్టర్ సంబంధిత ఆర్ఐను ప్రశ్నించారు. అయితే ఆర్ఐ సరైన వివరాలను, ప్రాథమిక సమాచారాన్ని స్పష్టంగా అందించలేకపోవడంతో కలెక్టర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. భూ రికార్డులు, సర్వే వివరాలపై క్షేత్రస్థాయి అధికారులు పూర్తి అవగాహన కలిగి ఉండాలని, విధుల్లో నిర్లక్ష్యం వహిస్తే శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సంబంధిత ఆర్ఐపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అటవీ ప్రాంతాలకు సంబంధించిన పాత సర్వే రికార్డులు, సరిహద్దుల వివరాలను అటవీ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుని రీ సర్వేను వేగవంతం చేయాలని సూచించారు. దుమ్ముగూడెం మండలంలో మొత్తం 8 గ్రామాల్లో భూ రీ సర్వే చేపడుతున్నట్లు అధికారులు తెలిపారు. ఇప్పటివరకు 5 గ్రామాల సరిహద్దుల నిర్ధారణ పూర్తికాగా, 3 గ్రామాల్లో గ్రామసభలు పూర్తయ్యాయని, లింగాపురం పరిధిలో సుమారు 250 ఎకరాల్లో రీ సర్వే జరుగుతున్నట్లు వివరించారు. మిగిలిన పనులను నిర్ణీత కాలవ్యవధిలో పూర్తి చేసేలా ప్రత్యేక దృష్టి సారించాలని కలెక్టర్ ఆదేశించారు. మల్కానపల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి, లబ్ధిదారుల వారీగా నిర్మాణ పురోగతిని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో గుడిసెల్లో నివసిస్తున్న కుటుంబాల సంఖ్య, వారికి నిర్వహించిన సర్వే వివరాలను ఎంపీడీవో వివేక్ చంద్రను అడిగి తెలుసుకునే ప్రయత్నంలో సరైన సమాచారం అందించలేకపోవడంపై కలెక్టర్ అసంతృప్తి వ్యక్తం చేశారు. విధుల్లో నిర్లక్ష్యం, సరైన సమాచారం అందించకపోవడంపై ఎంపీడీవోకు చార్జ్‌మెమో జారీ చేసి, 24 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆదేశించారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ ప్రయోజనం అందేలా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాన్ని నిరంతరం పర్యవేక్షించి, పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సూచించారు. చిన్నబండిరేవు గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించారు. పాఠశాల భవనాలు, తరగతి గదులు, వసతి గృహాలు, ఇతర మౌలిక వసతుల నిర్మాణ పురోగతిని పరిశీలించి అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు వసతి, భోజనం, క్రీడలు, ఇతర అవసరమైన సౌకర్యాలు సమగ్రంగా అందేలా క్యాంపస్‌ను అభివృద్ధి చేయాలని సూచించారు. నిర్మాణ పనులను వేగవంతం చేయడంతో పాటు నాణ్యతా ప్రమాణాలు, సాంకేతిక నిబంధనలు, ప్రభుత్వ మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటిస్తూ నిర్ణీత గడువులో పనులు పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ యంత్రాంగం ప్రధాన లక్ష్యమని కలెక్టర్ అంకిత్ అన్నారు . ప్రతి అధికారి తన పరిధిలోని పనులపై పూర్తి అవగాహన కలిగి, క్షేత్రస్థాయిలో నిరంతరం పర్యవేక్షిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. ఈ పర్యటనలో తహసీల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో వివేక్ చంద్ర, ఆర్ఐ, సర్వే అధికారులు, రెవెన్యూ, గృహ నిర్మాణ, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ పరిరక్షణకు మట్టి గణపతుల పంపిణీ

-నంగునూరులో ఉచితంగా మట్టి వినాయక విగ్రహాల పంపిణీ

నంగునూరు, సెప్టెంబర్ 15(తెలంగాణ పత్రిక):



వినాయక నవరాత్రి ఉత్సవాల సందర్భంగా నంగునూరు మండల కేంద్రంలో మట్టి గణపతుల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. సాధుల రాజు స్వయంగా మట్టి గణపతులను తయారు చేశారు. వాటిని సోమవారం భక్తులకు ఉచితంగా పంపిణీ చేశారు. స్థానిక సర్పంచ్ సనాదుల బాలపోచయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సాదుల పవన్, ఎస్ఐ వివేక్, సొసైటీ చైర్మన్ కోల రమేశ్ గౌడ్, ఉప సర్పంచ్, ఫోరం రాష్ట్ర కార్యదర్శి కోల శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీటీసీ చౌడుచర్ల జయపాల్ రెడ్డి తదితరులు విగ్రహాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. మట్టి గణపతులను ప్రతిష్ఠించి పూజించాలని కోరారు. భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాలను నిర్వహించాలని తెలిపారు. మట్టి విగ్రహాలు పర్యావరణానికి ఎంతో మేలు చేస్తాయని చెప్పారు. రసాయనాలతో తయారయ్యే విగ్రహాలకు బదులుగా మట్టి గణపతులను ఉపయోగించాలని సూచించారు. ప్రతి సంవత్సరం సాదుల రాజు మట్టిని సేకరిస్తున్నారు. వాటితో గణపతి విగ్రహాలను తయారు చేస్తున్నారు. వాటిని ప్రజలకు ఉచితంగా అందిస్తున్నారు. పర్యావరణ పరిరక్షణకు ఆయన చేస్తున్న కృషిని పలువురు అభినందించారు. మట్టి గణపతుల తయారీ, పంపిణీ కార్యక్రమం ఆదర్శంగా నిలుస్తుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో వివిధ పార్టీల నాయకులు వల్లపు రెడ్డి రజనీకర్ రెడ్డి, చౌడుచర్ల వెంకట్ రాంరెడ్డి, కోల మహేందర్ గౌడ్, వెంకట్ రెడ్డి, దాసరి రవి తదితరులు పాల్గొన్నారు. గ్రామస్థులు పెద్ద సంఖ్యలో కార్యక్రమానికి హాజరయ్యారు. మట్టి గణపతులను స్వీకరించారు. పర్యావరణహిత వినాయక చవితిని జరుపుకోవాలని ప్రతిజ్ఞ చేశారు.

# పర్వతం నన్ను పరీక్షించింది... నేను విజయంతో సమాధానం ఇచ్చాను

-ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో 72 కి.మీ. పరుగు పూర్తి చేసిన ఏఆర్ కానిస్టేబుల్ అనిల్‌కు జిల్లా ఎస్పీ అభినందనలు

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్, 15, తెలంగాణ పత్రిక.






లడఖ్‌లో 17,618 అడుగుల ఎత్తులో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఖర్దుంగ్ లా ఛాలెంజ్‌లో 72 కి.మీ. అల్ట్రా మారథాన్‌ను 13 గంటల 23 నిమిషాల 54 సెకన్లలో పూర్తి చేసి, మరుసటి రోజు లడఖ్ మారథాన్ 42.2 కి.మీ.లను కూడా పూర్తి చేసిన రాజన్న సిరిసిల్ల జిల్లా ఏఆర్ కానిస్టేబుల్ అనిల్‌ను జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే అభినందించారు. సముద్ర మట్టానికి సుమారు 17,618 అడుగుల ఎత్తులో, అత్యంత కఠినమైన కొండ ప్రాంతాలు, తీవ్రమైన వాతావరణ పరిస్థితులను ఎదుర్కొంటూ పట్టుదల, ఆత్మవిశ్వాసంతో అనిల్ లక్ష్యాన్ని పూర్తి చేశారు. ప్రజాసేవలో విధులు నిర్వర్తిస్తూనే ఇటువంటి ప్రతిష్టాత్మక ఈవెంట్లలో విజయాలు సాధిస్తూ పోలీస్ ఫోర్స్‌లోని యువ సిబ్బందికి అనిల్ ఆదర్శంగా నిలిచారని ఎస్పీ అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కానిస్టేబుల్ అనిల్ మాట్లాడుతూ ఖర్దుంగ్ లా పర్వత మార్గం నా శారీరక, మానసిక సామర్థ్యాలకు కఠిన పరీక్షగా నిలిచింది. ప్రతి అడుగు నా పరిమితులను పరీక్షించినా, నా ఆత్మస్థైర్యాన్ని ఓడించలేకపోయింది. లక్ష్యాన్ని చేరుకోవాలనే సంకల్పంతో 72 కి.మీ. పరుగును పూర్తి చేశాను అని తెలిపారు.

# తుంకిమెట్లలో వీరభద్ర స్వామి జయంతోత్సవం

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 బొంరాస్‌పేట్:



మండలంలోని తుంకిమెట్ల గ్రామంలో శ్రీ వీరభద్రేశ్వర ఆలయంలో మంగళవారం శ్రీ వీరభద్ర స్వామి జయంతోత్సవాన్ని భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. జయంతోత్సవం సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు చేపట్టి స్వామివారికి అభిషేకాలు, పూజలు నిర్వహించారు. ఆలయానికి వచ్చిన భక్తులు స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. వీరభద్ర స్వామి జయంతోత్సవాన్ని పురస్కరించుకుని ఆలయ పరిసరాలను శుభ్రపరిచి, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశారు. పూజా కార్యక్రమాల అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందించారు. ఈ సందర్భంగా స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని భక్తులు ప్రార్థించారు. కార్యక్రమంలో వీరశైవ సమాజం సభ్యులు, పెద్దలు, యువతతో పాటు గ్రామానికి చెందిన భక్తులు పాల్గొన్నారు. భక్తులు భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. జయంతోత్సవంతో ఆలయ పరిసరాలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకున్నాయి.

# 30వ రోజుకు చేరిన పాలిటెక్నిక్ విద్య పరిరక్షణ ఉద్యమం

**-జీవో 97పై ఆందోళన కొనసాగింపు**

**-పాలిటెక్నిక్ విద్య పరిరక్షణకు ఐక్య పోరాటం**

**నంగునూరు, సెప్టెంబర్ 15(తెలంగాణ పత్రిక):**

తెలంగాణ రాష్ట్రంలోని పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థ పరిరక్షణ కోసం చేపట్టిన ఉద్యమం 30వ రోజుకు చేరుకుంది. సిద్దిపేట జిల్లా రాజగోపాల్ పేట ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో ఈ ఆందోళన కొనసాగుతోంది. జీవో 97 నిర్ణయాలపై పాలిటెక్నిక్ వర్గాలు అభ్యంతరం వ్యక్తం చేస్తున్నాయి. పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకతను కాపాడాలని వారు డిమాండ్ చేస్తున్నారు. విద్యా ప్రమాణాలను పరిరక్షించాలని కోరుతున్నారు. విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. బోధనా, బోధనేతర సిబ్బంది ప్రయోజనాలను కాపాడాలని కోరుతున్నారు.

**30 రోజులుగా ఆందోళన**

గత 30 రోజులుగా వివిధ శాంతియుత కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసనలు కొనసాగిస్తున్నారు. జీవో 97పై ప్రభుత్వం పునఃపరిశీలన చేయాలని డిమాండ్ చేస్తున్నారు. పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన అన్ని వర్గాలతో చర్చించాలని కోరుతున్నారు.

ఉపాధ్యాయులు, ఉద్యోగులు, విద్యార్థుల అభిప్రాయాలను పరిగణనలోకి తీసుకోవాలని సూచిస్తున్నారు. అన్ని అంశాలను పరిశీలించిన తర్వాతే నిర్ణయం తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

**జీవో 97పై సమగ్ర చర్చ అవసరం**

జీవో 97 వల్ల పాలిటెక్నిక్ విద్యా వ్యవస్థపై ప్రభావం



పడే అవకాశం ఉందని ఆందోళనకారులు తెలిపారు. అకడమిక్ వ్యవస్థపై కూడా ప్రభావం ఉండవచ్చని పేర్కొన్నారు. పరిపాలనా విధానంపై ప్రభావాన్ని పరిశీలించాలని కోరుతున్నారు. సిబ్బంది సేవా అంశాలను కూడా పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు. విద్యార్థుల విద్యా, ఉపాధి అవకాశాలను దృష్టిలో ఉంచుకోవాలని కోరుతున్నారు. డిప్లొమా సాంకేతిక విద్య భవిష్యత్తును కాపాడాలని డిమాండ్ చేస్తున్నారు.

**విద్యార్థుల భవిష్యత్తే లక్ష్యం**

పాలిటెక్నిక్ విద్య రాష్ట్రంలో సాంకేతిక మానవ వనరుల అభివృద్ధికి కీలకమని నిర్వాహకులు తెలిపారు. పాలిటెక్నిక్ విద్యకు ఉన్న ప్రత్యేకతను కాపాడటం అవసరమని పేర్కొన్నారు. విద్యా ప్రమాణాలు తగ్గకుండా చూడాలని కోరారు. విద్యార్థులకు నాణ్యమైన డిప్లొమా విద్య అందేలా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. "ఇది కేవలం ఉద్యోగుల సమస్య కాదు. ఇది పాలిటెక్నిక్ విద్యకు సంబంధించిన అంశం. విద్యార్థుల భవిష్యత్తుకు సంబంధించిన అంశం. సాంకేతిక విద్య భవిష్యత్తుకు సంబంధించిన అంశం" అని నిర్వాహకులు తెలిపారు.

**ఐక్యంగా ఉద్యమం**

పాలిటెక్నిక్ విద్య పరిరక్షణ కోసం అన్ని వర్గాలు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. "ఐక్యతే బలం" అనే స్ఫూర్తితో ఉద్యమాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఉద్యమాన్ని శాంతియుతంగా కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజాస్వామ్య పద్ధతిలో తమ డిమాండ్లను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామని పేర్కొన్నారు.

ప్రభుత్వ స్పందన కోసం ఎదురుచూపు 30వ రోజుకు చేరుకున్న ఉద్యమంపై ప్రభుత్వం సానుకూలంగా స్పందించాలని నిర్వాహకులు కోరారు. పాలిటెక్నిక్ వర్గాల ఆందోళనలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. జీవో 97పై సమగ్ర చర్చ నిర్వహించాలని డిమాండ్ చేశారు. పాలిటెక్నిక్ విద్య ప్రత్యేకతను కాపాడేలా నిర్ణయం తీసుకోవాలని కోరారు. విద్యార్థుల భవిష్యత్తుకు నష్టం కలగకుండా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సిబ్బంది ప్రయోజనాలను కూడా పరిరక్షించాలని కోరారు. తమ డిమాండ్లు పరిష్కరించే వరకు ఉద్యమాన్ని కొనసాగిస్తామని నిర్వాహకులు స్పష్టం చేశారు. అవసరమైనంత కాలం శాంతియుతంగా పోరాటం కొనసాగిస్తామని తెలిపారు. ఈ ఆందోళనలో పాతూరి శ్రీనివాస రెడ్డి, రాజు, రామకృష్ణ, రాజమౌళి, విజయ్ కుమార్, కవిత, జ్యోతి, వైదేహి, కమాల్ అహ్మద్, కిషోర్, మంజుల, వాణి, బాలమణి, అనిత, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

# చెక్కపల్లి ఉన్నత పాఠశాలలో ఘనంగా హిందీ దివస్ వేడుకలు

**-జాతీయ సమైక్యతకు హిందీ భాష ప్రతీక**

**-ప్రధానోపాధ్యాయులు లోకిని కిషన్**

**వేములవాడ రూరల్, సెప్టెంబర్, 15, తెలంగాణ పత్రిక.**

వేములవాడ రూరల్,చెక్కపల్లి స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెక్కపల్లిలో హిందీ దివస్ వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా పాఠశాలలో ఏక్ పేడ్ హిందీ కే నామ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు లోకిని కిషన్ అధ్యక్షత వహించగా, హిందీ భాషా పండితులు రేపాక రవి కార్యక్రమాన్ని సమన్వయం చేశారు.ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు లోకిని కిషన్ మాట్లాడుతూ. భారతదేశంలో విభిన్న సంస్కృతులు, భాషలు ఉన్నప్పటికీ దేశ ప్రజలను ఏకం చేయడంలో హిందీ భాష కీలక పాత్ర పోషిస్తోందని పేర్కొన్నారు. విద్యార్థులు మాతృభాషతో పాటు జాతీయ భాష





అయిన హిందీని నేర్చుకుంటే దేశవ్యాప్తంగా ఉన్నత అవకాశాలు అందిపుచ్చుకోవచ్చని సూచించారు. హిందీ ఉపాధ్యాయులు రేపాక రవి మాట్లాడుతూ.1949 సెప్టెంబర్ 14న రాజ్యాంగ సభ హిందీని అధికార భాషగా గుర్తించిందని, అప్పటి నుండి ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 14న హిందీ దివస్ జరుపుకుంటున్నామని గుర్తుచేశారు. హిందీ నేర్చుకోవడం వల్ల జాతీయ సమైక్యతకే కాకుండా జాతీయ స్థాయిలో ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రాణించడానికి విస్తృత అవకాశాలు లభిస్తాయని విద్యార్థులకు వివరించారు.ఈ వేడుకల సందర్భంగా విద్యార్థులకు హిందీ వ్యాసరచన, హిందీ ఖాపీ, దేశభక్తి గీతాలాపన మరియు వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పోటీల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీధర్, నీరజ, సంతోష్, రాజు, అజయ్, సురేష్ మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్రమంగా గుడుంబా విక్రయం ఇద్దరిపై కేసులు

**- 46 లీటర్ల గుడుంబా స్వాధీనం విలువ రూ.18,400**

**- సిఐ బాబులాల్**

**ఆత్మకూరు, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు గ్రామంలో అక్రమంగా గుడుంబా విక్రయిస్తున్నారనే సమాచారం మేరకు ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని, వారి వద్ద నుంచి 46 లీటర్ల అక్రమ గుడుంబాను స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న గుడుంబా విలువ సుమారు రూ.18,400 ఉంటుందని పోలీసులు అంచనా వేశారు. ఆత్మకూరు సీఐ బాబులాల్ తెలిపిన వివరాల ప్రకారం.. మంగళవారం గ్రామంలో పోలీసులు పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అక్రమంగా గుడుంబా కొనుగోలు చేసి





విక్రయిస్తున్నారనే సమాచారం అందింది. దీంతో పోలీసులు, తోట రాములు గుండెబోయిన రాధిక లను అదుపులోకి తీసుకుని తనిఖీ చేయగా, వారి వద్ద మొత్తం 46 లీటర్ల గుడుంబా ఉన్నట్లు గుర్తించారు. గుడుంబాను స్వాధీనం చేసుకుని, ఇద్దరిపై వేర్వేరుగా కేసులు నమోదు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆత్మకూరు పోలీస్‌స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బాబూలాల్ మాట్లాడుతూ.. గ్రామాల్లో అక్రమంగా గుడుంబా తయారు చేయడం, నిల్వ చేయడం, విక్రయించడం లేదా అక్రమంగా రవాణా చేయడం వంటి చర్యలకు పాల్పడితే చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అక్రమ మద్యం కార్యకలాపాలపై నిరంతరం నిఘా కొనసాగిస్తామని, ప్రజలు ఇలాంటి విషయాలు తమ దృష్టికి వచ్చినప్పుడు పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. నిందితులపై సంబంధిత చట్టపరమైన నిబంధనల ప్రకారం కేసులు నమోదు చేసి తదుపరి చట్టపరమైన చర్యలు చేపట్టినట్లు సీఐ వెల్లడించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే రేవూరి

**- ఆత్మకూరు మండలానికి చెందిన 56 లబ్ధిదారులకు రూ.20.58 లక్షల ఆర్థిక సాయం**

**ఆత్మకూర్ సెప్టెంబర్ 17, (తెలంగాణ పత్రిక):**

ఆత్మకూరు మండలానికి చెందిన 56 మంది లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ కింద మంజూరైన రూ.20,58,000 విలువైన చెక్కులను పరకాల క్యాంప్ కార్యాలయంలో మంగళవారం పంపిణీ చేశారు. పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి లబ్ధిదారులకు చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కుటుంబాలకు ప్రభుత్వం సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా అండగా నిలుస్తోందన్నారు. ముఖ్యంగా అనారోగ్యంతో బాధపడుతూ వైద్య చికిత్సలకు అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సి వస్తున్న కుటుంబాలకు ఈ ఆర్థిక సాయం కొంత ఉపశమనం కలిగిస్తుందని తెలిపారు.





అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆత్మకూరు మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 56 మంది లబ్ధిదారులకు మంజూరైన మొత్తానికి సంబంధించిన చెక్కులను అందజేయడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కమలాపురం రమేష్,ఆత్మకూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు రేవురి జలంధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, పరకాల కాంగ్రెస్ సేవాదళ్ అధ్యక్షులు ఏరుకొండ రవీందర్ గౌడ్, ఆత్మకూరు సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి రాజు, కిసాన్ సెల్ అధ్యక్షులు రేవూరి జయపాల్ రెడ్డి, కటాక్ష పూర్ సర్పంచ్ షబాన ఘఫూర్ తనుగుల సందీప్, మార్క రజనీకర్ , చిదురాల శ్రీనివాస్ రెడ్డి అల్వాల రవి, కంచ రవి , ఉడుత రాజేందర్ ,జిల్లా కాంగ్రెస్ కమిటీ సభ్యులు, ఆయా గ్రామాల సర్పంచులు, సమన్వయ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్ బాధితుడి కుటుంబానికి అండగా జూపల్లి భాస్కర్‌రావు

**-చికిత్స ఖర్చుల కోసం రూ.20 వేల ఆర్థిక సహాయం అందజేత...**



**తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) సెప్టెంబర్ 15**

విద్యుత్ షాక్‌కు గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే శ్రీరాములు కుటుంబానికి వెల్దండ సింగిల్ విండో చైర్మన్, బీఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు జూపల్లి భాస్కర్‌రావు అండగా నిలిచారు.వెల్దండ మండలం చెదురుపల్లి గ్రామానికి చెందిన పోలే శ్రీరాములు సుమారు 15 రోజుల క్రితం విద్యుత్ షాక్‌కు గురయ్యారు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్యం కోసం కల్వకుర్తిలోని మహిత హాస్పిటల్‌లో ఆయనకు చికిత్స అందిస్తున్నారు.ఈ విషయం తెలుసుకున్న జూపల్లి భాస్కర్‌రావు మానవతా దృక్పథంతో స్పందించి ఆసుపత్రికి వెళ్లి శ్రీరాములు కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం చికిత్స ఖర్చుల నిమిత్తం రూ.20 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. బాధితుడి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, శ్రీరాములు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఆపద సమయంలో తమ కుటుంబానికి అండగా నిలిచి ఆర్థిక సహాయం అందించిన జూపల్లి భాస్కర్‌రావుకు శ్రీరాములు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. అవసరమైన సమయంలో బాధిత కుటుంబాలకు సహాయం అందించడం అభినందనీయమని స్థానికులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చెదురుపల్లి సర్పంచ్ దన్సింగ్ నాయక్, మాజీ ఎంపీపీ వెంకటయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..

## సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణి చేసిన కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్



**జగిత్యాల, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):**

కోరుట్ల మెట్పల్లి మల్లాపూర్ మండల్ పరిధిలోని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ తన క్యాంపు కార్యాలయంలో కోరుట్ల మండలానికి చెందిన లబ్ధిదారులకు 8 లక్షల 50 వేలు విలువైన 44 సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణి చేశారు. మెట్పల్లి మండలానికి చెందిన 35 మంది లబ్ధిదారులకు 9 లక్షల 73 వేల రూపాయాలను మరియు మల్లాపూర్ మండలంలోని ఎంపీడీఓ కార్యాలయంలో 18 మంది లబ్ధిదారులకు మొత్తం 8 లక్షల 50 వేలు విలువైన సీఎంఆర్ఎఫ్ చెక్కులను కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ అందజేశారు.

## లంబోదర యూత్ అసోసియేషన్ వినాయక మండపంలో ప్రత్యేక పూజలు



**మేడ్చల్ 15 తెలంగాణ పత్రిక:**

లంబోదర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపాన్ని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రామన్న గారి రాఘవేందర్ గౌడ్ సందర్శించారు. ఈ సందర్భంగా మండపంలో కొలువుదీరిన గణనాథునికి ప్రత్యేక పూజలు నిర్వహించి, భక్తిశ్రద్ధలతో స్వామివారిని దర్శించుకున్నారు. వినాయక చవితి పర్వదినం సందర్భంగా ప్రజలందరికీ విఘ్నాలు తొలగి, సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలు, శాంతి సమృద్ధులు కలగాలని రాఘవేందర్ గౌడ్ ఆకాంక్షించారు. యువత ఆధ్వర్యంలో భక్తిశ్రద్ధలతో వినాయక మండపాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్ర విజయరావు, కుత్తడి నర్సింగరావు, కుత్తడి శివకుమార్, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట

**-మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ రావు పటేల్**



ముధోల్: 15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

ప్రజారోగ్యానికి సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పెద్దపీట వేస్తున్నట్లు ముధోల్ మాజీ ఎమ్మెల్యే భోస్లే నారాయణ పటేల్ అన్నారు. ఇటీవల ఆరోగ్య కారణాలతో సీఎం సహాయనిధి కింద మంజూరు చేసుకున్న లబ్ధిదారులకు భైంసా పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ముధోల్ మండలంలోని బోరిగాం ఎర్రం పోసాని రూ.33500, అష్ట నాగభూషణం రూ.39వేలు, విట్టోలి నాగారం రూ.10వేలు, ఎడ్ బిడ్ తండా పార్వతి బాయి రూ 21వేలు, తరోడ మెహబూబ్ ఖాన్ రూ.60వేలు, ముధోల్ రూ.35500, కారేగాం ఈశ్వర బాయి రూ.47500,ఎడ్ బిడ్ మాజీ సర్పంచ్ విట్టల్ 2.50 వేలు చెక్కులను అందజేశారు. కాంగ్రెస్ పార్టీ తోనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అష్ట సర్పంచ్ రావుల శ్రీనివాస్,నాయకులు ప్రేమ్ నాథ్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు అజీజ్, సోషల్ మీడియా కన్వీనర్ నాజిమ్, నాయకులు జమీల్, రాం నాథ్ ,పోతా రెడ్డితో పాటు కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన ఎస్జీఎఫ్ క్రీడలు





పాపన్నపేట, సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రమైన పాపన్నపేట ఉన్నత పాఠశాల ప్రాంగణంలో మూడు రోజులపాటు జరగనున్న ఎస్ జి ఎఫ్ క్రీడలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వీటిని స్థానిక ఎస్సై శ్రీనివాస్ గౌడ్ ప్రారంభించగా, స్థానిక సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, తాసిల్దార్ సతీష్ ఎంపీడీవో విష్ణు, మండల విద్యాధికారి ప్రతాప్ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కబడ్డీ, కోకో , వాలీబాల్ పోటీలు నిర్వహించనున్నారు. మండల పరిధిలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు భారీ సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనగా, పాపన్నపేటకు చెందిన అడ్వకేట్ స్వర్గీయ చింతల వెంకటేశం సతీమణి బహుమతులు బహుకరించగా, క్రీడాకారులకు అవసరమైన ఇతర సామాగ్రిని మల్లంపేట గ్రామానికి చెందిన సాయినాథ్ రావు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశం, పిడి లు రమేష్,నరేష్, ,భట్టు రేణుక,రాజేందర్, భూపేందర్,మహిపాల్, ప్రసాద్ తో పాటు ఉపాధ్యాయులు అంజా గౌడ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఓబీసీ మోర్చా బలోపేతానికి కృషి చేయాలి



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 15:

భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా రాష్ట్ర, జిల్లా పార్టీ నాయకత్వం ఇచ్చే సూచనలను పాటిస్తూ పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొని ఓబీసీ మోర్చాకు మంచి పేరు తీసుకురావాలని ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు జెకె శేఖర్ యాదవ్ పిలుపునిచ్చారు. ఉప్పల్ నియోజకవర్గానికి చెందిన ఓబీసీ నాయకులు మంగళవారం జెకె శేఖర్ యాదవ్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనను శాలువాతో సత్కరించారు. అనంతరం శేఖర్ యాదవ్ మాట్లాడుతూ నాయకులు నిరంతరం ప్రజల్లో ఉండి ప్రజా సమస్యలను గుర్తించి, వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్కరూ సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు విద్యాసాగర్, జిల్లా కార్యదర్శి వెంకటేశ్వర్లు, జిల్లా అధికార ప్రతినిధి రాజు యాదవ్, ఆఫీస్ జాయింట్ సెక్రటరీ వసుంధర, ఐటీ సెల్ కో-కన్వీనర్ రమేష్ యాదవ్, ఉప్పల్ అసెంబ్లీ కో-కన్వీనర్ సబిత యాదవ్, విజేత అనిత, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

# తిప్పాపూర్ గోశాలలో 193 జతల కోడెల పంపిణీ







**-రాజన్న ప్రసాదంగా కోడెల పంపిణీ**
**-భక్తులు పాలు మరవని చిన్న కోడెలను సమర్పించవద్దు**
**-భక్తులకు అందుబాటులో నిజ కోడె సమర్పించే అవకాశం**
**-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్**
**-హాజరైన జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**
**-రైతులకు జతల కోడెల పంపిణీ**

వేములవాడ, సెప్టెంబర్, 15, తెలంగాణ పత్రిక.

రైతులకు రాజన్న ప్రసాదంగా కోడెలను పంపిణీ చేస్తున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెలను సన్న, చిన్నకారు రైతులకు రాజన్న ప్రసాదంగా అందించే కార్యక్రమాన్ని మంగళ వారం ముఖ్య అతిథిగా ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు రైతులకు కోడెలను అందజేశారు.ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ.. కోరిన కోరికలు తీర్చే తండ్రిగా భక్తుల విశ్వాసాన్ని పొందిన రాజన్నకు కోడె మొక్కు చెల్లించడం విశిష్టమైన సంప్రదాయమన్నారు. కోడెలను గతంలో స్వచ్ఛంద సంస్థలకు అందించే సమయంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని, ఈ నేపథ్యంలో నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులకు అందించాలనే ఆలోచనతో ప్రజా ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని చెప్పారు. ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆలోచనలో భాగంగా ఈ కార్యక్రమాన్ని మరింత పద్ధతిగా అమలు చేస్తున్నామని స్పష్టం చేశారు. జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో కమిటీ ఏర్పాటు చేసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకున్న నిరుపేదలు, సన్న, చిన్నకారు రైతులను ఎంపిక చేసి కోడెలను అందిస్తున్నట్లు వివరించారు.కోడెలను సంరక్షించాలి. రైతులు రాజన్న ప్రసాదంగా భావించి, తమ బిడ్డలను ఎలా చూసుకుంటారో అలాగే కోడెలను సంరక్షించాలని కోరారు. కోడెల సంరక్షణపై దేవాదాయ, పశు సంవర్ధక శాఖ అధికారులు ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహిస్తారని చెప్పారు. కోడెలను అక్రమంగా తరలించడం లేదా ఇతర మార్గాల్లో వినియోగించడం వంటి చర్యలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పాలు మరవని కోడెలను ఇవ్వకూడదు.శ్రీ రాజరాజేశ్వర స్వామి వారికి భక్తులు పాలు మరువని కోడెలను ఇవ్వకూడదని ప్రభుత్వ విప్ విజ్ఞప్తి చేశారు. చిన్న కోడెలను దూర ప్రాంతాల నుంచి తరలించడం, ఒత్తిడి, అనారోగ్య సమస్యలు తలెత్తే అవకాశం ఉందన్నారు. అలాగే జెర్సీ జాతి కోడెలు కూడా ఇవ్వద్దని సూచించారు. ఎదిగిన, ఆరోగ్యంగా ఉన్న దేశీ కోడెలను మాత్రమే సమర్పించాలని సూచించారు.కోడెలకు నాణ్యమైన దాణా, వైద్య సేవలులి.కోడెలకు ఆరోగ్య సమస్యలు రాకుండా టీకాలు, వైద్య సేవలు అందిస్తున్నారని తెలిపారు.నాణ్యమైన పోషకాహారం, దాణా అందించేలా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. 45 ఎకరాల్లో అధునాతన గోశాల.శ్రావణ మాసంలోని ఒక సోమవారం రోజున తొలిసారిగా 13 వేలకుపైగా కోడె మొక్కు టికెట్లు విక్రయమయ్యాయని, స్వామివారికి వివిధ మొక్కుల టికెట్ల ద్వారా రూ.54 లక్షల ఆదాయం వచ్చినట్లు తెలిపారు.రాజన్న పై భక్తులకు ఉన్న విశ్వాసానికి ఇది నిదర్శనమన్నారు. రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం ఎంకేపల్లి వద్ద అధునాతన గోశాల ఏర్పాటుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిన నేపథ్యంలో, అదే తరహాలో వేములవాడలోనూ గోశాలను ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్లు చెప్పారు. వేములవాడ పరిధిలో 45 ఎకరాల స్థలాన్ని గుర్తించినట్లు తెలిపారు. గోశాల పనులను త్వరితగతిన ప్రారంభించేందుకు అధికారులు చర్యలు చేపడుతున్నారని తెలిపారు. దేవస్థానం ఆధ్వర్యంలో ఆలయానికి ప్రత్యేకంగా ఒక వెటర్నరీ వైద్యుడిని ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకున్నామని, దీనికి సంబంధించి దేవస్థానం ఈఓ, జిల్లా కలెక్టర్ స్థాయిలో చర్చించి అధికారికంగా ప్రతిపాదనలు పంపినట్లు చెప్పారు. త్వరలోనే నియమిస్తామని వివరించారు. అనారోగ్యానికి గురైన కోడెలను దూరంగా ఉంచి అవసరమైన వైద్యం అందించే ందుకు ఎకరం స్థలాన్ని వినియోగించ నున్నట్లు వివరించారు. భక్తులు ఆలయంలో నిజ కోడెను సమర్పించే అవకాశం ఉందని, ఆలయ అధికారులను సంప్రదించి.. నిర్ణీత రుసుం చెల్లించి సేవలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. భక్తుల ఆరోగ్యానికి ప్రత్యేక వైద్య శిబిరాలు.భక్తుల ఆరోగ్య పరిరక్షణకు కూడా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ప్రత్యేకంగా వైద్య సిబ్బందిని ఏర్పాటు చేసేందుకు జిల్లా కలెక్టర్, డీఎంహెచ్ఓ అధికారులతో చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రత్యేకంగా వైద్య శిబిరాలను నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నామని వెల్లడించారు. రూ.250 కోట్లకు పైగా కేటాయింపు. భక్తుల రద్దీకి అనుగుణంగా దర్శనాలు, వసతులు, మొక్కులు చెల్లించుకునేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తోందని తెలిపారు. ఆలయ అభివృద్ధికి ఇప్పటివరకు మొత్తంగా రూ.250 కోట్లకు పైగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని చెప్పారు. అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ : జిల్లా కలెక్టర్. భక్తులు సమర్పించిన కోడెలను గోశాలలో సంరక్షిస్తూ, జిల్లా స్థాయి కమిటీ ఆధ్వర్యంలో అర్హులైన రైతులకు పారదర్శకంగా పంపిణీ చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వెల్లడించారు.ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్, జిల్లా పశువైద్య, పశు సంవర్ధక శాఖ అధికారి, వ్యవసాయ శాఖ అధికారులతో కమిటీ ఏర్పాటు చేసి కోడెల పంపిణీ ప్రక్రియ చేపడుతున్నట్లు తెలిపారు. వెబ్‌సైట్ ద్వారా, ప్రెస్ నోట్ జారీ చేసి, ఆన్‌లైన్‌లో దరఖాస్తులు స్వీకరించి, భూమి, పశువుల సంరక్షణకు అవసరమైన ఆహారం, నీరు, మేత అందించే సామర్థ్యం తదితర అంశాలను పరిశీలించి అర్హులను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. అర్హుల నుంచి స్వీయ ధ్రువీకరణ పత్రాలు తీసుకోవడంతో పాటు వ్యక్తిగతంగా పరిశీలించి కోడెలను అందిస్తున్నట్లు తెలిపారు. అనారోగ్యంతో లేదా బలహీన స్థితిలో ఉన్న కోడెలను చివరి దశలో గోశాలకు తీసుకురావడం వల్ల వాటిని సంరక్షించడం కష్టమవుతుందని తెలిపారు.అత్యంత దయనీయ స్థితిలో ఉన్న కోడెలను గోశాలలో వదిలివెళ్లకుండా, ముందుగా గోశాల నిర్వాహకులను సంప్రదించి అధికారికంగా అప్పగించాలని విజ్ఞప్తి చేశారు. తీవ్ర అనారోగ్యంతో ఉన్న కోడెలను పలువురు భక్తులు చివరి దశలో తీసుకొచ్చి వదిలివెళ్తున్న పరిస్థితులు ఇటీవల ఆలయ ఈఓ, పశు సంవర్ధక శాఖ అధికారులు గుర్తించినట్లు తెలిపారు. భక్తులు ఆలయ అధికారుల సూచన మేరకు కోడెలను ఇవ్వాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సూచించారు.ఈ కార్యక్రమంలో వేములవాడ మున్సిపల్ ఛైర్మన్ పుల్కం రాజు, మార్కెట్ కమిటీ చైర్మన్ రొండి రాజు, వైస్ ఛైర్మన్ రాకేష్, ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అఫ్జల్ బేగం, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ జయంత్, పలువురు కౌన్సిలర్లు, ఏఓలు, పశు సంవర్ధక శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కడ్తాల్‌లో జనసంద్రంగా మారిన సుంకిరెడ్డి ఉచిత కంటి వైద్య శిబిరం








**-ఐదో రోజూ పోటెత్తిన ప్రజలు.. 812 మందికి ఉచిత కంటి పరీక్షలు..**
**-మొదటి రోజు 32 మందికి విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు...**

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) । కడ్తాల్, సెప్టెంబర్ 15:

కడ్తాల్‌లోని ఎం.బి.ఏ. గార్డెన్స్‌లో ఐక్యత ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు, టాస్క్ (గూగుల్) సీఓఓ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి సహకారంతో, శంకర నేత్రాలయ--చెన్నై కంటి వైద్య నిపుణుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న సుంకిరెడ్డి 6వ మెగా ఉచిత కంటి వైద్య శిబిరం ఐదో రోజు కూడా విజయవంతంగా కొనసాగింది. ఐదో రోజు కడ్తాల్ మండలం, పరిసర గ్రామాల నుంచి ప్రజలు భారీగా తరలిరావడంతో ఎం.బి.ఏ. గార్డెన్స్ జనసంద్రంగా మారింది. ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో ప్రజలు శిబిరానికి చేరుకుని కంటి పరీక్షలు చేయించుకున్నారు. అవసరమైన వారికి ఉచిత కంటి అద్దాలను అందించడంతో పాటు, కంటి శుక్లాల సమస్య ఉన్న వారిని ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశారు.

**ఐదో రోజు 1,200 మందికి పైగా హాజరు**

ఐక్యత ఫౌండేషన్ చైర్మన్ సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి మాట్లాడుతూ.. శిబిరానికి రోజురోజుకూ ప్రజల నుంచి స్పందన పెరుగుతోందన్నారు. ఐదో రోజు ఒక్కరోజే 1,200 మందికి పైగా శిబిరాన్ని సందర్శించగా, వారిలో 812 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. అలాగే 500 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేసి, 25 మంది కంటి శుక్లాల పేషెంట్లను ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేసినట్లు వెల్లడించారు.

**ప్రారంభమైన కంటి శుక్లాల ఆపరేషన్లు..**

సెప్టెంబర్ 15 నుంచి 19 వరకు కంటి శుక్లాల ఆపరేషన్లకు ఎంపికైన పేషెంట్లకు వైద్యుల సూచనల మేరకు విడతల వారీగా ఉచిత శస్త్రచికిత్సలు నిర్వహించనున్నట్లు తెలిపారు. మొదటి రోజు ఆపరేషన్ల కోసం 35 మందిని ఎంపిక చేయగా, 32 మంది హాజరై అందరికీ విజయవంతంగా కంటి శుక్లాల ఆపరేషన్లు పూర్తి చేసినట్లు వెల్లడించారు. ఆర్థిక పరిస్థితులు, వైద్య సేవలు అందుబాటులో లేకపోవడం వంటి కారణాలతో చాలామంది కంటి సమస్యలను నిర్లక్ష్యం చేస్తున్నారని రాఘవేందర్‌రెడ్డి అన్నారు. అలాంటి వారికి తమ ప్రాంతంలోనే నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు కంటి సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా ఎప్పటికప్పుడు కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు.

**ఐదు రోజుల్లో భారీగా వైద్య సేవలు...**

శిబిరం ప్రారంభమైన ఐదు రోజుల్లో ఇప్పటివరకు 4,240 మందికి పైగా ప్రజలు శిబిరాన్ని సందర్శించగా, 2,762 మందికి పైగా ఉచిత కంటి పరీక్షలు నిర్వహించారు. 1,670 మందికి పైగా ఉచిత కంటి అద్దాలు పంపిణీ చేయగా, 142 మంది కంటి శుక్లాల పేషెంట్లను ఉచిత ఆపరేషన్లకు ఎంపిక చేశారు.

**రేపటితో ఉచిత కంటి పరీక్షలు ముగింపు..**

కంటి పరీక్షల ప్రక్రియ సెప్టెంబర్ 16తో ముగియనున్న నేపథ్యంలో కడ్తాల్ మండలం, పరిసర గ్రామాల ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని శిబిరానికి హాజరై ఉచితంగా కంటి పరీక్షలు చేయించుకోవాలని నిర్వాహకులు కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్‌లు పాలకుర్ల మహేందర్ గౌడ్, పాలకుర్ల కరుణాకర్ గౌడ్, రవికుమార్, పొగాకు సంధ్యారాణి వెంకటేష్, రామచందర్ నాయక్, స్థానిక వార్డు సభ్యులు నాగరాజు, ఐక్యత ఫౌండేషన్ సభ్యులు తల్లోజు రఘు, ఎగిరిశెట్టి లింగం, రచ్చ శ్రీరాములు, నరేందర్ గౌడ్, జగన్, చంద్రశేఖర్, కొండల్ యాదవ్, రమేష్ యాదవ్, శ్రీపతి, శేఖర్, మల్లేష్ నాయక్, శ్రీను, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్యకు ప్రాధాన్యం ఇవ్వాలి: డీఈఓ రమేష్‌కుమార్

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) । సెప్టెంబర్ 15:

విద్యార్థుల అభ్యసనా స్థాయిని ఎప్పటికప్పుడు అంచనా వేస్తూ, వారి సామర్థ్యాలకు అనుగుణంగా బోధన అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి (డీఈఓ) రమేష్‌కుమార్ సూచించారు. మంగళవారం కల్వకుర్తి మండల పరిధిలోని వేపూర్, బెక్కెర, తోటపల్లి గ్రామాల్లోని ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాలల్లో విద్యార్థులు, ఉపాధ్యాయుల హాజరు శాతాన్ని పరిశీలించారు. మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించడంతో పాటు విద్యార్థుల అభ్యసనా సామర్థ్యాలను డీఈఓ స్వయంగా పరీక్షించారు. విద్యార్థులతో మమేకమై గణితం, ఇతర సబ్జెక్టులకు సంబంధించిన ప్రశ్నలు అడిగి వారి అవగాహన స్థాయిని తెలుసుకున్నారు. స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా విద్యార్థుల వాస్తవ అభ్యసనా సామర్థ్యాలను అంచనా వేసి, సంబంధిత వివరాలను తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో ఆన్‌లైన్‌లో నమోదు చేశారు. ఈ సందర్భంగా డీఈఓ రమేష్‌కుమార్ మాట్లాడుతూ.. ప్రతి విద్యార్థి తన తరగతికి అనుగుణంగా నిర్దేశించిన విద్యా సామర్థ్యాలను సాధించేలా ఉపాధ్యాయులు ప్రత్యేక



శ్రద్ధ చూపాలన్నారు. విద్యార్థులు పాఠ్యాంశాలను కేవలం కంఠస్థం చేయకుండా, వాటిని అర్థం చేసుకుని ఆచరణలో పెట్టే విధంగా బోధన సాగాలని సూచించారు. గణితంలో ప్రాథమిక అంశాలపై విద్యార్థులకు పట్టు కల్పించడంతో పాటు, సమస్యలను స్వయంగా పరిష్కరించే సామర్థ్యాన్ని పెంపొందించాలని అన్నారు. చదవడం, రాయడం, అర్థం చేసుకోవడం, నేర్చుకున్న విషయాలను సొంత మాటల్లో వివరించడం వంటి ప్రాథమిక అభ్యసనా సామర్థ్యాలపై ఉపాధ్యాయులు నిరంతరం దృష్టి సారించాలన్నారు. ఏదైనా అంశంలో విద్యార్థి వెనుకబడినట్లు గుర్తిస్తే, వారి స్థాయికి అనుగుణంగా ప్రత్యేక బోధన అందించాలని సూచించారు. ఒకసారి పరీక్షించి వదిలేయకుండా, నిరంతరం అంచనా వేస్తూ విద్యార్థుల్లో వచ్చిన పురోగతిని గుర్తించాలని తెలిపారు. తెలంగాణ స్కూల్ ఎడ్యుకేషన్ యాప్‌లో విద్యార్థుల సామర్థ్యాలు, పాఠశాల సందర్శనలు, ఇతర వివరాలను వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు నమోదు చేయాలని సూచించారు. స్పాట్ అసెస్‌మెంట్ ద్వారా విద్యార్థుల వాస్తవ అభ్యసనా స్థాయిని తెలుసుకుని, అవసరమైన విద్యా చర్యలు చేపట్టే అవకాశం ఉంటుందని పేర్కొన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటిస్తూ క్రమం తప్పకుండా పాఠశాలలకు హాజరై విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈఓ అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యా ప్రమాణాలను మరింత పెంచేందుకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

**విద్యార్థులకు గణితం బోధించిన డీఈఓ...**

తోటపల్లి ఉన్నత పాఠశాలలో డీఈఓ రమేష్‌కుమార్ విద్యార్థులకు గణిత సబ్జెక్టును స్వయంగా బోధించారు. విద్యార్థులతో పలు గణిత సమస్యలను పరిష్కరింపజేసి, గణితంలో వారి అభ్యసనా స్థాయిని స్వయంగా పరిశీలించారు.

# పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కావాలి

**-ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యసాధనలో ముందుండాలి**
**-మధ్యాహ్న భోజనం నాణ్యతతో అందించాలి**
**-ప్రీ ప్రైమరీ, మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను ఆకస్మిక తనిఖీ**
**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 15

పూర్వ ప్రాథమిక విద్య బలోపేతం కావాలని, ఎఫ్ ఎల్ ఎన్ లక్ష్యసాధనలో ముందుండాలని,మధ్యాహ్న భోజనం నాణ్యతతో విద్యార్థులకు అందించాలని కలెక్టర్ ప్రతిమా సింగ్ ఉపాధ్యాయులకు సూచించారు. మంగళవారం రోజున రామాయంపేట మండలం అక్కన్నపేట మండలంలో ప్రీ ప్రైమరీ , మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసారు. ఈ సందర్భంగా కలెక్టర్





పాఠశాలను మొత్తం సందర్శించి విద్యార్థుల స్థితిగతులను, వారికి కల్పిస్తున్న వసతులను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా విద్యా ప్రమాణాలు, మౌళిక సదుపాయాల గురించి విద్యార్థులతో మాట్లాడారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారా లేదా అని విద్యార్థులతొ పాటు క్లాస్ రూమ్ లో కూర్చుని టీచర్ బోధనను అలాగే విద్యార్థులు మన్నన చేసుకునే విధానాన్ని కలెక్టర్ పరిశీలించారు. వెనుకబడిన విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వినాయక మండపాలకు ఉచిత నీటి ట్యాంకర్లు

తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 15:

వినాయక మండపాల్లో నిర్వహించే అన్నదాన కార్యక్రమాలకు అవసరమైన తాగునీరు, ఇతర నీటి అవసరాల కోసం వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో ఉచితంగా నీటి ట్యాంకర్లను అందిస్తున్నట్లు భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి (బీజీయూఎస్) కుత్బుల్లాపూర్ అసెంబ్లీ కన్వీనర్ ఆకుల సతీష్ తెలిపారు. భాగ్యనగర్ గణేష్ ఉత్సవ సమితి విజ్ఞప్తి మేరకు మండపాల నిర్వాహకులకు ఈ సౌకర్యం కల్పించేందుకు వాటర్ వర్క్స్ అధికారులు సిద్ధంగా ఉన్నారని ఆయన పేర్కొన్నారు. అన్నదానం



నిర్వహించే మండపాల నిర్వాహకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. నీటి ట్యాంకర్ అవసరమున్న మండపాల నిర్వాహకులు మండపం పేరు, డివిజన్, అన్నదానం నిర్వహించే తేదీ, అవసరమైన సమయం, సంప్రదించాల్సిన వ్యక్తి పేరు, ఫోన్ నంబరు వివరాలను తమ డివిజన్ కన్వీనర్ లేదా కో-కన్వీనర్‌కు అందించాలని కోరారు. అందిన వివరాలను కుత్బుల్లాపూర్, నిజాంపేట్ వాటర్ వర్క్స్ జీఎంలకు పంపించి, అవసరమైన మండపాలకు ఉచిత నీటి ట్యాంకర్లను అందేలా సమన్వయం చేస్తామని ఆకుల సతీష్ తెలిపారు. ఈ సమాచారాన్ని డివిజన్ కమిటీ సభ్యులు తమ పరిధిలోని వినాయక మండపాల నిర్వాహకులకు చేరేలా వాట్సాప్ గ్రూపుల ద్వారా విస్తృతంగా ప్రచారం చేయాలని బీజీయూఎస్ కోరింది.

# పేద కుటుంబాలకు సీఎం సహాయనిధి అండ

**-రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

వేములవాడ రూరల్, సెప్టెంబర్, 15, తెలంగాణ పత్రిక.

ఆర్థిక ఇబ్బందులతో వైద్య చికిత్స పొందుతున్న పేద, మధ్యతరగతి కుటుంబాలకు ముఖ్యమంత్రి సహాయనిధి అండగా నిలుస్తుందని రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వేములవాడ రూరల్ మండల పరిధిలోని 50 మంది లబ్ధిదారులకు రూ.17.3 లక్షల, అర్బన్ మండల పరిధిలో 53 మంది లబ్ధిదారులకు 18.23 లక్షల విలువైన ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ అనారోగ్యంతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతూ వైద్య





ఖర్చులు భరించలేక ఇబ్బందులు పడుతున్న పేద కుటుంబాలకు ప్రభుత్వం ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా ఆర్థిక సహాయం అందిస్తోందన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామని తెలిపారు..వైద్య చికిత్స కోసం కుటుంబాలకు ప్రభుత్వ సహాయాన్ని అందించాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందన్నారు. అత్యవసర వైద్య పరిస్థితుల్లో ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా అందే ఆర్థిక సహాయం బాధిత కుటుంబాలకు కొంతమేర ఆర్థిక భరోసా కల్పిస్తుందని పేర్కొన్నారు. ప్రజలకు అవసరమైన సమయంలో ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

# గణేష్ ఉత్సవాల్లో డీ.జే. నిర్వాహకులు నిబంధనలు పాటించాలి

**-నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టప్రకారం చర్యలు తప్పవు:**
**-కల్వకుర్తి ఎస్ఐ కురుమూర్తి...**



తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి): సెప్టెంబర్ 15

గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా డీ.జే. నిర్వాహకులు పోలీసుల సూచనలు, ప్రభుత్వ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని కల్వకుర్తి పోలీస్‌స్టేషన్ ఎస్ఐ సూచించారు. గణేష్ పండుగను శాంతియుతంగా, భక్తిశ్రద్ధలతో నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలని కోరారు. గణేష్ ఉత్సవాలు, నిమజ్జనం సందర్భంగా అనుమతించిన సమయం, నిర్ణయించిన పరిమితుల్లో మాత్రమే సౌండ్ వినియోగించాలని సూచించారు. అధిక శబ్దంతో ప్రజలకు, వృద్ధులకు, చిన్నారులకు ఇబ్బందులు కలిగించకూడదని స్పష్టం చేశారు. నిర్ణయించిన సమయం ముగిసిన తర్వాత ఎట్టి పరిస్థితుల్లోనూ డీ.జే. సౌండ్ వినియోగించరాదన్నారు. పోలీసుల అనుమతి లేకుండా అదనపు సౌండ్ బాక్సులు, ఇతర సౌండ్ పరికరాలను ఏర్పాటు చేయరాదని తెలిపారు. డీ.జే.ల కారణంగా ట్రాఫిక్‌కు, ప్రజల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా నిర్వాహకులు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఉత్సవాల సందర్భంగా పోలీసు అధికారులు, సిబ్బంది ఇచ్చే సూచనలను డీ.జే. నిర్వాహకులు, ఉత్సవ కమిటీ సభ్యులు తప్పనిసరిగా పాటించాలని ఎస్ఐ తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించినట్లయితే సంబంధిత డీ.జే. నిర్వాహకులపై చట్టప్రకారం తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గణేష్ ఉత్సవాలను ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించడంతో పాటు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ప్రజలు, ఉత్సవ కమిటీలు, డీ.జే. నిర్వాహకులు పోలీసులకు సహకరించాలని కల్వకుర్తి ఎస్ఐ కోరారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం



తెలంగాణ పత్రిక, కుత్బుల్లాపూర్, సెప్టెంబరు 15:

ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు తెలిపారు. దుందిగల్ మున్సిపాలిటీ శంభీపూర్‌లోని తన కార్యాలయంలో సోమవారం వివిధ ప్రాంతాలకు చెందిన తాజా మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు శంభీపూర్ రాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో నెలకొన్న పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్సీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు. పలు ప్రాంతాల్లో నిర్వహించనున్న గణేశ్ ఉత్సవాల్లో పాల్గొనాలని పలువురు నాయకులు ఎమ్మెల్సీని ఆహ్వానించారు.

# కొలువు దీరిన గణనాథులు

రేగోడు, సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక:

వినాయక చవితి పర్వదిన0 సందర్భంగా సోమవారం మండలం లోనీ ఆయా మండపంల వద్ద వినాయకులకు మండపాల నిర్వాహకులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఘనంగా వినాయక చవితి పండుగను జరుపుకున్నారు.



# నర్మెట ప్రాథమిక పాఠశాల తనిఖీ

**-పరిశీలించిన జిల్లా ఇన్స్పెక్షన్ ప్యానెల్ బృందం**

నంగునూరు, సెప్టెంబర్ 15(తెలంగాణ పత్రిక):

నంగునూరు మండలంలోని నర్మెట ప్రాథమిక పాఠశాలను సిద్దిపేట జిల్లా ఇన్స్పెక్షన్ ప్యానెల్ టీమ్ మంగళవారం పరిశీలించింది. పాఠశాలలో విద్యార్థులకు అందుతున్న బోధనా విధానం, ఉపాధ్యాయుల బోధన తీరు, విద్యార్థుల అభ్యసన స్థాయి తదితర అంశాలను బృంద సభ్యులు పరిశీలించారు. పాఠశాలలోని మౌలిక వసతులు, తరగతి గదుల నిర్వహణ, విద్యార్థులకు అందుతున్న విద్యా వాతావరణం వంటి అంశాలనూ ఇన్స్పెక్షన్ ప్యానెల్ బృందం పరిశీలించింది. పాఠశాలలో విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను బృంద సభ్యులు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎనగందుల మనీష్ కుమార్ మాట్లాడుతూ.. పాఠశాలలో విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు ఉపాధ్యాయులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. బృంద సభ్యులు పాఠశాలలోని బోధనా విధానం, మౌలిక వసతులు తదితర అంశాలను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలిపారు. పాఠశాల విద్యా ప్రమాణాలు, ఉపాధ్యాయుల పనితీరు, విద్యార్థుల అభ్యసన ప్రగతిని ఎప్పటికప్పుడు సమీక్షించుకోవడం ద్వారా మరింత మెరుగైన ఫలితాలు సాధించేందుకు కృషి చేస్తున్నామని హెచ్ఎం



పేర్కొన్నారు. ఈ పరిశీలన కార్యక్రమంలో జిల్లా ఇన్స్పెక్షన్ ప్యానెల్ టీమ్ సభ్యులు నవీన్, అశోక్ తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

తెలంగాణ పత్రిక TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక నిజం మా విజన్


# భూభారతి రీ--సర్వే అభ్యంతర దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి

-జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 15 :



భూభారతి రీ--సర్వే ప్రక్రియలో భాగంగా మెదక్ మండలం పాశాపూర్ గ్రామంలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) పరిశీలన నిర్వహించారు. గ్రామంలో రీ--సర్వేకు సంబంధించి రైతులు దాఖలు పాషాపూర్ కు సంబంధించి 32 అభ్యంతర పిటిషన్లను, నర్సాపూర్ కు సంబంధించి రెహమతుల్లా గ్రామానికి సంబంధించి 01 అభ్యంతరాన్ని పరిశీలించి, వాటి వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా అభ్యంతర పిటిషన్లపై రైతుల సమక్షంలో క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, సంబంధిత రికార్డులు, భూముల వివరాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. ప్రతి దరఖాస్తును నిబంధనల ప్రకారం పరిశీలించి, రైతులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను పరిష్కరించి, అభ్యంతర దరఖాస్తులను నిర్ణీత ప్రక్రియ మేరకు త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. భూ భారతి రీ--సర్వే ప్రక్రియలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, వారి అభ్యంతరాలను పారదర్శకంగా పరిశీలించి పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఏడి ల్యాండ్ సర్వే కిషన్, తాసిల్దార్ లక్ష్మణ్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోదామును తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్

కామారెడ్డి ,సెప్టెంబర్ 15,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్వార్టర్లీ తనిఖీ కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మంగళవారం వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో క్వార్టర్లీ తనిఖీలో భాగంగా క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గోదాములో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల భద్రత, నిర్వహణ, సీసీటీవీ పర్యవేక్షణ వ్యవస్థ, ప్రవేశ నియంత్రణ చర్యలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. గోదాం భద్రతకు సంబంధించి అమలు చేస్తున్న ప్రమాణాలు, రికార్డుల నిర్వహణను కూడా సమీక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా భారత ఎన్నికల సంఘం నిర్దేశించిన నిబంధనలను కచ్చితంగా అమలు చేయాలని అధికారులను ఆదేశించారు. ఈవీఎంల భద్రత, గోదాం నిర్వహణ విషయంలో అధికారులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ తనిఖీలో అదనపు కలెక్టర్ (రెవెన్యూ) వి. విక్టర్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్. వై. గిరి, తహసీల్దార్ హిమబిందు, ఎన్నికల సూపరింటెండెంట్ రాజేశ్వర్, సంబంధిత శాఖల అధికారులు, సిబ్బంది, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.

# అనారోగ్యానికి గురైన వారిని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే భాస్కర్ రావు



మిర్యాలగూడ ప్రతినిధి సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక):-

వేములపల్లి సింగిల్విండో చైర్మన్ జడ రాములు యాదవ్ తండ్రి అయిన జడ గంగయ్య 76 సంవత్సరాలు అనారోగ్యానికి గురై మరియు వేములపల్లి బీఆర్ఎస్ పార్టీ నాయకుడు పుట్టల శంకర్ కుమార్తె 12 సంవత్సరాలు అస్వస్థకు గురై ఇరువురు లీలా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విషయాన్ని తెలుసుకొని మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు డాక్టర్స్ కాలనీలో గల లీలా ఆసుపత్రికి వెళ్లి వారి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. వారి వెంట నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, చిర్ర మల్లయ్య యాదవ్, పుట్టల సందీప్, జడ రాములు యాదవ్, జరిపోతుల రాములు గౌడ్, పుట్టల పౌల్, పుట్టల శంకర్, పగడాల చందు, పుట్టల సాయి పుట్టల శ్రీను మరియు, బాధిత కుటుంబాల సభ్యులులి తదితరులు ఉన్నారు..

# కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి





-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-తిప్పాపూర్ గోశాలలో వసతుల పరిశీలన

వేములవాడ, సెప్టెంబర్ -15, తెలంగాణ పత్రిక.

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు. వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయానికి చెందిన తిప్పాపూర్ గోశాలలో కోడెల పంపిణీ అనంతరం జిల్లా కలెక్టర్ మంగళవారం ఆవరణ మొత్తం పరిశీలించారు. అన్ని షెడ్లు పరిశీలించి.. ఒక్కో షెడ్లో ఎన్ని కోడెలు ఉంటాయి వాటికి ఎండు, పచ్చి గడ్డి, దానా పై ఆరా తీశారు. ఆవులు ఎన్ని ఉన్నాయో అడిగి తెలుసుకున్నారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. కోడెల సంరక్షణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. వాటికి సమయానుసారంగా పశుగ్రాసం, నీరు, దానా ఇవ్వాలని ఆదేశించారు. గోశాల ఆవరణ నిత్యం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలని స్పష్టం చేశారు. అనారోగ్యం, ఇతర కారణాలతో ఉన్న జీవాలను ప్రత్యేక షెడ్ లో సంరక్షించాలని, వాటికి ప్రత్యేక దానా, వైద్యం అందించాలని ఆదేశించారు. కోడెల షెడ్లలో ఇంకా కావలసిన కూలర్లు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈఓ రమాదేవి, ఆర్డీఓ కే ఎస్ బీ కుమారి, జిల్లా పశు సంవర్ధక శాఖ అధికారి శ్రీధర్, తహసీల్దార్ జయంత్ తదితరులు పాల్గొన్నారు.

# చేయూత పెన్షన్ దరఖాస్తుల పరిశీలన పారదర్శకంగా చేపట్టాలి

-నేటి నుంచి ఈ నెల 25 వ తేదీ వరకు దరఖాస్తుల పరిశీలన

-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

-పెన్షన్ దరఖాస్తుల పరిశీలనపై అధికారులతో సమీక్ష నిర్వహించిన కలెక్టర్

రాజన్న సిరిసిల్ల, సెప్టెంబర్ -15, తెలంగాణ పత్రిక.





చేయూత సామాజిక భద్రత పెన్షన్ల పథకం కింద కొత్తగా దరఖాస్తు చేసుకున్న వారి అర్హతలను క్షేత్రస్థాయిలో సమగ్రంగా, పారదర్శకంగా పరిశీలించాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ సంబంధిత అధికారులను ఆదేశించారు. చేయూత పెన్షన్లకు సంబంధించి దరఖాస్తు చేసుకున్న వారి దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన పకడ్బందీగా చేపట్టడం, తదితర అంశాలపై సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని ఆడిటోరియంలో మంగళవారం సంబంధిత అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ.. నేటి (బుధవారం) నుంచి ఈ నెల 25 వ తేదీ వరకు పెన్షన్ దరఖాస్తుల క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టడం జరుగుతుందని తెలిపారు. చేయూత పెన్షన్ల కోసం వచ్చిన ప్రతి దరఖాస్తును ప్రభుత్వం నిర్దేశించిన అర్హత ప్రమాణాల ప్రకారం క్షుణ్ణంగా పరిశీలించాలని సూచించారు. దరఖాస్తుదారుల నివాస స్థితి, సామాజిక--ఆర్థిక పరిస్థితులు, పెన్షన్ కేటగిరీ, అర్హత ప్రమాణాలు తదితర అంశాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి నిర్ధారించాలని ఆదేశించారు. అర్హత ఉన్న దరఖాస్తులను స్పష్టంగా గుర్తించడంతో పాటు, అనర్హత ఉన్న దరఖాస్తులకు నిర్దిష్ట కారణాన్ని చేయూత వెరిఫికేషన్ మొబైల్ యాప్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని అధికారులను ఆదేశించారు. వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు(తలసేమియా, సికిల్ సెల్, హిమోఫీలియా) గీత కార్మికులు, నేత కార్మికులు, ఫైలేరియా, డయాలసిస్ బాధితులు మొత్తం ఏడు రకాలకు సంబంధించిన దరఖాస్తుదారులు సమర్పించిన పత్రాలు అన్ని నిబంధనల ప్రకారం ఉన్నాయా లేవా అనే వివరాలను క్షుణ్ణంగా పరిశీలించాలని ఆదేశించారు. వితంతు మహిళల కోసం భర్త మరణ ధ్రువీకరణ పత్రం, ఒంటరి మహిళలు అయితే గ్రామాల్లో 30 ఏండ్ల వయసు, పట్టణాల్లో 35 ఏండ్ల వయసు ఉండాలని స్పష్టం చేశారు. వీరికి సంబంధిత పంచాయతీ కార్యదర్శి, మున్సిపాలిటీల్లో వార్డు అధికారులు ధృవీకరణ చేయాల్సి ఉంటుందని తెలిపారు. గీత కార్మికులు 50 ఏండ్ల వయసు ఉండాలని, ఎక్సైజ్ శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రంతో పాటు, గీత కార్మికుల సొసైటీలో సభ్యులుగా ఉండాలని స్పష్టం చేశారు. నేత కార్మికులు 50 ఏండ్ల వయసు ఉండాలని, హ్యాండ్లూమ్ టెక్స్టైల్స్ శాఖ వారి గుర్తింపు పత్రం ఉండాలని తెలిపారు. ఫైలేరియా బాధితులు వైద్య ఆరోగ్య శాఖ అధికారుల ధ్రువీకరణ పత్రం ఉండాలని, డయాలసిస్ బాధితులు ఆరోగ్యశ్రీ కింద చికిత్స పొందుతున్న వివరాలు ఉండాలని సూచించారు. దివ్యాంగులకు సదరం శిబిరం ద్వారా మంజూరు అయిన 40 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం, చెవిటి వారికి 51 శాతం వైకల్య ధ్రువీకరణ యూడీఐడీ పత్రం ఉండాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలకు అనుగుణంగా అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి చేయూత పెన్షన్ ప్రయోజనం అందేలా పరిశీలన ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, ఎక్సైజ్ సూపరింటెండెంట్ హిమశ్రీ, ఏడీ హ్యాండ్లూమ్స్ ఑ టెక్స్ టైల్స్ సంతోష్, డీఎంహెచ్ఓ ఏంజెలా ఆల్ఫ్రెడ్, తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు అభివృద్ధికి సమగ్ర కార్యాచరణ

అధికారులు--ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలి: ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



పాలకుర్తి/తొర్రూరు(తెలంగాణ పత్రిక) ప్రతినిధి పున్నం సారయ్య : తొర్రూరు మండల సమగ్ర అభివృద్ధికి ప్రాధాన్య క్రమంలో కార్యాచరణ రూపొందించి ముందుకు సాగాలని పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అధికారులను ఆదేశించారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేస్తూ ప్రజా సమస్యలకు తక్షణ పరిష్కారం చూపాలని సూచించారు. పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రూరు మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులతో ఆమె విస్తృత స్థాయి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని గ్రామాల వారీగా జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతి, ప్రభుత్వ సేవలు, సంక్షేమ పథకాల అమలు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ప్రతి గ్రామంలో అవసరమైన మౌలిక వసతులను గుర్తించి ప్రాధాన్య క్రమంలో పరిష్కరించాలని సూచించారు. తాగునీరు, రహదారులు, డ్రైనేజీ, పారిశుధ్యం, విద్యుత్, విద్య, వైద్యం, వ్యవసాయం, సాగునీటి సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. ఇప్పటికే ప్రారంభమైన పనులను నాణ్యతా ప్రమాణాలతో నిర్ణీత సమయంలో పూర్తి చేయాలని, పెండింగ్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు.

**సమస్యలపై తక్షణ స్పందన**

సమావేశంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు తమ గ్రామాల్లో నెలకొన్న సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. వాటిపై సంబంధిత అధికారులతో చర్చించిన ఎమ్మెల్యే.. సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా క్షేత్రస్థాయిలో పర్యవేక్షణ పెంచాలని అన్నారు. ప్రజలు సమస్యల పరిష్కారం కోసం కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, అధికారులు ప్రజలకు అందుబాటులో ఉంటూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించాలని ఎమ్మెల్యే యశస్విని రెడ్డి పేర్కొన్నారు. తొర్రూరు మండలాన్ని అభివృద్ధిలో మరింత ముందుకు తీసుకెళ్లేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని కోరారు. సమావేశంలో తొర్రూరు మండలానికి చెందిన వివిధ శాఖల అధికారులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఆశీస్సులతో అభివృద్ధి చేస్తాం

**-ఇష్ట దైవం గణపతి ఆశీస్సులతో పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాలను అభివృద్ధి**

పాలకుర్తి/తొర్రూర్) తెలంగాణ పత్రిక! ప్రతినిధి పున్నం సారయ్య



చేస్తామని టిపిసిసి ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీ రెడ్డి తెలిపారు. వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా డివిజన్ కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మట్టి వినాయకునికి ఝాన్సీ రెడ్డి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ....పేదల కోసం ప్రజా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తుందని గుర్తు చేశారు.గణపతి ఆశీస్సులతో నియోజకవర్గ అభివృద్ధి చెందుతుందని తెలిపారు. పాలకుర్తి ఎమ్మెల్యే యశస్విని రెడ్డి నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేస్తున్నారని కొనియాడారు. మట్టి గణపతితో పర్యావరణానికి మేలు చేకూరుతుందని తెలిపారు. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ విగ్రహాలతో నీటి కాలుష్యం జరుగుతుందన్నారు. ప్రజలు శాంతియుత వాతావరణం లో వేడుకలు జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్ కుమార్,వైస్ చైర్మన్ సోమ రజిని రాజశేఖర్, ఎస్సీ ఎస్టీ విజిలెన్స్ కమిటీ సభ్యురాలు పంజా కల్పన,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మోత్కూరి రవీంద్ర చారి, పట్టణ అధ్యక్షుడు ముద్దసాని సురేష్ కౌన్సిలర్ జాటోత్ బద్రు నాయక్,నాయకులు గంజి విజయపాల్ రెడ్డి, చిత్తలూరు శ్రీనివాస్, మంగళపల్లి రామచంద్రయ్య, జీనుగా సురేందర్ రెడ్డి, కందాడి అచ్చిరెడ్డి, జక్క మహబూబ్ రెడ్డి, పేరటి యాకుబ్ రెడ్డి, బిక్షం గౌడ్, కర్ర అశోక్ రెడ్డి, దొంగరి రేవతి శంకర్, శీను నాయక్, వెలుగు మహేశ్వరి,రమేష్ నాయక్, మహేష్ యాదవ్, ధర్మారపు కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# (SIR)హియరింగ్ ప్రక్రియను వేగవంతం చేయాలి

**-ఓటర్లు సమర్పించిన ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలి**

**-జిల్లా కలెక్టర్ ప్రతిమాసింగ్**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 15





ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ--2026 (ూ×=) ప్రక్రియలో మ్యాపింగ్ కాని, అనామలీస్ జాబితాలో ఉన్న ఓటర్లకు జారీ చేసిన నోటీసులకు సంబంధించి హియరింగ్‌కు హాజరైన ఓటర్లు సమర్పిస్తున్న ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ప్రతిమా సింగ్ అధికారులను ఆదేశించారు.
శుక్రవారం, రామాయంపేట అక్కన్నపేట మండలంలోని ఝాశీసింగ్ లింగాపూర్ లోగ్రామ పంచాయతీ కార్యాలయంలో జరుగుతున్న ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ ప్రక్రియను మెదక్ ఆర్డీవో రమాదేవి, తాసిల్దార్ రజనీతో కలిసి కలెక్టర్ ప్రతిమాసింగ్ పరిశీలించారు. నోటీసుల జారీ, ఓటర్ల హియరింగ్, ఫారాల స్వీకరణ, అప్‌లోడింగ్ ప్రక్రియలను పర్యవేక్షించి, అధికారులకు పలు సూచనలు చేశారు. ఓటర్లు సమర్పించే ధ్రువీకరణ పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించాలని, వాటిపై తప్పనిసరిగా సంబంధిత ఓటర్ల సంతకాలు తీసుకోవాలని సూచించారు. అవసరమైతే 2002 సంవత్సరానికి చెందిన ఓటర్ల పేర్ల జాబితాను పరిశీలించి, సరిపోల్చుకోవాలని తెలిపారు. ఓటర్లు సమర్పించిన ఫారాలను పరిశీలించిన కలెక్టర్ అప్‌లోడింగ్ ప్రక్రియను కూడా తనిఖీ చేశారు. ప్రతిరోజు ఎంత మంది ఓటర్లు హియరింగ్‌కు వస్తున్నారు? ఎన్ని దరఖాస్తులు ధ్రువీకరిస్తున్నారు? అనే వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. నోటీసులు జారీ చేసిన ప్రతి వ్యక్తి హియరింగ్‌కు హాజరయ్యేలా చర్యలు తీసుకోవాలని, ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు దొర్లకుండా అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని ఆదేశించారు. ఖచ్చితమైన ఓటరు జాబితాను సిద్ధం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని సూచించారు. అర్హత కలిగిన ప్రతి ఒక్క ఓటరు వివరాలు ఓటరు జాబితాలో ఉండేలా అధికారులు ప్రక్రియను నిర్వహించాలని, విధులు కేటాయించిన సిబ్బంది పరస్పర సమన్వయంతో పనిచేసి నిర్దేశించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేయాలని ఆదేశించారు.

# కేంద్ర ప్రభుత్వ వైఖరి మారాలి

**-బిజెపి వైఖరికి నిరసన గా జ్యోతి బాపూలే విగ్రహానికి వినతి**

**-నీల నాగరాజు బిసి సంఘం జిల్లా అధ్యక్షులు**

కామారెడ్డి, సెప్టెంబర్ 15 ,(తెలంగాణ పత్రిక ప్రతినిధి)



దేశవ్యాప్తంగా జరిగే జాతి జనగణలో బీసీ కులగణన చేపడతామని కేంద్ర ప్రభుత్వం ఢిల్లీలో ప్రకటించింది.కానీ ఇప్పుడు కులగణన శాస్త్రీయమైన పద్ధతిలో చేయకుండా, ఓబీసీ కుటుంబాలను లెక్కించకుండా,బీసీ కాలం లేకుండా,ప్రతి కులానికి ఒక యూనిక్ కోడ్ లేకుండా బిసీలకు అన్యాయం చేస్తుంది, రెండవసారి అప్పుడే జాతీయ జన గణన ఆగస్టు 17వ తేదీ నుండి ప్రారంభం మొదలు పెట్టింది. కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి పెంచేందుకు రాష్ట్ర అసెంబ్లీలో తీర్మానం చేయాలని బిసి సంఘాలు చేసిన డిమాండ్ కు రాష్ట్ర ప్రభుత్వం మొన్న 11 వ తేదీన అసెంబ్లీలో బిసి కాలమ్ కై తీర్మానం ప్రవేశ పెడితే తీర్మానానికి మద్దతు ఇవ్వకుండా బిజేపి పార్టీ బిసి వ్యతిరేఖ వైఖరి తో అసెంబ్లీ బాయ్ కాట్ చేసింది. అగ్రవర్ణాలకు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల కోసం 10 శాతం కేటాయించిన ప్రభుత్వం 60 శాతం వున్నా బిసిలకు మొండిచేయి చూపడం దారుణమని,బిసిలను ఓటు బ్యాంక్ గా మాత్రమే చూస్తే రాబోవు రోజుల్లో రాజకీయంగా క్షేత్ర స్థాయిలోనే ఓడిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నీల నాగరాజు బిసి సంఘం జిల్లా అధ్యక్షులు,సాప శివరాములు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు, కుంబాల లక్ష్మణ్ యాదవ్ బీసీ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి,కొత్తపల్లి మల్లన్న,ఒడ్డె ఎల్లన్న,విజయ్, నాగరాజు,హజీజ్, చాకలి రాజయ్య, వెంకటస్వామి, మహిళా అధ్యక్షురాలు బాజ లలిత, రమేష్, ప్రవీణ్, నవీన్, దయాకర్, రాజేందర్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నేర్చుకోండి, ఆవిష్కరించండి, మార్పు తీసుకురండి

**-ఆర్జీయూకేటీ- త్రిబుల్ ఐటీ బాసరలో ఇంజనీర్స్ దినోత్సవం**

నిర్మల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)



భారతరత్న సర్ ఎం. విశ్వేశ్వరయ్య జయంతిని పురస్కరించుకుని రాజీవ్ గాంధీ వైజ్ఞానిక సాంకేతిక విశ్వవిద్యాలయం బాసరలో ఇంజనీర్స్ దినోత్సవాన్ని విద్యార్థుల ఉత్సాహం, విద్యా స్ఫూర్తి నడుమ ఘనంగా నిర్వహించారు. దేశ నిర్మాణానికి సర్ ఎం. విశ్వేశ్వరయ్య అందించిన అసమాన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు. నూతన ఆవిష్కరణలు, సాంకేతిక పురోగతి, సుస్థిర అభివృద్ధి, సామాజిక పురోగతిలో ఇంజనీర్ల పాత్ర అత్యంత కీలకమని ఈ వేడుక చాటిచెప్పింది. ఆర్జీయూకేటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ ఎ. గోవర్ధన్ ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేశారు. సాంకేతిక నైపుణ్యం, సామాజిక బాధ్యత, అంతర్జాతీయ పోటీతత్వం ఉన్న ఇంజనీర్లుగా ఎదగాలని పిలుపునిచ్చారు. విజ్ఞానాన్ని, సాంకేతిక నైపుణ్యాలను వాస్తవ ప్రపంచ సమస్యల పరిష్కారానికి ఉపయోగిస్తూ సమాజ శ్రేయస్సుకు తోడ్పడాలని సూచించారు. అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ప్రొఫెసర్ ఇ. మురళీ దర్శన్ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలుపుతూ, ఇంజనీరింగ్ విద్య కేవలం విద్యా నైపుణ్యానికే పరిమితం కాకుండా క్రమశిక్షణ, ఆవిష్కరణలు, నాయకత్వం, సామాజిక బాధ్యతలను పెంపొందించాలని స్పష్టం చేశారు. విశ్వవిద్యాలయంలో అందుబాటులో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకుంటూ నూతన సాంకేతిక సవాళ్లను ఎదుర్కొనేందుకు సిద్ధం కావాలని కోరారు. అకాడమిక్స్, ప్లానింగ్ అసోసియేట్ డీన్ శేఖర్ శీలమ్ నిరంతర అభ్యాసం, వివిధ విభాగాల సమన్వయ ఆలోచనల ప్రాముఖ్యతను వివరించారు. తరగతి గది విజ్ఞానాన్ని ఆచరణాత్మక పరిష్కారాలుగా మార్చేందుకు పరిశోధనలు, ప్రాజెక్టులు, పరిశ్రమాధారిత కార్యకలాపాల్లో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఇంజనీరింగ్ అసోసియేట్ డీన్ డాక్టర్ కె. మహేశ్ మాట్లాడుతూ, ఇంజనీరింగ్ అంటే కేవలం సాంకేతిక చిక్కులను విప్పడం మాత్రమే కాదని, మానవ జీవిత నాణ్యతను పెంచే మార్గాలను అన్వేషించడమని చెప్పారు. ధైర్యంగా ఆలోచిస్తూ సవాళ్లను ఎదుర్కొని, వైఫల్యాల నుండి పాఠాలు నేర్చుకుంటూ సుస్థిర పరిష్కారాలను రూపొందించాలని పిలుపునిచ్చారు. సైన్సెస్, హ్యూమానిటీస్ అసోసియేట్ డీన్ డాక్టర్ ఎస్. విఠల్ శాస్త్రీయ పరిజ్ఞానాన్ని మానవీయ విలువలు, సమాచార నైపుణ్యాలు, సామాజిక స్పృహతో జోడించడం ముఖ్యమని అభిప్రాయపడ్డారు. ఈ వేడుక విద్యార్థులకు సర్ ఎం. విశ్వేశ్వరయ్య ఆదర్శాలను పాటిస్తూ ఆవిష్కరణలు, సమాజ సేవ వైపు సాగేందుకు స్ఫూర్తినిచ్చింది. భవిష్యత్ సాంకేతిక నాయకులుగా ఎదిగే క్రమంలో "నేర్చుకోండి, ఆవిష్కరించండి, మార్పు తీసుకురండి" అనే సందేశాన్ని అందిస్తూ అకాడమిక్ విభాగం విద్యార్థులకు శుభాకాంక్షలు తెలియజేసింది. ఈ కార్యక్రమంలో వివిధ విభాగాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# దేశ వ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చాలని బషీర్ బాగ్ చౌరస్తాలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

**-ఓబీసీలను మోసం చేస్తున్న బిజెపి ప్రభుత్వం ధ్వజమెత్తిన ... బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగంగౌడ్**



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక):-

దేశవ్యాప్తంగా జరుగుతున్న జనగణనలో ఓబీసీ కాలమ్ ను చేర్చాలని ఈ రోజు బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను బషీర్ బాగ్ చౌరస్తాలో దగ్ధం చేసినట్లు బీసీ జేఏసీ రాష్ట్ర కన్వీనర్ జాజుల లింగం గౌడ్ తెలిపారు. ఈ సందర్భంగా లింగం గౌడ్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎన్నికలకు ముందు దేశవ్యాప్తంగా జరిగే జనగణలో ఓబీసీలను లెక్కిస్తామని చెప్పి మాట మార్చడం ఎంతవరకు సబబు అన్నారు. జంతువులను లెక్కిస్తున్న ప్రభుత్వం బీసీలను లెక్కిస్తానికి మాత్రం వెనుకడుగు వేయడం సరియైనది కాదన్నారు. ఎవరి జనాభా ఎంతో తేలితేనే వారికి వారి జనాభా దామాషా ప్రకారం విద్యా ఉద్యోగ రాజకీయ రంగాల్లో సమాన వాటా దక్కుతుందని అందుకనే కచ్చితంగా ఓబీసీ జనాభా లెక్కల వివరాలు ఉండాల్సిందే అన్నారు.

# సెప్టెంబర్ 26 న 50 ఏళ్ళ విమలక్క ప్రస్థానం కార్యక్రమం విజయవంతం చేయండి

**-జగిత్యాల జిల్లా కళాకారుల ఆధ్వర్యంలో కరపత్రం విడుదల**



జగిత్యాల, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల పట్టణ ప్రెస్ క్లబ్ లో సోమవారం జగిత్యాల జిల్లా కళాకారుల ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఈ నెల 26న హైదరాబాదులో జరగబోవు అరుణోదయ విమలక్క కార్యక్రమానికి సంబంధించి ఆహ్వాన కరపత్రాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యాభై రెండేళ్ల అరుణోదయంలో 50 ఏళ్ళ విమలక్క ప్రస్థానం అనే కార్యక్రమం హైదరాబాదు బాగ్ లింగంపల్లి లోని ఆర్టీసీ కల్యాణ మండపంలో అరుణోదయ నాగన్న ప్రాంగణంలో సెప్టెంబర్ 26 నుండి మొదలుకొని 28వ తేదీ వరకు 50 గంటలపాటు నిర్విరామంగా జరగబోతుందని ఈ ప్రజా కళాజాతరలో భాగస్వామ్యములై జగిత్యాల జిల్లా నుంచి కళాకారులు అందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ప్రజల జీవితం నుంచి పుట్టిన పాట ఆట మాటలకు వేదికగా నిలిచే 50 గంటల ప్రజా కళా జాతర ప్రజా సంస్కృతి పరిరక్షణకు ఒక ప్రత్యేక కార్యక్రమంగా నిలవనుందని కళాకారులు సాహితీవేత్తలు సాంస్కృతిక కార్యకర్తలు యువత ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కళాకారుల ఐక్యవేదిక అధ్యక్షుడు మల్లిక్ తేజ ఉపాధ్యక్షుడు అభి గడ్డం రమేష్ రాజారాం మోహన్ రెడ్డి కంచి కిషన్ సతీష్ కుమార్ క్రాంతి చిరంజీవి శ్రామిక శక్తి తెలంగాణ బీడీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షురాలు నామని లక్ష్మక్క అరుణోదయ కళాకారిణి తాటికొండ లతక్క తదితరులు పాల్గొన్నారు.

# యూసుఫ్ పేటలోని ఈశ్వర ఆలయంలో ఘనంగా గణనాథునికి పూజలు..

పాపన్నపేట, సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక)



వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని శ్రీ ఈశ్వర ఆలయ ప్రాంగణంలో శ్రీ వినాయక విగ్రహాన్ని అత్యంత వైభవంగా ప్రతిష్టించారు. ఆలయ కమిటీ నిర్వాహకులు భక్తుల సమక్షంలో సుందరంగా అలంకరించిన ప్రత్యేక మండపంలో బొజ్జ గణపయ్యను కొలువు తీర్చారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రమేష్ శర్మ వేదమంత్రోచరణలు, మంగళ వాయిద్యాల నడుమ స్వామివారికి ప్రథమ పూజను నిర్వహించారు. హర హర మహాదేవ, గణపతి బప్పా మోరియా నామస్మరణలతో ఆలయ ప్రాంగణమంతా భక్తి పారవశ్యంతో నిండిపోయింది. గణనాధునికి విశేషమైన ఉండ్రాళ్ళు,కుడుములు నైవేద్యంగా సమర్పించి, ప్రజలందరూ సుఖశాంతులు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు, భక్తులు పాల్గొని గణనాథుని దర్శించుకుని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# చదువుకున్న బడికి తిరిగి వచ్చి జ్ఞాపకాల ఒడిలో మునిగిపోయిన షబ్బీర్ అలీ

కామారెడ్డి ,సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

తాను విద్యనభ్యసించిన పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్లు మంజూరు చేయించిన కామారెడ్డి ముద్దుబిడ్డ ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ ఒక మనిషి జీవితంలో ఎన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించినా... తనను తీర్చిదిద్దిన పాఠశాల జ్ఞాపకాలను మాత్రం ఎప్పటికీ మరచిపోలేడని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు, మాజీ మంత్రి మహమ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. తాను విద్యనభ్యసించిన కామారెడ్డి జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల నూతన భవన నిర్మాణానికి మంగళవారం శంకుస్థాపన జరిగింది. రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, ఇన్‌చార్జి మంత్రి సీతక్క, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు కూడా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహమ్మద్ అలీ షబ్బీర్ మాట్లాడుతూ, తాను 1971లో విద్యనభ్యసించిన ఈ పాఠశాల తన జీవితంలో ఎంతో ప్రత్యేకమైన స్థానాన్ని కలిగి ఉందన్నారు. నేను చదువుకున్న బడి ఇది. ఈ పాఠశాల నాకు కేవలం ఒక విద్యాలయం కాదు... నా జీవితానికి పునాది వేసిన ప్రదేశం. ఇక్కడి నుంచే నా ప్రయాణం ప్రారంభమైంది. అందుకే ఈ బడికి ఏదో ఒక మంచి చేయాలనే తపన ఎప్పటి నుంచో ఉంది" అని ఆయన భావోద్వేగంగా అన్నారు. తాను ఎంత ఉన్నత స్థాయికి ఎదిగినా తనకు విద్యాబుద్ధులు నేర్పిన గురువులను, తనతో కలిసి చదువుకున్న మిత్రులను, ఆ పాఠశాల జ్ఞాపకాలను ఎప్పటికీ మరచిపోలేనని తెలిపారు. తాను చదువుకున్న పాఠశాలకు తిరిగి వచ్చి, అదే ప్రాంగణంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు, ప్రస్తుత విద్యార్థులను కలుసుకోవడం తనకు ఎంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. తనతో కలిసి చదువుకున్న మిత్రులను ఎన్నో సంవత్సరాల తర్వాత అదే పాఠశాలలో కలుసుకోవడం మరపురాని అనుభూతిగా అభివర్ణించారు.



భవనం మారుతుంది... కానీ ఈ బడి నాకు ఇచ్చిన జ్ఞాపకాలు మాత్రం ఎప్పటికీ మారవు. ఈ పాఠశాలలో చదువుతున్న ప్రతి విద్యార్థి మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలి. వారు ఉన్నత స్థాయికి ఎదిగి, తమ పాఠశాలకు, తమ సమాజానికి తిరిగి సేవ చేయాలి" అని షబ్బీర్ అలీ ఆకాంక్షించారు. కామారెడ్డి బాయ్స్ స్కూల్ అభివృద్ధి అవసరాలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేకంగా కృషి చేశానని షబ్బీర్ అలీ తెలిపారు. పాత భవనాన్ని తొలగించి ఆధునిక ప్రమాణాలతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించనున్నట్లు చెప్పారు. విద్యార్థులకు నేటి విద్యా ప్రమాణాలకు అనుగుణంగా మెరుగైన వసతులు కల్పించాలన్నదే లక్ష్యమన్నారు. ఆధునిక తరగతి గదులు, డిజిటల్ విద్యా సౌకర్యాలు, కంప్యూటర్ ల్యాబ్‌లు, ప్రయోగశాలలు, విద్యార్థులకు అవసరమైన ఇతర మౌలిక వసతులతో పాఠశాలను తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వ నిధులతో పాటు పాఠశాల అభివృద్ధికి అవసరమైన చోట తన వంతుగా కూడా సహకరిస్తానని షబ్బీర్ అలీ స్పష్టం చేశారు. చదువు నేర్పిన బడికి మనం రుణపడి ఉంటాం. ఆ రుణాన్ని పూర్తిగా తీర్చలేకపోయినా... మనకు చేతనైనంత మంచి చేయడం ప్రతి పూర్వ విద్యార్థి బాధ్యత" అని ఆయన అన్నారు.

ఇన్‌చార్జి మంత్రి సీతక్క మాట్లాడుతూ, ఒక వ్యక్తి తాను చదువుకున్న పాఠశాలను గుర్తు పెట్టుకుని, దాని అభివృద్ధికి కృషి చేయడం అభినందనీయమన్నారు. కామారెడ్డి బాయ్స్ స్కూల్‌కు రూ.5 కోట్ల నిధులు తీసుకురావడంలో షబ్బీర్ అలీ ప్రత్యేక శ్రద్ధ చూపడం అభినందనీయమని అన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు ఆధునిక మౌలిక వసతులు అందించడం కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. నూతన భవనం పూర్తయిన తర్వాత ఈ పాఠశాల మరింత మెరుగైన విద్యా కేంద్రంగా అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ మాట్లాడుతూ, తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి షబ్బీర్ అలీ చూపుతున్న శ్రద్ధ స్ఫూర్తిదాయకమన్నారు. పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించడమే కాకుండా, విద్యార్థులకు ఆధునిక సౌకర్యాలు కల్పించాలనే ఆలోచనతో ముందుకు సాగడం అభినందనీయమన్నారు. విద్యార్థులు ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆయన ఆకాంక్షించారు. జుక్కల్ ఎమ్మెల్యే లక్ష్మీకాంతరావు మాట్లాడుతూ, కామారెడ్డి బాయ్స్ స్కూల్ నూతన భవన నిర్మాణానికి శంకుస్థాపన జరగడం సంతోషకరమన్నారు. పాత భవనం స్థానంలో ఆధునిక వసతులతో కొత్త భవనం నిర్మాణం ద్వారా విద్యార్థులకు మెరుగైన విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. పాఠశాల అభివృద్ధికి షబ్బీర్ అలీ చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ మాట్లాడుతూ కామారెడ్డి బాయ్స్ స్కూల్‌కు నూతన భవనం నిర్మించడం ద్వారా విద్యార్థులకు మరింత మెరుగైన, ఆధునిక విద్యా వాతావరణం అందుబాటులోకి వస్తుందని అన్నారు. తాను చదువుకున్న పాఠశాల అభివృద్ధికి రూ.5 కోట్ల నిధులు మంజూరు చేయించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపిన ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారి కృషిని అభినందించారు.

**'బడిని మరచిపోని బిడ్డ'**

తాను చదువుకున్న పాఠశాలను మరచిపోకుండా, అదే పాఠశాల అభివృద్ధికి కోట్ల రూపాయల నిధులు తీసుకురావడంతో పాటు ఆధునిక సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తున్న షబ్బీర్ అలీపై పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు అభినందనలు వ్యక్తం చేశారు. జీవితంలో ఎంత ఎదిగినా తనకు విద్యనందించిన పాఠశాలను గుర్తుంచుకుని, భవిష్యత్ తరాల విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాలనే ఆలోచన చదువు ఇచ్చిన బడికి రుణం తీర్చుకోవాలనే గొప్ప మనసుకు నిదర్శనంఅని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు, ప్రస్తుత విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.




# నాణ్యమైన విద్యపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది

**-జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క**

కామారెడ్డి, సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి, జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క అన్నారు. మంగళవారం కామారెడ్డి పట్టణంలో పర్యటించిన ఆమె పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. జిల్లా పరిషత్ బాలుర పాఠశాల పునర్నిర్మాణ పనులకు రూ. 5 కోట్లతో శంకుస్థాపన, జీవీఎస్ కళాశాల సమీపంలో ఉమెన్స్ హాస్టల్ భవనాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. చదువుకున్న పాఠశాలకు జీవం పోసే అవకాశం ఎంతో అదృష్టం చేస్తేనే దక్కుతుందని, ఆ అదృష్టం షబ్బీర్ ఆలీకి దక్కిందన్నారు. నాడు



చదువుకునే సమయంలో ఫోన్లు లేవని, ప్రస్తుతం ఎక్కడ చూసినా ఫోన్లే కనిపిస్తున్నాయని, ఫోన్లను జ్ఞానం కోసమే ఉపయోగించాలన్నారు. విద్యార్థులు చదువుకునే సమయంలో ఫోన్లు వాడొద్దని, ఈ విషయంలో ఉపాధ్యాయులు పిల్లల పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. నూతనంగా నిర్మించబోయే పాఠశాలను క్వాలిటీతో నిర్మించాలని, ఒక భవనం నిర్మిస్తే దానికి వందేళ్ల చరిత్ర ఉండాలన్నారు.



పాఠశాలలు భవిష్యత్తును అందించే దేవాలయాలని, విద్యాలయానికి సమాజాన్ని మార్చే శక్తి ఉంటుందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి విద్యపై ప్రత్యేక దృష్టి పెట్టారని, క్వాలిటీతో కూడిన ఎడ్యుకేషన్ కిట్ కూడా ఇస్తున్నారని తెలిపారు. 2 వేల మంది విద్యార్థులకు సరిపడా యంగ్ ఇండియా స్కూల్స్, పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు.

# మహిళా ఉద్యోగుల సంక్షేమానికి కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**-రూ.4.78 కోట్లతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్( సఖి నివాస్ సెంటర్) ప్రారంభం**

**-మహిళలు ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగేందుకు ప్రభుత్వం అండగా ఉంటుంది**

**-షబ్బీర్ అలీ**

కామారెడ్డి, సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో మహిళా ఉద్యోగుల సౌకర్యార్థం రూ.4.78 కోట్ల వ్యయంతో నిర్మించిన వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్‌ను మంగళవారం ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్, రాష్ట్ర మంత్రి సీతక్క , జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్ గారు కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ అలీ షబ్బీర్ గారు మాట్లాడుతూ. మహిళలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో ముందుకు సాగేందుకు సురక్షితమైన వసతి సదుపాయాలు ఎంతో అవసరమని అన్నారు. కామారెడ్డిలో రూ.4.78 కోట్లతో నిర్మించిన ఈ వర్కింగ్ ఉమెన్స్ హాస్టల్ వల్ల వివిధ ప్రాంతాల నుంచి వచ్చి ఉద్యోగాలు చేస్తున్న మహిళలకు ఎంతో ప్రయోజనం కలుగుతుందని తెలిపారు. మహిళలు తమ కుటుంబాలకు దూరంగా ఉంటూ ఉద్యోగాలు నిర్వహించే సమయంలో వసతి, భద్రత, రవాణా వంటి అంశాలు వారికి ప్రధాన సమస్యలుగా ఉంటాయని, ఆ సమస్యలను పరిష్కరించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం మహిళా సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందన్నారు. "మహిళలు ఆర్థికంగా



స్వావలంబులు కావాలి. ఉద్యోగాలు, విద్య, ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకొని తమ కుటుంబాలతో పాటు సమాజ అభివృద్ధిలో భాగస్వాములు కావాలి. మహిళలకు భద్రతతో కూడిన వసతి కల్పించడం ప్రభుత్వ బాధ్యత. ఈ హాస్టల్ ఆ లక్ష్యానికి ఒక మంచి ఉదాహరణ" అని షబ్బీర్ అలీ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత మహిళల సంక్షేమం, విద్య, ఉపాధి, ఆర్థిక సాధికారతకు అనేక కార్యక్రమాలు చేపడుతోందని తెలిపారు. మహిళలు తమకు వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. కామారెడ్డి అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని, విద్య, వైద్యం, రహదారులు, తాగునీరు, క్రీడలు, మహిళా సంక్షేమం తదితర రంగాల్లో మౌలిక వసతులను మెరుగుపరుస్తున్నామని షబ్బీర్ అలీ పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

Editor, Printer, publisher and owned by B. VENKATESHAM, printed at RAMANI WEB OFFSET PRINTERS, H. NO. 8-82/11/1,Auto Nagar, village Bommakal, Mdl and District :Karimnagar -500001. Telangana state, published at H. NO. 9-10/7A Krishna nagar, Bommakal village Mdl and district Karimnagar 505001,Telangana state, Editor :B. VENKATESHAM Cell :8341110143

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY తెలుగు దిన పత్రిక
నిజం మా నిజన్
బుధవారం
సెప్టెంబర్ 16 2026
కరీంనగర్


# గిరిజన తండాల్లో తాగునీటి కష్టాలు

తెలంగాణ పత్రిక – కొడంగల్ (సెప్టెంబర్ 15)





: కొడంగల్ నియోజకవర్గంలోని దుద్యాల మండల పరిధిలోని గడ్డమీది తండా, మైసమ్మ గడ్డ తండా, రోటిబండ తండాల్లో తాగునీటి సమస్యతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు స్థానికులు చెబుతున్నారు. తండాల్లో ఇంటింటికీ తాగునీరు అందకపోవడంతో అవసరాల కోసం నీటిని సమకూర్చుకోవడం భారంగా మారిందని మహిళలు, స్థానికులు వాపోతున్నారు. తాగునీటి కోసం మహిళలు, పిల్లలు దూర ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తోందని స్థానికులు తెలిపారు. వేసవి కాలంలోనే కాకుండా ప్రస్తుతం కూడా నీటి సమస్య కొనసాగుతోందని, రోజువారీ అవసరాలకు సరిపడా నీరు అందుబాటులో లేక ఇబ్బందులు పడుతున్నామని పేర్కొన్నారు. కుటుంబ అవసరాల కోసం నీటిని తీసుకురావడానికి సమయం, శ్రమ రెండూ ఎక్కువగా వెచ్చించాల్సి వస్తోందని తెలిపారు. మిషన్ భగీరథ ద్వారా తండాలకు అందాల్సిన నీటి సరఫరా సక్రమంగా లేకపోవడం, సరఫరాలో అంతరాయాలు ఏర్పడటంతో సమస్య మరింత తీవ్రమవుతోందని స్థానికులు చెబుతున్నారు. నీటి సరఫరా ఎప్పుడు వస్తుందో స్పష్టత లేకపోవడంతో ముందస్తుగా నీటిని నిల్వ చేసుకోవాల్సి వస్తోందని తెలిపారు. తాగునీటి సమస్య కారణంగా ముఖ్యంగా మహిళలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. తండాల్లో ప్రస్తుతం నెలకొన్న పరిస్థితులను అధికారులు పరిశీలించి, తాగునీటి సరఫరాను పునరుద్ధరించాలని ప్రజలు కోరుతున్నారు. అత్యవసర పరిస్థితుల్లో ట్యాంకర్ల ద్వారా నీటిని అందించి ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అలాగే మిషన్ భగీరథ పైప్‌లైన్‌లు, నీటి సరఫరా వ్యవస్థను పరిశీలించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరుతున్నారు. ప్రజలకు నిత్యావసరమైన తాగునీరు అందుబాటులో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తండాల ప్రజలు ఆశిస్తున్నారు. తాగునీటి సమస్యపై అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిస్థితిని పరిశీలించి అవసరమైన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు.

# డీజే నిషేధ నిబంధనల ఉల్లంఘనపై కేసు

**– డీజే వాహనం సామగ్రి సీజ్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలంవజ్జేపల్లి గ్రామంలో నిబంధనలకు విరుద్ధంగా డీజే నిర్వహణ నిర్వాహకులు, డీజే యజమాని, ఆపరేటర్‌పై కేసు నమోదు చేసినట్లు సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు. కామారెడ్డి జిల్లా సదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని వజ్జేపల్లి గ్రామంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా డీజే నిర్వహిస్తూ ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తున్నారనే గ్రామస్థుల ఫిర్యాదు మేరకు సదాశివనగర్ పోలీసులు చర్యలు చేపట్టారు. డీజే నిర్వహణకు సంబంధించి సుప్రీంకోర్టు మార్గదర్శకాలు, పోలీస్ శాఖ సూచనలు నిబంధనలను ఇప్పటికే స్పష్టంగా తెలియజేసినప్పటికీ, వాటిని ఉల్లంఘిస్తూ ధగడ్ యూత్ ఆధ్వర్యంలో డీజే నిర్వహిస్తున్నట్లు పోలీసులు గుర్తించారు. దీంతో సంబంధిత నిర్వాహకులపై కేసు నమోదు చేశారు. అదేవిధంగా డీజే యజమాని మరియు ఆపరేటర్‌పై కూడా కేసు నమోదు చేసి, డీజేకు సంబంధించిన వాహనం , సామగ్రిని పోలీసులు సీజ్ చేశారు.

**నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.**

సుప్రీంకోర్టు మార్గదర్శకాలు మరియు పోలీస్ శాఖ సూచనలకు విరుద్ధంగా డీజేలు నిర్వహిస్తూ ప్రజలకు అసౌకర్యం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ తెలిపారు .ప్రజల శాంతి, భద్రత మరియు ప్రశాంత వాతావరణాన్ని కాపాడేందుకు డీజే నిషేధ నిబంధనలను ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు.సుప్రీంకోర్టు మార్గదర్శకాలను ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాలి. నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు. శాంతియుత వాతావరణం కాపాడేందుకు ప్రతి ఒక్కరూ పోలీసులకు సహకరించాలి. సదాశివ నగర్ ఎస్సై పుష్పరాజ్ కోరారు.

# ముధోల్ లో కొలువుదీరిన గణనాథులు









**- పూజలందుకుంటున్న ఏకదంతుడు**
**-మండపాలను అందంగా ముస్తాబు చేసిన యూత్ సభ్యులు**

ముధోల్:15సెప్టెంబర్(తెలంగాణ పత్రిక)

మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో వినాయక చవితి పర్వదినాన్ని పురస్కరించుకొని సోమవారం యువజన సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక మండపాల్లో గణనాథులను ప్రతిష్టించారు.ఈ సందర్భంగా భక్తి శ్రద్ధలతో యువకులు ముందస్తుగా అందంగా ఏర్పాటు చేసిన మండపాలు గణనాథులను ప్రతిష్ఠించి వేద పండితుల మంత్రోచ్ఛరణల మధ్య పూజలను నిర్వహింపచేశారు. మొదటి రోజు గణపయ్యకు ఇష్టమైన ఉండ్రాల పాయసాన్నీ నైవేద్యంగా సమర్పించి భక్తులు మొక్కులను చెల్లించుకున్నారు. మండల కేంద్రంలోని చైతన్య యూత్ ఆధ్వర్యంలో అఖండ బ్రహ్మచారి, కొల్లి గల్లీ లోని ముదిరాజ్ గణేష్, త్రినేత్ర, కిషోర్ గణేష్ మండలి, విద్యార్థి గణేష్ మండలి, రామ్ మందిర్ గణేష్ మండలి, జై మల్లార్, జై కిసాన్ గణేశ్ మండలి, గంగపుత్ర యూత్, శ్రీ మంజునాథ గణేష్ మండలి, మున్నూరు కాపు గణేష్ మండలి, అనంత శేష సాయి గణేష్ మండలి ఆధ్వర్యంలో గణనాథులను వివిధ రూపాల్లో ప్రతిష్టించారు. ఈ సందర్భంగా గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

# బొమ్మా బొరుసు ఆడుతున్న ఏడుగురు అరెస్ట్

**-రూ.24,510 నగదు, ఆరు సెల్‌ఫోన్లు స్వాధీనం**
**-మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు ఐపిఎస్**

మెదక్ జిల్లాప్రతినిది (తెలంగాణ పత్రిక) సెప్టెంబర్ 15



ఎల్దుర్తి మండలం హక్కింపేట గ్రామ పరిధిలోని హక్కింపేట డ్యామ్ సమీపంలో బొమ్మా బొరుసు ఆడుతున్న ఏడుగురిని టాస్క్‌ఫోర్స్ పోలీసులు అరెస్ట్ చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాసరావు తెలిపారు. విశ్వసనీయ సమాచారం మేరకు అక్కడికి చేరుకున్న టాస్క్‌ఫోర్స్ పోలీసులు తనిఖీలు నిర్వహించి జూదం ఆడుతున్న ఏడుగురిని అదుపులోకి తీసుకున్నారు. వారిలో దేవసోత్ దశరథ్, మల్లారెడ్డి నవీన్‌రెడ్డి, ఎండీ హుస్సేన్, దొడ్డ వినోద్, మల్లబోయిన గణేష్, పాశం మాణిక్‌రెడ్డి, గాండ్ల రాజు ఉన్నారు. వారి నుంచి రూ.24,510 నగదు, ఆరు సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు తెలిపారు. జిల్లాలో జూదం, బొమ్మా బొరుసు, బెట్టింగ్ వంటి చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ తెలిపారు. జూదం వల్ల కుటుంబాలు ఆర్థికంగా నష్టపోవడంతో పాటు పలు సమస్యలు ఎదుర్కొనే అవకాశం ఉందన్నారు. ప్రజలు ఇలాంటి కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్టవిరుద్ధ జూదం, బెట్టింగ్‌కు సంబంధించిన సమాచారం ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని ఎస్పీ కోరారు.

# తెలంగాణ సాయుధ పోరాటానికి వారసులు కమ్యూనిస్టులే... బంటు వెంకటేశ్వర్లు



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక):–

భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ మిర్యాలగూడ మండలం యాదగిరి పల్లి గ్రామంలో అమరవీరుల స్థూపం దగ్గర వారికి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం తెలంగాణ రైతన్న సాయుధ పోరాటాలు కొనసాగినవి ఆ పోరాటంలో 10 లక్షల ఎకరాల పొలాలను రైతులకు పంచిన ఘన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఉందని వారు అన్నారు. ఆనాడు నైజామును తరిమికొట్టిన ఘనమైన చరిత్ర భారత కమ్యూనిస్టు పార్టీకి ఉన్నదని వారన్నారు. తెలంగాణ రైతాంగ పోరాట చరిత్రను వక్రీకరిస్తుందని వారన్నారు. సాయుధ పోరాటం నడిచినప్పుడు బిజెపి పార్టీ నామకరణం కూడా జరగలేదని కేవలం వాళ్లు కావాలని ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ప్రయత్నాలు కొనసాగిస్తున్నారని వాళ్లు ఇప్పటికైనా చరిత్రని చరిత్ర లెక్కనే ఉంచాలి తప్ప చరిత్రని వక్రీకరించొద్దని వారికి ఈ సందర్భంగా హెచ్చరించినారు. సాయుధ పోరాటాల వారోత్సవాలను భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో ఈ నెల 11వ తేదీన గుండ్రంపల్లిలో మొదలై నల్లగొండ జిల్లాలో ఉన్నటువంటి అన్ని నియోజకవర్గాలలో 17తారీకు వరకు సాయుధ పోరాటాల వారోత్సవాలను నిర్వహిస్తున్నామని వారు అన్నారు. సాయుధ పోరాట యోధులకు ఈ పోరాటంలో అమరులైన నాలుగు వేల 500 మంది అమరులైనరని వారి త్యాగాలు వృధా కాకుండా వారి అడుగుజాడల్లో కమ్యూనిస్టు పార్టీలు నడుచుకుంటూ ప్రజల్లోకి తీసుకొని పోయి ప్రజా పోరాటాలు నిర్వహించాలని వారన్నారు. కరిస్తుందని ఆధ్వర్యంలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులకు వారసులు కమ్యూనిస్టులేనని సిపిఐ పార్టీ నల్లగొండ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు అన్నారు.

# ఇంట్లోకి చొరబడి మహిళ పై బ్లేడుతో దాడి పుస్తెలతాడు చోరీ

కామారెడ్డి , సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి పట్టణంలో పట్టపగలే ఓ దోపిడీ దొంగ రెచ్చిపోయాడు. ఇంట్లో ఒంటరిగా ఉన్న మహిళపై బ్లేడుతో దాడి చేసి బంగారు పుస్తెలతాడు లాక్కెళ్లాడు. కామారెడ్డి పట్టణ సీఐ నరహరి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. కామారెడ్డి పట్టణంలోని విద్యానగర్ కాలనీకి చెందిన జొన్నాల సునీత (32) మంగళవారం మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో ఇంట్లో భోజనం చేస్తుండగా ఓ అపరిచిత వ్యక్తి అక్రమంగా ఇంట్లోకి చొరబడ్డాడు. రేజర్ బ్లేడుతో ఆమెపై దాడి చేసి పెదవిపై రక్తపు గాయం కలిగించాడు. చంపుతానని బెదిరిస్తూ ఆమె మెడలో ఉన్న సుమారు మూడు తులాల బరువు గల బంగారు పుస్తెలతాడు (రెండు పోగులు, మూడు పూసలు, రెండు పుస్తెలు) బలవంతంగా లాక్కుని పరారయ్యాడు. దొంగిలించిన పుస్తెలతాడు విలువ సుమారు రూ.3 లక్షలు ఉంటుందని బాధితురాలు ఫిర్యాదులో పేర్కొంది. ఫిర్యాదు మేరకు దోపిడీ, గాయపరచడం సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు ఆయన వివరించారు.

# పేకాట స్థావరంపై పోలీసుల దాడి

**-నలుగురు అరెస్ట్**

కామారెడ్డి ,సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లాసదాశివనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో డబ్బులు పణంగా పెట్టి పేకాట ఆడుతున్న వారిపై పోలీసులు దాడి నిర్వహించారు. విశ్వసనీయ సమాచారం మేరకు సదాశివనగర్ ఎస్సై పుష్పరాజు ఆధ్వర్యంలో పోలీస్ సిబ్బందితో కలిసి సంతోష్ రెడ్డి పౌల్ట్రీ ఫామ్‌పై దాడి చేశారు.పేకాట ఆడుతున్న నలుగురిని పోలీసులు పట్టుకుని వారి వద్ద నుంచి రూ.2,080 నగదు, 4 మొబైల్ ఫోన్లు, 4 ద్విచక్ర వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.ఈ సందర్భంగా సదాశివనగర్ ఎస్సై పుష్పరాజ్ మాట్లాడుతూ, జూదం చట్టరీత్యా నేరమని, ప్రజలు జూదానికి దూరంగా ఉండాలని సూచించారు. మీ పిల్లల బంగారు భవిష్యత్తుపై దృష్టి పెట్టండి. సమయం చాలా విలువైనది. జూదానికి సమయాన్ని కేటాయించకుండా, మీ పిల్లల భవిష్యత్తుకు పునాది వేయడానికి మీ సమయాన్ని కేటాయించండి” అని తెలిపారు.ఎట్టి పరిస్థితుల్లోనూ జూదానికి తావు లేదని, జూదానికి పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని ఎస్సై పుష్పరాజు హెచ్చరించారు.

## మెగా రక్తదాన శిబిరానికి యువత కదలి రావాలి

-మొదటి 100 మంది రక్తదాతలకు హెల్మెట్ల పంపిణీ
-ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు

కామారెడ్డి సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)



కామారెడ్డి జిల్లా కేంద్రంలో గురు వారం రోజున భారత ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదిన సందర్భంగా కామారెడ్డి రక్తదాతల సమూహము మరియు ఇంటర్నే షనల్ వైశ్య ఫెడరేషన్ (ఐవిఎఫ్) ల సంయుక్త ఆధ్వర్యంలో గురువారం రోజున కర్షక్ బి.ఎడ్ కళాశాలలో ఉదయం 9 గంటల నుండి మెగా రక్తదాన శిబిరాన్ని నిర్వహించడం జరుగుతుందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు తెలియజేయడం జరిగింది. ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలని ట్రాఫిక్ నిబంధనల పైన అవగాహన కల్పించాలని ఉద్దేశంతో మొదటి 100 మంది రక్తదాతలకు హెల్మెట్లను అందజేయడం జరుగుతుందని అన్నారు. రక్త దాతలు తోటి వారి ప్రాణాలను కాపాడడానికి ముందుకు వస్తారని హెల్మెట్ ధరించి వారి ప్రాణాలను కాపాడుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు.వైద్యరంగం ఎంతగానో అభివృద్ధి చెందినప్పటికీ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని అన్నారు మరిన్ని వివరాలకు 9492874006 నంబర్ కి సంప్రదించాలని తెలియజేశారు.

## యువతకు అండగా ఉంటా: మామిడి సత్తిరెడ్డి



తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15.

యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. మొగిలిపాక గ్రామంలో స్నేహ యూత్ సభ్యులు కాంగ్రెస్ పార్టీ నాయకులు మామిడి సత్తిరెడ్డిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ యువతకు ఎల్లప్పుడూ తన సహకారం, అండదండలు ఉంటాయని తెలిపారు. గ్రామ ప్రజలకు ఏ సమస్య వచ్చినా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. యువత సామాజిక సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనాలని ఆయన సూచించారు. స్నేహ యూత్ సభ్యులు తమ కార్యక్రమాలకు సత్తిరెడ్డి అందిస్తున్న సహకారానికి కృతజ్ఞతలు తెలిపారు.

## పోరండ్ల గ్రామంలో ఘనంగా జాతీయ పోషణ మాసం కార్యక్రమం



జగిత్యాల, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):

జగిత్యాల రూరల్ మండల్ పోరండ్ల గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ మాసం సందర్భంగా 3-6 సంవత్సరాల పిల్లల ఆరోగ్యం పోషణ ఎదుగుదల ప్రీ ప్రైమరీ విద్యపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పిల్లలకు వైవిద్యమైన పౌష్టికా ఆహారం ప్రోటీన్ అదికంగా ఉండే ఆహారం పరిశుభ్రత చేతులు కడుక్కోవడం ఆటల ద్వార విద్యా యొక్క ప్రముఖ్యతను అంగన్వాడిలు టీచర్లు లక్ష్మి శారద వివారించారు. పిల్లల ఎత్తు బరువు ఎదుగుదల పర్యావేక్షిశీచి తల్లిదండ్రులకు అవసరమైన సూచనలు సలహాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆయమ్మలు పి. భాగ్యలక్ష్మి, వి.లక్ష్మి విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## గణేష్ ఉత్సవాలకు ఆర్థిక సహాయం అందిస్తా

-మాజీ ఎంపీటీసీ శ్రీలత రమేష్.

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15.



యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం. మొగిలిపాక గ్రామంలో నిర్వహించనున్న వినాయక నవరాత్రి ఉత్సవాలకు తనవంతు ఆర్థిక సహాయం అందిస్తానని మాజీ ఎంపీటీసీ శ్రీమతి శ్రీలత రమేష్ హామీ ఇచ్చారు. గణేష్ ఉత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు నిర్వాహకులకు అండగా నిలుస్తానని ఆమె తెలిపారు. హామీ ఇచ్చిన సందర్భంగా స్నేహ యూత్ సభ్యులు శ్రీలత రమేష్ నివాసానికి వెళ్లి కృతజ్ఞతలు తెలియజేస్తూ ఘనంగా సత్కరించారు. గ్రామ పెద్దల సహకారం, యువత కృషితో మొగిలిపాకలో గణేష్ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు సిద్ధమవుతున్నామని యువత పేర్కొంది. గ్రామ అభివృద్ధి, ఆధ్యాత్మిక కార్యక్రమాలకు తన సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని శ్రీలత రమేష్ భరోసా ఇచ్చారు.

# ఎస్ఐఆర్ నోటీసులపై గ్రామసభ

తెలంగాణ పత్రిక- బొంరాస్‌పేట్ (సెప్టెంబర్ 15):

మండలంలో ఎస్ఐఆర్ నోటీసుల పరిష్కారంపై గ్రామసభ నిర్వహించారు. ఎస్ఐఆర్ నోటీసులు అందుకున్న వారు వాటికి సంబంధించిన వివరాలను పరిశీలించుకుని, నోటీసులో సూచించిన ప్రకారం అవసరమైన పత్రాలను జతపరచి సమర్పించాలని గ్రామసభలో వివరించారు. ముఖ్యంగా ఆధార్ కార్డు, పట్టా పాస్‌బుక్, పదో తరగతి మెమో, బోనాఫైడ్ వంటి ఆధారాలను నోటీసులో సూచించిన వివరాలకు అనుగుణంగా జతపరచి అందించాలని సూచించారు. సంబంధిత పత్రాలను సమర్పించడం ద్వారా



ఎస్ఐఆర్ నోటీసులకు సంబంధించిన సమస్యలను పరిష్కరించుకునే అవకాశం ఉంటుందని తెలిపారు. ప్రజలు నోటీసులను నిర్లక్ష్యం చేయకుండా, అందులో పేర్కొన్న సూచనలను పరిశీలించి అవసరమైన పత్రాలతో స్పందించాలని సూచించారు. గ్రామసభలో ఎస్ఐఆర్ నోటీసులకు సంబంధించిన ప్రజల సందేహాలను అధికారులు తెలుసుకుని, పరిష్కార మార్గాలపై అవగాహన కల్పించారు. నోటీసులు అందుకున్న వారు తమ వివరాలను సరిచూసుకుని, అవసరమైన ఆధారాలను సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ దయానంద్, మండల అధ్యక్షుడు నర్సింలు గౌడ్, సర్పంచ్ వీరేశలింగం, వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ ధ్యేయం

-జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మి కాంతారావు

కామారెడ్డి, సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా జుక్కల్ నియోజకవర్గం లోనిబిచ్కుందలో నిర్వహించిన నూతన స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని, అర్హులైన లబ్ధిదారులకు కార్డులను అందజేసిన జుక్కల్ నియోజకవర్గ శాసనసభ్యులు తోట లక్ష్మీకాంతారావు అర్హులైన పేద కుటుంబాలకు సంక్షేమ ఫలాలు నేరుగా అందాలనే లక్ష్యంతో నియోజకవర్గంలో సుమారు 16,564 నూతన స్మార్ట్ రేషన్ కార్డుల



పంపిణీ. కాంగ్రెస్ ప్రభుత్వం ఎల్లప్పుడూ పేద ప్రజల పక్షపాతిగా నిలుస్తుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే భరోసా. గత పదేళ్ల బి.ఆర్.ఎస్ పాలనలో ఒక్క కొత్త రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే నిరుపేదల కల సాకారం చేస్తోందని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కామారెడ్డి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ , మున్సిపల్ చైర్మన్ శ్రీమతి సీమ షెట్కర్ గారు, వైస్ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గ్రావెల్ పోశారు.. రోడ్డు వేయడం మరిచారు

-నల్లివారిగూడెం రహదారి అధ్వానం
-గోతులు, గ్రావెల్‌తో వాహనదారులకు తీవ్ర ఇబ్బందులు
-వైద్య అవసరాలకు వెళ్లాలన్నా తప్పని అవస్థలు
-పట్టించుకోని అధికారుల తీరుపై గ్రామస్తుల ఆవేదన

దమ్మపేట, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక)

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దమ్మపేట మండలం నల్లివారిగూడెం ప్రధాన రహదారి నుంచి గ్రామంలోకి వెళ్లే రహదారి అధ్వానంగా మారింది. రహదారి నిర్మాణం చేపడతామని చెప్పి గ్రావెల్ పోసి వదిలేయడంతో గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రహదారి నిర్మాణం ఎప్పుడు పూర్తవుతుందో తెలియక ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామంలో రహదారి మొత్తం గ్రావెల్, గోతులతో నిండిపోవడంతో ద్విచక్ర వాహనదారులు, ఇతర వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడుతోంది. గ్రావెల్‌పై వాహనాలు అదుపు తప్పే ప్రమాదం ఉండటంతో పాటు తరచూ టైర్లు దెబ్బతిని వాహనాలు నిలిచిపోతున్నాయని గ్రామస్తులు చెబుతున్నారు.





### వైద్య అవసరాలకు వెళ్లాలన్నా ఇబ్బందులే

గ్రామం నుంచి వైద్య అవసరాల కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లే సమయంలో రహదారి పరిస్థితి కారణంగా తీవ్ర అవస్థలు పడాల్సి వస్తోందని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అత్యవసర పరిస్థితుల్లో రోగులను వాహనాల్లో తరలించేందుకు కూడా ఈ రహదారి అనుకూలంగా లేదని వారు వాపోతున్నారు. వ్యవసాయ పనులకు వెళ్లలేక రైతుల అవస్థలు గ్రామానికి చెందిన రైతులు వ్యవసాయ పనుల నిమిత్తం పొలాలకు వెళ్లాలన్నా ఈ రహదారి పరిస్థితి ఇబ్బందికరంగా మారిందని చెబుతున్నారు. గోతులు, గ్రావెల్ కారణంగా వాహనాలపై వ్యవసాయ పరికరాలు, ఇతర సామగ్రిని తరలించేందుకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రైతులు వాపోతున్నారు. రాత్రి వేళల్లో గోతులు కనిపించక ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వర్షం పడిన సమయంలో గోతుల్లో నీరు నిలిచి రహదారి పరిస్థితి మరింత అధ్వానంగా మారుతోందని తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి నల్లివారిగూడెం రహదారి పరిస్థితిని పరిశీలించి, పెండింగ్‌లో ఉన్న రహదారి నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు. ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని నాణ్యమైన రహదారిని నిర్మించి రాకపోకలకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు విజ్ఞప్తి చేస్తున్నారు.

# పేదలకు వైద్య భరోసా ఇస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం

-ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ

ఇల్లంతకుంట, సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక

పేద, మధ్యతరగతి కుటుంబాలకు వైద్య ఖర్చుల భారం తగ్గించి ఆపదలో ఆదుకునేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ ద్వారా అండగా నిలుస్తోందని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్. కవ్వంపల్లి సత్యనారాయణ అన్నారు.మంగళవారం ఇల్లంతకుంట ఎంపీడీవో కార్యాలయంలో 27వ విడత సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ కార్యక్రమం



జరిగింది. మండల ంలోని లబ్ధిదారులకు రూ. 25,46,000 విలువైన చెక్కులను ఎమ్మెల్యే చేతుల మీదుగా పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటి నుంచి ఇల్లంతకుంట మండలానికి ఇప్పటివరకు 27 సార్లు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందించామన్నారు. పేద ప్రజల సంక్షేమం, వైద్య సహాయమే తమ ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి, ఇల్లంతకుంట సర్పంచ్ మామిడి రాజు, ఫ్యాక్స్ చైర్మన్ వుట్కూరి వెంకటరమణా రెడ్డి, సర్పంచులు, వార్డు సభ్యులు, కాంగ్రెస్ నాయకులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

# గణపతి ఏకదంతుడు ఎలా అయ్యాడు

-కవి, లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహాభారతాన్ని వ్యాసుడు చెబుతుండగా, వ్రాయడా నికి తనకు ఒక లేఖకుడు కావాలని భావించిన వ్యాసుడు బ్రహ్మదేవుని గురించి తపస్సు చేశాడు. మహాభారత గ్రంథాన్ని వ్రాయగల సమర్థుడు సిద్ధిబుద్ధి ప్రదాతయైన గణపతి ఒక్కడే నని, గణపతిని శరణువేడమని చెప్పారు బ్రహ్మ వ్యాసుడు గణపతిని గురించి తపస్సు చేసి, గణపతిని ప్రసన్నం చేసుకుని విషయం చెప్పారు. ఊరికే రాస్తే అందులో గొప్పతనం ఏముంటుంది అందుకోసమే గణపతి నేను వేగంగా భారతం వ్రాసే సమయంలో నా కలం ఎక్కడా ఆగకూడదు. నేను ఎక్కడా ఆగకుండా రాస్తాను, నీవు ఆగకుండా చెప్పాలి, మధ్యలో ఎక్కడైనా నీవు చెప్పడం ఆపేస్తే, ఇక నేను వ్రాయను' అంటూ నియమం విధించాడు. సరేనన్న వ్యాసుడు, 'నేను వాక్యాన్ని నీవు సంపూర్తిగా అర్థం చేసుకున్న తరువాతనే వ్రాయాలి' అంటూ మరొక నియమం విధించాడు. ఇద్దరూ కలిసి బద్రీనాథ్ ప్రాంతంలో కూర్చున్నారు. మహాభారతం పంచమ వేదంతో మద్గవద్గీత కూడా మహాభారతంలోనే ఉంటుంది. భారతంలో లేని దేదీ లోకంలో ఉండదు. అటువంటి భారతాన్ని మామూలుఘంటంతో వ్రాయడం గణపతికి నచ్చలేదు. గొప్పపనులు జరగాలంటే త్యాగాలు చేయాలని లోకానికి సందేశం ఇవ్వాలనుకున్నాడు వినాయకుడు. ఏనుగుకు అందాన్ని పెంచేవి దంతాలు అందం పోతేపోయిందని, లోకానికి గొప్పసందేశం ఒకటి అందించాలని, నిరామయుడైన గణపతి తన దంతాన్ని విరిచి, ఘంటంగా ఉపయోగించాడు. ఆ విధంగా గణపతి ఏకదంతుడు అయ్యాడని



ఒక కథ. దించిన తల ఎత్తకుండా, ఘంటం ఆపకుండా, ప్రతి పదాన్ని అర్థం చేసుకుంటూ, ప్రతి అక్షరాన్ని మననం చేసుకుంటూ మహాభారతాన్ని పూర్తి చేసిన గణపతి, మనకు కూడా అంత బుద్ధిని ప్రసాదించాలని, సూక్ష్మగ్రాహిత్యాన్ని ప్రసాదించాలని కోరుకుందాం.

# తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కెసిఆర్ దే

-17న తండాల నుంచి కొత్త జి.పి లుగా ఏర్పడ్డ మరియు అన్ని ఎస్టి గ్రామ పంచాయతీల్లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక):-





తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు హయాంలో తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసి గిరిజనులకు ఆత్మగౌరవం, స్వయం పాలన కల్పించినందుకు కృతజ్ఞతగా ఈ నెల 17వ తేదీన తండాలు గ్రామ పంచాయతీలుగా మారిన గ్రామాల్లో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించను న్నట్లు మిర్యాలగూడ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని నల్లమోతు భాస్కర్ రావు ఆధ్వర్యంలో, మిర్యాలగూడలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఈ రోజు నిర్వహించిన సమావేశంలో ప్రకటించారు. తెలంగాణ రాష్ట్రంలో గిరిజనుల చిరకాల ఆకాంక్షను గుర్తించి తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందని భాస్కర్ రావు పేర్కొన్నారు. మిర్యాలగూడ నియోజకవర్గంలో కెసిఆర్ హయాంలో మొత్తం 58నూతన గ్రామ పంచాయతీలు మంజూరు కాగా, అందులో 40తండాలను ప్రత్యేక గ్రామ పంచాయతీలుగా ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. అదే విధంగా గ్రామ పంచాయతీ భవనాలు, బీటి రోడ్లు, ఎస్ టి గ్రామాల్లో రోడ్ల నిర్మాణం, గిరిజన గురుకుల పాఠశాలల భవనాలు, సంత్ సేవాలాల్ భవనం వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మంజూరు చేయించి గిరిజనుల అభివృద్ధికి కృషి చేసినట్లు భాస్కర్ రావు తెలిపారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చి గిరిజనులకు ఆత్మగౌరవాన్ని కల్పించిన కెసిఆర్ కి కృతజ్ఞతగా 17వ తేదీన ప్రతి తండా గ్రామ పంచాయతీలో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహిస్తాం. గిరిజనుల అభివృద్ధి, సంక్షేమం కోసం కెసిఆర్ చేసిన కృషిని ప్రజలకు వివరిస్తాం అని భాస్కర్ రావు తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి తండా గ్రామ పంచాయతీలకు చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గిరిజనులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం మిర్యాలగూడ నియోజకవర్గ గిరిజన నేతలతో కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. తదుపరి ధనావత్ చిట్టిబాబు నాయక్ ఆధ్వర్యములో పార్టీ కార్యాలయం నందు ప్రెస్ మీటి నిర్వహించి గిరిజన ప్రజలకు కెసిఆర్ ఏమేమి చేసారు వివరించారు. కార్యక్రమములో మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి, దుర్గంపూడి నారాయణరెడ్డి, చింతరెడ్డి శ్రీనివాసరెడ్డి, ఎండి యూసుఫ్, ధనావత్ చిట్టిబాబు నాయక్, ఆంగోతు హాతిరామ్ నాయక్ ,చౌగాని భిక్షం గౌడ్, మట్టపల్లి సైదులు యాదవ్, దిరావత్ పాచు నాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, కుర్రా సేవియా నాయక్, నామిరెడ్డి కరుణాకర్ రెడ్డి, ధనావత్ ప్రకాష్ నాయక్ డి పి ఎన్, చిర్రా మల్లయ్య యాదవ్, కుర్ర శ్రీను నాయక్, లావూరి శ్రీను నాయక్, పున్నా నాయక్ ,పీసీకే ప్రసాద్, రాయికింది సైదులు, ధనావత్ శంకర్ నాయక్, ధనావత్ వీరా నాయక్, ధనావత్ సచిన్ నాయక్, నాగు నాయక్, శ్రీను నాయక్, రామావత్ వినోద్ నాయక్, పల్సాని రాంరెడ్డి, పడిగపాటి సైదిరెడ్డి, మాలోతు బాలశంకర్ నాయక్, బాణావత్ సైదా నాయక్, ధనావత్ వెంకటేశ్వర్లు నాయక్, మాలావత్ రవీందర్ నాయక్, గాంధీ నాయక్, ఆడోతు లింగ నాయక్, బాలా నాయక్, ముని నాయక్ ,శ్రీను, దసరా నాయక్, సుధీర్ నాయక్, నడిగడ్డ హాతిరాం నాయక్, కృష్ణా నాయక్, సైదా నాయక్, అజ్మీర్ లింగా నాయక్, నాగు నాయక్, టక్కు రమేష్ ,శంకర్ నాయక్, మోహన్ నాయక్, సామిగాన్ తండా సైదా నాయక్, మాలోతు శ్రీను నాయక్, వాంకుడోత్ రాంబాబు నాయక్, ఆడోతు రవి నాయక్లి తదితరులు ఉన్నారు.

# రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలి

-అక్టోబర్ 4న జిల్లా మేనేజింగ్ కమిటీ ఎన్నికలు
-జిల్లా కలెక్టర్ బోర్ఖడే హేమంత్ సహదేవరావు.

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15:

భారత రెడ్‌క్రాస్ సొసైటీ ములుగు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను నిబంధనలకు అనుగుణంగా పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ అధ్యక్షులు బోర్ఖడే హేమంత్ సహదేవరావు ఆదేశించారు. తెలంగాణ రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ ఆదేశాల మేరకు ములుగు జిల్లా శాఖ మేనేజింగ్ కమిటీ ఎన్నికలను అక్టోబర్ 4న నిర్వహించేందుకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల ప్రక్రియను నిష్పక్షపాతంగా, ప్రశాంతంగా, నిర్ణీత కాలపట్టిక ప్రకారం నిర్వహించాలని సూచించారు. అర్హులైన సభ్యులందరికీ సమాన అవకాశాలు కల్పిస్తూ ఓటర్ల జాబితా పరిశీలన, నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ, పోలింగ్, ఓట్ల లెక్కింపు, ఫలితాల ప్రకటన ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని ఆదేశించారు. జిల్లా రెడ్‌క్రాస్ సొసైటీ ఎన్నికల అధికారిగా ఎస్సీ కార్పొరేషన్ కార్యనిర్వాహక సంచాలకులు ధర్మ నాయక్‌ను, ఎన్నికల పరిశీలకుడిగా జిల్లా అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఎం. సంపత్‌రావును నియమించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 19న తుది ఓటర్ల జాబితాతోపాటు ఎన్నికల ప్రకటన విడుదల చేయనున్నట్లు పేర్కొన్నారు. సెప్టెంబర్ 24న ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు నామినేషన్లు స్వీకరిస్తారని, ఒక్కో నామినేషన్‌కు తిరిగి చెల్లించని డిపాజిట్‌గా రూ.10 వేలు చెల్లించాల్సి ఉంటుందని తెలిపారు. సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన, 26న నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించి, అదేరోజు మధ్యాహ్నం 3 గంటలకు పోటీలో ఉన్న అభ్యర్థుల తుది జాబితాను ప్రకటిస్తారని వెల్లడించారు. అవసరమైతే అక్టోబర్ 4న ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు పోలింగ్ నిర్వహించి, సాయంత్రం 4 గంటల నుంచి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటిస్తారని తెలిపారు. అనంతరం జిల్లా శాఖ చైర్మన్, వైస్ చైర్మన్, కోశాధికారి, రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యుడి ఎన్నికను అదేరోజు నిర్వహిస్తారని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# శంషాబాద్ ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన సామాజికవేత్త కందకట్ల సిద్దు రెడ్డి

రాజేంద్రనగర్ ప్రతినిధి, సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక.



రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని శంషాబాద్ ప్రభుత్వ పాఠశాలను సామాజిక వేత్త , ప్రముఖ వ్యాపారవేత్త కందకట్ల సిద్దురెడ్డి సోమవారం సందర్శించారు. పాఠశాలకు విచ్చేసిన ఆయనకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయ బృందం ఘన స్వాగతం పలికారు. అనంతరం పాఠశాల భవనం, తరగతి గదులు, మరుగుదొడ్లు, తాగునీటి వసతులను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడి వారు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిద్దురెడ్డి మాట్లాడుతూ... ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు మెరుగైన వసతులు కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు పాఠశాలలో ఉన్న సమస్యలను తమ సమస్యలుగా గుర్తించి వాటిని పరిష్కరిస్తానని అన్నారు.. పాఠశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను త్వరలోనే తన సొంత ఖర్చులతో కల్పిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థుల సంక్షేమానికి తన వంతు కృషి చేస్తానని తెలిపారు. సిద్దిరెడ్డి ఇచ్చిన హామీ పట్ల విద్యార్థులు, ఉపాధ్యాయులు, హర్షం వ్యక్తం చేశారు. గతంలో అనేక సేవా కార్యక్రమాలు చేపట్టిన సిద్దిరెడ్డి సేవలను పలువురు కొనియాడారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, స్థానికులు పాల్గొన్నారు.

# త్రివేణి పాఠశాలలో ఘనంగా జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలు

భద్రాద్రి కొత్తగూడెం తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15




త్రివేణి పాఠశాలలో జాతీయ ఇంజనీర్స్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత రత్న సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య చిత్రపటానికి పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి జగదీష్ మాట్లాడుతూ, దేశ అభివృద్ధి, మౌలిక వసతులు, సాంకేతిక పురోగతిలో ఇంజనీర్ల పాత్ర ఎంతో కీలకమని తెలిపారు. ఇంజనీర్స్ డే ప్రాముఖ్యతను వివరిస్తూ,ఇంజనీరింగ్ ఎక్సెలెన్స్ ఫర్ ఏ సస్టైనబుల్ అండ్ టెక్నాలజీ కలి షో రింగ్ ఇండియా" అనే 2026 సంవత్సరపు థీమ్ స్ఫూర్తితో విద్యార్థులు సృజనాత్మక ఆలోచనలు, శాస్త్రీయ దృక్పథం, సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిఆర్ఓ మురళీకృష్ణ, ప్రిన్సిపాల్స్ శ్రీనివాస్ సింగ్, సూర్యనారాయణ మూర్తి, నేతాజీ, వైస్ ప్రిన్సిపాల్ సౌజన్య, ఉపాధ్యాయులు, సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# షేక్ సైదుల్‌కు అభినందనలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15.



వలిగొండ మండలం మొగిలిపాక గ్రామానికి చెందిన శ్రీ షేక్ సైదుల్ యాదాద్రి భువనగిరి జిల్లా తుర్క కాశ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. రాష్ట్ర తుర్క కాశ సంఘం అధ్యక్షులు షేక్ బడే సాహెబ్ ఆధ్వర్యంలో ఈ ఎన్నిక జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు తెలంగాణ రాష్ట్ర అల్పసంఖ్యాక వర్గాల ఆర్థిక సంస్థ చైర్మన్ మహమ్మద్ ఒబైదుల్లా కొత్వాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. మొగిలిపాక గ్రామ ఉప సర్పంచ్‌గా ప్రజాసేవతో పాటు జిల్లా సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్‌గా బాధ్య తలు చేపట్టడం అభినందనీయమని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమ ంలో తుర్క కాశ ఉపాధ్యక్షులు షేక్ షరీఫ్, ప్రధాన కార్యదర్శి షేక్ అబ్దుల్ రహీమ్, జిల్లా అధ్యక్షులు షేక్ కరీమ్, జిల్లా ప్రధాన కార్యదర్శి షేక్ యాకుబ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## హేర్ సెలూన్ షాప్ లకు 250 యూనిట్ల కరెంటు సబ్సిడీ బకాయి బిల్లులు చెల్లిశీచాలని ఎమ్మెల్యే కి వినతి



మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక):-

హేర్ సెలూన్ షాప్ లకు 250 యూనిట్ల కరెంట్ సబ్సిడీ బకాయి బిల్లులు చెలిచటం లేదని ఇట్టి విషయం పై అసంబ్లీ లో చర్చిచాలని మంగళవారం మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి వినతిపత్రం అందజేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల వృత్తిదారులైన నాయి బ్రాహ్మణులకు 250 యూనిట్ల వరకు షాపు కు సబ్సిడీ రాయితీ కల్పించిందని, కానీ కటింగ్ షాప్ కి మాత్రం బిల్లులు వర్తించడం లేదని ఇట్టి విషయం పై ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి కుల వృత్తిదారులైన నాయి బ్రాహ్మణులకు సబ్సిడీ కరెంట్ బిల్లులను ప్రభత్వం వెంటనే రిలీజ్ చేయాలన్నారు. అదేవిధంగా ప్రభుత్వం నుండి వచ్చే సంక్షేమ పథకాలలో నాయి బ్రాహ్మణులకు ప్రాధాన్యత ఇవ్వాలని వినతి పత్రంలో కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి అలగడప గిరిధర్, గౌరవ అధ్యక్షుడు వెలి జాల హనుమంతు, జంపాల సత్యనారాయణ, కృష్ణమూర్తి, గోలి యాదగిరి, పట్టణ అధ్యక్షుడు రాయించు నరసింహ, కార్యదర్శి మేడిపల్లి సైదులు, కోశాధికారి రాచమల్ల వెంకన్న, నాగబెల్లి యాదగిరి, జంపాల పాండు, ఇటికాల సత్యనారాయణ, మిర్యాలగూడ నాయి బ్రాహ్మణ సేవా సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ ఎన్నికల షెడ్యూల్ విడుదల

కామారెడ్డి ,సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

కామారెడ్డి జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నూతన పాలకమండలి ఏర్పాటుకై జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఎన్నికల షెడ్యూల్‌ను అడిషనల్ కలెక్టర్ మరియు ఎన్నికల పరిశీలకులు ఎన్.వై. గిరి విడుదల చేశారు. ఈ ప్రక్రియలో భాగంగా సెప్టెంబర్ 8న జిల్లా ఎన్నికల అధికారి నియామకం జరిగిందని, సెప్టెంబర్ 9 నుండి 14 వరకు ఓటర్ల ప్రాథమిక జాబితా ప్రదర్శించి అభ్యంతరాలను స్వీకరించినట్లు తెలిపారు. సెప్టెంబర్ 15న ఓటర్ల సవరణల దరఖాస్తుల స్వీకరణ, సెప్టెంబర్ 16న రాష్ట్ర శాఖ ఆమోదానికి అప్పీళ్ల పంపకం పూర్తి చేసి, సెప్టెంబర్ 19న తుది ఓటర్ల జాబితాతో పాటు అధికారిక ఎన్నికల నోటిఫికేషన్‌ను ప్రచురిస్తారు. నామినేషన్ల స్వీకరణ ప్రక్రియ సెప్టెంబర్ 24న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 గంటల వరకు జరుగుతుంది. నామినేషన్ దాఖలు చేసే అభ్యర్థి రూ. 10,000/- నాన్-రిఫండబుల్ డిపాజిట్ చెల్లించాలని, ప్రతీ నామినేషన్‌ను ఇద్దరు అర్హులైన సభ్యులు ప్రతిపాదించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. అనంతరం సెప్టెంబర్ 25న నామినేషన్ల పరిశీలన, సెప్టెంబర్ 26న ఉదయం 10:00 నుండి మధ్యాహ్నం 01:00 వరకు నామినేషన్ల ఉపసంహరణ సమయం ఉంటుంది. అదే రోజు (సెప్టెంబర్ 26) మధ్యాహ్నం 3:00 గంటలకు పోటీలో ఉండే అభ్యర్థుల తుది జాబితాను అధికారికంగా వెల్లడిస్తారు. అవసరమైతే అక్టోబర్ 4న ఉదయం 08:00 నుండి మధ్యాహ్నం 03:00 గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు. అదే రోజు సాయంత్రం 04:00 గంటల నుండి ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలను ప్రకటిస్తారు. లెక్కింపు పూర్తయిన వెంటనే నూతన పాలకమండలి ప్రమాణ స్వీకారం, ఛైర్మన్, వైస్ ఛైర్మన్, ట్రెజరర్, స్టేట్ మేనేజింగ్ కమిటీ సభ్యుడి ఎంపిక ప్రక్రియను పూర్తి చేసి, అక్టోబర్ 5న సమగ్ర నివేదికను జిల్లా కలెక్టర్ , రాష్ట్ర శాఖకు సమర్పిస్తారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించిన సమాచారం, సందేహాలు లేదా పూర్తి వివరాల కొరకు కామారెడ్డి కలెక్టరేట్‌లోని రూమ్ నంబర్ 2 నందు నేరుగా సంప్రదించవచ్చని లేదా 9492555350 ఫోన్ నంబర్‌లో సంప్రదించాలని తెలిపారు.

## పర్యావరణ పరిరక్షణకు మట్టి వినాయకుల పూజ

-శ్రీనివాస జ్యూయల్లరి యజమని ఆర్యవైశ్య యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుమన్

మెదక్ జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 15,( తెలంగాణ పత్రిక )






పర్యావరణాన్ని కాపాడేందుకు ప్రతి ఒక్కరూ మట్టి వినాయక విగ్రహాలను పూజించాలని శ్రీనివాస జ్యూయల్లరి యజమని ఆర్యవైశ్య యువజన రాష్ట్ర ఉపాధ్యక్షుడు సుమన్ పిలుపుని చ్చారు. మెదక్ జిల్లా కేంద్రంలో శ్రీనివాస జ్యూయల్ల రి ఆధ్వర్యంలో మట్టి వినాయకుల ఉచిత పంపిణీ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాయకులు చకిలం శ్రీనివాస్ హాజర య్యారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ.. ప్లాస్టర్ ఆఫ్ పారిస్ తో తయారు చేసిన విగ్రహాల వల్ల చెరువులు, కుంటలు కలుషితమవుతున్నాయని, మట్టి విగ్రహాలను పూజించడం వల్ల జల కాలుష్యాన్ని నివారించవచ్చని అన్నారు. భక్తితో పాటు పర్యావరణ బాధ్యతను కూడా పాటించాలని కోరారు.

తెలంగాణ పత్రిక
TELANGANA PATRIKA TELUGU DAILY
తెలుగు దిన పత్రిక



## అన్నం పెట్టని కొడుకు పై చర్యలు తీసుకోవాలంటూ తల్లి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు



మాడుగులపల్లి//నల్గొండ//సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక):-

నల్లగొండ జిల్లా మాడుగులపల్లి మండలం నారాయణపురం గ్రామంలో తల్లికి అన్నం పెట్టకుండా పట్టించుకోని కొడుకుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ 85ఏళ్ల వృద్ధురాలు నెమలి రామనర్సమ్మ భర్త లెట్.గోపాల్ రెడ్డి తన పెద్ద కొడుకుపై జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్ ఐఏఎస్, ఎస్ పి శరత్ చంద్ర పవార్, ఐపీస్ లకు పిర్యాదు చేసింది. స్పందించిన అధికార యంత్రాంగం వృద్ధురాలికి అండగా నిలిచారు. మిర్యాలగూడ డి ఎస్ పి రవి స్పందించి. స్వయంగా నారాయణపురం వెళ్లి వృద్ధురాలు రామనర్సమ్మ కి నిత్యవసరాలైన 25 కేజీల బియ్యం, అరటి పండ్లు, ఆపిల్స్ అందించారు. వృద్ధురాలితో మాట్లాడి.. ఆమె సమస్యలను సావధానంగా విన్నారు. తన పెద్దకొడుకు లింగారెడ్డి, ఆయన భార్య యాదమ్మ లు. బంగారం, 30వేల రూపాయలు నగదు తీసుకొని. నా ఇంటినుంచి కొట్టి, బలవంతంగా ఇంటినుంచి బైటికి వెళ్లగొట్టారని.. డీస్పీ రవి ముందు వాపోయింది. స్పందించిన డీఎస్పి వృద్ధురాలు రామనర్సమ్మ పెద్ద కొడుకు నెమలి లింగారెడ్డి, రెండో కొడుకు యాదగిరి రెడ్డి లను పిలిపించి మాట్లాడమని. మాడుగులపల్లి ఎస్.ఐ,సురేష్ యాదవ్ ను ఆదేశించారు. ఇక.. జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్ ఐఏఎస్ ఆదేశాలతో.. జిల్లా వికలాంగుల, వయోవృద్ధుల శాఖ అధికారి నాగిరెడ్డి సైతం వృద్ధురాలు రామనర్సమ్మ తో మాట్లాడారు. ఇద్దరు కొడుకులైన లింగారెడ్డి, యాదగిరిరెడ్డి లను పిలిపించి మాట్లాడుతామని. స్పందించకుంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని అన్నారు.ు

## శంషాబాద్ లో ఘోర రోడ్డు ప్రమాదం

రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక.

బైక్ ను డీసీఎం ఢీ కొనడంతో బైక్ పై వెనకాల కూర్చున్న మహిళ క్రింద పడి తీవ్ర గాయాల పాలై అక్కడికక్కడే మృతి చెందింది ఈ సంఘటన శంషాబాద్ ఆర్ జి ఐ ఏ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నాగర్ కర్నూల్ కోరుకొండ గ్రామానికి చెందిన శ్యామ్ తన భార్య సోనీ 11 ఏళ్ల కుమార్తె శాన్వితో కలిసి బైక్ పై హైదరాబాద్ వెళుతుండగా శంషాబాద్ సిద్ధాంతి వద్ద బైకును డీసీఎం ఢీకొనడంతో బైక్ పై నుండి సోనీ కింద పడింది తన పైనుంచి డీసీఎం వెళ్ళింది. తీవ్ర గాయాల పాలైన సోనీ అక్కడికక్కడే మృతి చెందింది. నిర్లక్ష్యంగా డీసీఎం నడిపిన వ్యక్తిని పోలీసులు అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తును చేపట్టారు.

## ముగిసిన మండల స్థాయి పాఠశాల క్రీడా ఎంపికలు

తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 కరీంనగర్ జిల్లా



శంకరపట్నం మండల స్థాయి పాఠశాల క్రీడా ఎంపికలు మంగళవారం కేశవపట్నం జెడ్పీహెచ్ఎస్‌లో ముగిశాయి. అండర్-14, అండర్-17 బాలికల విభాగాల్లో కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, అథ్లెటిక్స్‌లో ఎంపికలు నిర్వహించారు. జిల్లాస్థాయికి ఎంపికైన క్రీడాకారులు ఈ నెల 16 నుంచి 19 వరకు కరీంనగర్‌లోని డాక్టర్ బీఆర్ అంబేద్కర్ స్టేడియంలో జరిగే పోటీల్లో పాల్గొంటారని మండల క్రీడల కార్యదర్శి ఆడెపు శ్రీనివాస్ తెలిపారు. కార్యక్రమంలో వ్యాయామ ఉపాధ్యాయులు భక్తురాజ్ కుమార్, వాసుదేవ్, అంజలి, జగబ్బీర్ సింగ్ పాల్గొన్నారు.

## గణపతి ఏకదంతుడు ఎలా అయ్యాడు

-కవి, లెక్చరర్ ఉమాశేషారావు వైద్య

కామారెడ్డి ,సెప్టెంబర్ 15, (తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)

మహాభారతాన్ని వ్యాసుడు చెబుతుండగా, వ్రాయడానికి తనకు ఒక లేఖకుడు కావాలని భావించిన వ్యాసుడు బ్రహ్మదేవుని గురించి తపస్సు చేశాడు. మహాభారత గ్రంథాన్ని వ్రాయగల సమర్థుడు సిద్ధిబుద్ధి ప్రదాతయైన గణపతి ఒక్కడే నని, గణపతిని శరణువేడమని చెప్పారు బ్రహ్మ వ్యాసుడు గణపతిని గురించి తపస్సు చేసి, గణపతిని ప్రసన్నం చేసుకుని విషయం చెప్పారు. ఊరికే రాస్తే అందులో గొప్పతనం ఏముంటుంది అందుకోసమే గణపతి నేను వేగంగా భారతం వ్రాసే సమయంలో నా కలం ఎక్కడా ఆగకూడదు. నేను ఎక్కడా ఆగకుండా రాస్తాను, నీవు ఆగకుండా చెప్పాలి, మధ్యలో ఎక్కడైనా నీవు చెప్పడం ఆపేస్తే, ఇక నేను వ్రాయను' అంటూ నియమం విధించాడు. సరేనన్న వ్యాసుడు, 'నేను వాక్యాన్ని నీవు సంపూర్తిగా అర్థం చేసుకున్న తరువాతనే వ్రాయాలి' అంటూ మరొక నియమం విధించాడు. ఇద్దరూ కలిసి బద్రీనాథ్ ప్రాంతంలో కూర్చున్నారు. మహాభారతం పంచమ వేదంతో మధ్గవద్గీత కూడా మహాభారతంలోనే ఉంటుంది. భారతంలో లేని దేదీ లోకంలో ఉండదు. అటువంటి భారతాన్ని మామూలుఘంటంతో వ్రాయడం గణపతికి నచ్చలేదు. గొప్పపనులు జరగాలంటే త్యాగాలు చేయాలని లోకానికి సందేశం ఇవ్వాలనుకున్నాడు వినాయకుడు. ఏనుగుకు అందాన్ని పెంచేవి దంతాలు అందం పోతేపోయిందని, లోకానికి గొప్పసందేశం ఒకటి అందించాలని, నిరామయుడైన గణపతి తన దంతాన్ని విరిచి, ఘంటంగా ఉపయోగించాడు. ఆ విధంగా గణపతి ఏకదంతుడు అయ్యాడని ఒక కథ. దించిన తల ఎత్తకుండా, ఘంటం ఆపకుండా, ప్రతి పదాన్ని అర్థం చేసుకుంటూ, ప్రతి అక్షరాన్ని మననం చేసుకుంటూ మహాభారతాన్ని పూర్తి చేసిన గణపతి, మనకు కూడా అంత బుద్ధిని ప్రసాదించాలని, సూక్ష్మగ్రాహిత్వాన్ని ప్రసాదించాలని కోరుకుందాం.

## తాడువాయి గోవిందరావుపేట ప్రైమరీ హెల్త్ సెంటర్ లను ఆకస్మిక తనిఖీ చేసిన ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి

తెలంగాణ పత్రిక ములుగు జిల్లా ప్రతినిది సెప్టెంబర్ 15:.

హాస్పిటల్ లో ఉన్న రోగులతో మాట్లాడి అక్కడ అందించే వైద్య సదుపాయాల గురించి తెలుసుకున్నారు వైద్య సిబ్బందికి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. రోగులకు అందించాల్సిన వైద్య సదుపాయాల గురించి అక్కడ ఉన్న వైద్య సిబ్బంది డాక్టర్ జు. ప్రశాంత్ మీా తాడ్వాయి మరియు డాక్టర్ అనూష మీా గోవిందరావుపేట తో మాట్లాడి తెలుసుకున్నారు. మరియు డాక్టర్లు అందుబాటు లో



ఉండాలని తెలియజేశారు , స్టాక్ వివరాల రిజిస్టర్లు తనిఖీ చేశారు. గ్రామపంచాయతీ సిబ్బంది సహకారంతో గ్రామాలలో మలేరియా వ్యాధి



రాకుండా ఉండడానికి దోమల మందు పిచ్చికారు మరియు బ్లీచింగ్ చల్లించి, పరిసరాలు శుభ్రత ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు

## నేడు గూడూరు లో సాయుధ పోరాట వారోత్సవాలు

-హాజరుకానున్న ఏఐకేఎస్ జాతీయ నాయకులు ఓ విజ్జు కృష్ణన్, జూలకంటి

మిర్యాలగూడ ప్రతినిధి//సెప్టెంబర్ 15:(తెలంగాణ పత్రిక):-

భూమి కోసం భుక్తి కోసం మానవాళి విముక్తి కోసం సాగిన నాటి తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాలు భాగంగా బుధవారం రోజున మిర్యాలగూడ మండలం గూడూరు గ్రామంలో జరగనున్నాయని అట్టి కార్యక్రమంలో ఆల్ ఇండియా కిసాన్ సభ కార్యదర్శి విజ్జు కృష్ణన్ వారితో పాటు రైతు సంఘం జాతీయ నాయకులు జూలకంటి రంగారెడ్డి హాజరవుతున్నట్టు రైతు సంఘం జిల్లా కార్యదర్శి వీరేపల్లి వెంకటేశ్వర్లు, సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికారి మల్లేష్, సంయుక్త ప్రకటనలో



తెలిపారు. వీరితో పాటు వ్యవసాయ కార్మిక సంఘం జాతీయ నాయకులు బి వెంకట్ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు పోతినేని సుదర్శన్ సాగర్ జిల్లా అధ్యక్షులు ముదిరెడ్డి సుధాకర్ రెడ్డి లు హాజరవుతున్నట్టు వారు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సాయుధ పోరాట వారోత్సవాల సందర్భంగా గూడూరు గ్రామంలో అమరవీరుల స్థూపం దగ్గర జరిగే కార్యక్రమంలో పాల్గొంటారని తెలిపారు. నాటి సాయుధ పోరాటంలో గూడూరు గ్రామానికి చరిత్ర ఉందని ఆ పోరాటంలో పాల్గొన్న నాయకులు వారి వారసులు సిపిఎం పార్టీలో కొనసాగుతున్నారని తెలిపారు. కావున ఇట్టి కార్యక్రమానికి నియోజకవర్గంలో ఉన్నటువంటి పార్టీ సభ్యులు, ప్రజా సంఘాల బాధ్యులు, రైతు సంఘం నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్నటువంటి మండల కమిటీ సభ్యులు అందరూ కూడా పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయగలరని కోరినారు. వీరితో పాటుగా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్ పట్టణ కార్యదర్శి మల్లు గౌతమ్ రెడ్డి పాల్గొన్నారు.

## లేబర్ సెల్ కన్వీనర్ గా నాయికోటి శ్యామయ్యనియామకం

టేక్మాల్ తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15

భారతీయ జనతా పార్టీ లేబర్ సెల్, మెదక్ జిల్లా కన్వీనర్ గా టేక్మాల్ మండలం కాద్లూర్ గ్రామానికి చెందిన నాయికోటి శ్యామయ్య ను ఎంపిక చేశారు సమగ్ర సేవిక్, మెదక్ ఎంపి రఘునందన్ రావు , మెదక్ జిల్లా అధ్యక్షులు వి. రామ మహేష్ గౌడ్ గారి సూచన మేరకు, బీజేపీ లేబర్ సెల్ రాష్ట్ర కన్వీనర్ ఆందె శ్రీనివాస్ గారి ఆధ్వర్యంలో మంగళవారం మధ్యాహ్నం నియామక పత్రాన్ని నాయికోటి శ్యామయ్యకు అందజేశారు.

**"పదవి అనేది అధికారం కాదు, అది ఒక బాధ్యత"**
**– అటల్ బిహారీ వాజ్ పేయి**

కార్మికుడి చెమట చుక్కలోనే దేశ భవిష్యత్తు ఉంది. కార్మిక వర్గం లేనిదే ఏ వ్యవస్థా నడవదు. అలాంటి కార్మిక సోదరులకు అండగా నిలబడేందుకు శ్యామయ్య గారికి వచ్చిన ఈ అవకాశం చాలా గొప్పది. అని అన్నారు నాయికోటి శ్యామయ్య నాయకత్వంలో పార్టీ సిద్ధాంతాలను కార్మిక లోకంలోకి బలంగా తీసుకెళ్తారని, నిస్వార్థంగా, క్రమశిక్షణతో పనిచేసి లేబర్ సెల్ ను మరింత బలోపేతం చేస్తారని, సంఘటిత, అసంఘటిత కార్మికుల హక్కుల కోసం, వారి సంక్షేమం కోసం అహర్నిశలు పోరాడతారని ఆశిస్తున్నాము. అని తెలిపారు

**మనం చేసే పని చిన్నదైనా, చేసే విధానం గొప్పగా ఉండాలి"**

భారతీయ జనతా పార్టీ నాయకులు, ప్రజా ప్రతినిధులు, పదాధికారులు మరియు కార్యకర్తల ందరూ శ్యామయ్య గారికి పూర్తి సహకారం అందించాలని కోరారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయి వరకు పార్టీ బలోపేతానికి శ్యామయ్య ఎంతగానో కృషి చేశారని పలువురు నాయకులు కొనియాడారు. శ్యామయ్యను జిల్లా కన్వీనర్ గా నియమించడం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హర్షం వ్యక్తం చేశారు. శ్యామయ్య మాట్లాడుతూ నా శ్రమను గుర్తించి భారతీయ జనతా పార్టీ పెద్దలు నన్ను మెదక్ జిల్లా లేబర్ సెల్ జిల్లా కన్వీనర్ గా నియమించిన పార్టీ





పెద్దలకు అభినందనలు తెలిపారు

## గిరిజనుల ఆత్మగౌరవాన్ని పెంచింది కేసీఆరే: సర్పంచ్ బానోత్ మహేందర్ నాయక్

-ఈ నెల 17న కేసీఆర్ కి క్షీరాభిషేకం

పాలకుర్తి,సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):

తెలంగాణ గిరిజన సమాజానికి ఆత్మగౌరవం, స్వయం పాలన, రాజకీయ ప్రాతినిధ్యం, అభివృద్ధికి బలమైన పునాది వేసిన మాజీ ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపేందుకు ఈ నెల 17న రాష్ట్రంలోని ప్రతి తండాలో కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకాలు నిర్వహించాలని వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు నిర్ణయించడం జరిగింది.పాలకుర్తి నియోజక వర్గ స్థాయి పరిధిలోని గిరిజన ముఖ్య నాయకుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగిం



చిన. తెలంగాణ రాష్ట్ర తొలి గిరిజన కార్పొరేషన్ మాజీ చైర్మన్ ధరావత్ అభిమాన్ గాంధీ నాయక్ . ఈ సందర్భంగా మాట్లాడుతూ గిరిజనుల రిజర్వేషన్లను 6 శాతం నుంచి 10 శాతానికి పెంచిన కేసీఆర్ నిర్ణయం గిరిజన యువతకు విద్య, ఉద్యోగ రంగాల్లో మరిన్ని అవకాశాలకు మార్గం సుగమం చేసింది. "మా తండాలో మా రాజ్యం" అనే గిరిజనుల చిరకాల ఆకాంక్షను సాకారం చేస్తూ 3,146 తండాలు, గూడాలను ప్రత్యేకగ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేయడం ద్వారా గిరిజనులకు స్వయం పాలనలో భాగస్వామ్యం కల్పించారు. నేడు అనేక మంది గిరిజనులు సర్పంచులు, వార్డు సభ్యులు, ఇతర ప్రజాప్రతినిధులుగా రాజకీయ రంగంలో రాణిస్తున్నా రంటే అందుకు కేసీఆర్ తీసుకున్న ఈ చారిత్రాత్మక నిర్ణయమే ప్రధాన కారణం ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని వివిధ తండాల నుండి గిరిజన నాయకులు పాల్గొన్నారు.

## తుక్కుగూడలో 21 మంది నిరుద్యోగ యువతకు ఉద్యోగాలు

-ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో.. సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో ఉద్యోగ నియామకాలు

తెలంగాణ పత్రిక (కల్వకుర్తి ప్రతినిధి) । సెప్టెంబర్ 15



నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో, సుంకిరెడ్డి రాఘవేందర్ రెడ్డి సహకారంతో తుక్కుగూడలో ఉద్యోగ నియామక ప్రక్రియ నిర్వహించారు. ఈ నెల 10వ తేదీన తుక్కుగూడలోని ప్రముఖ ఎలక్ట్రానిక్ కంపెనీలో ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా, కల్వకుర్తి నియోజకవర్గంలోని వివిధ మండలాల నుంచి అర్హత కలిగిన నిరుద్యోగ యువత పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. ఇంటర్వ్యూలకు ఆమనగల్ మండలం నుంచి 10 మంది, వెల్దండ మండలం నుంచి 7 మంది, కల్వకుర్తి మండలం నుంచి 4 మంది అభ్యర్థులు హాజరయ్యారు. అనంతరం ఈ నెల 12వ తేదీన నిర్వహించిన ఎంపిక ప్రక్రియలో మొత్తం 21 మంది యువత ఉద్యోగాలకు ఎంపికయ్యారు.ఉద్యోగాలు సాధించిన యువతకు ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు హార్దిక శుభాకాంక్షలు, అభినందనలు తెలిపారు. ఉద్యోగాల ద్వారా ఎంపికైన యువత కుటుంబాల్లో ఆర్థిక భరోసా పెరగాలని, లభించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విధుల్లో ప్రతిభ కనబరిచి భవిష్యత్తులో మరిన్ని ఉన్నత స్థాయి పదోన్నతులు పొందాలని ఆకాంక్షించారు.అదేవిధంగా కల్వకుర్తి నియోజకవంలో ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న అర్హత కలిగిన నిరుద్యోగ యువతకు మరిన్ని ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ఐక్యత ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి కొనసాగుతుందని తెలిపారు.ఉద్యోగ అవకాశాల కోసం అర్హత, ఆసక్తి ఉన్న యువత 9848244119 నంబర్‌ను సంప్రదించాలని ఐక్యత ఫౌండేషన్ ప్రతినిధులు సూచించారు.

# పాలపై ప్రశ్నిస్తే కులం పేరుతో దూషణలు

-పాల కేంద్రం వద్ద వివాదం
-క్షమాపణ చెప్పాలని స్వర్ణకార సంఘం డిమాండ్
-చర్యలు తీసుకోకపోతే నిరాహార దీక్షకు దిగుతామని హెచ్చరిక

జగిత్యాల, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):



పాల నాణ్యతపై ప్రశ్నించిన వినియోగదారుడిని కులం పేరుతో దూషించడం ఎంత వరకు సమంజసమనీ జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మూగల మారుతి ఆవేదన వ్యక్తం చేశారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని స్వర్ణకార సంఘ భవనంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేసి ఇట్టి విషయమై చర్చించుకున్నట్లు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు మూగల మారుతి మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని నటరాజ్ చౌరస్తాలో చైతన్య డైరీ ఫామ్ గల పాల కేంద్రంలో దురుశెట్టి లక్ష్మణ్ అనే వ్యక్తి పాల ప్యాకెట్ కొనుగోలు చేసి ఇంటి వద్దకెళ్లి వేడి చేయగా పాలు గడ్డకట్టి ఫెవికాల్‌లా మారాయని షాప్ యజమాని ప్రశ్నించినట్లు తెలిపారు. ఈ క్రమంలో ఫోన్‌లో షాప్ యజమాని దుర్భాషలాడటంతో పాటు కులం పేరుతో లక్ష్మణ్ ను దూషించినట్లు పేర్కొన్నారు. అనంతరం బాధితుడు లక్ష్మణ్ మాట్లాడుతూ తనతో పాటు ఇతర కులాలకు చెందిన వ్యక్తులు జర్నలిస్టులను సైతం ఇష్టారీతిన దూషిస్తూ మాట్లాడారని లక్ష్మణ్ ఆరోపించారు. ఈ ఘటనపై స్వర్ణకార సంఘం నాయకులు తీవ్రంగా స్పందించారు. బీసీ వర్గానికి చెందిన వ్యక్తిని కులం పేరుతో అవమానించడం సరికాదని తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న వ్యక్తి స్వర్ణకార సంఘం భవనం వద్దకు వచ్చి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని సంఘం నాయకులు డిమాండ్ చేశారు. కులం పేరుతో దూషించినట్లు వచ్చిన ఆరోపణలపై పోలీసులు సమగ్రంగా విచారణ జరిపి వాస్తవాలు తేల్చి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. న్యాయం జరగకపోతే నిరాహార దీక్ష చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా స్వర్ణకారుల ఐక్యతను చాటుతామని సంఘం నాయకులు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు మూగల మారుతి ఉపాధ్యక్షుడు తొగిటి లక్ష్మీనారాయణ జగిత్యాల పట్టణ స్వర్ణకార సంఘం అధ్యక్షుడు గన్నేరువరం బుచ్చయ్య పట్టణ కార్యదర్శి సింహరాజు శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించాలి

-జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర

కామారెడ్డి ,సెప్టెంబర్ 15 ,(తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి)





కామారెడ్డి జిల్లాలో మీ గ్రామాల లో ప్రశాంత వాతావరణంలో గణేష్ ఉత్సవాలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర సూచించారు. మండపాల వద్ద 24 గంటలూ నిరంతరం గస్తీ -- అప్రమత్తంగా ఉండాలి డీజేల వినియోగంపై పూర్తి నిషేధం -- ఇప్పటికే జిల్లాలో 3 కేసులు నమోదు సోషల్ మీడియాలో వదంతులు, రెచ్చగొట్టే పోస్టులపై ప్రత్యేక నిఘా కామారెడ్డి జిల్లాలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు నిమజ్జన కార్యక్రమాలను ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పూర్తిగా ప్రశాంత వాతావరణంలో, భక్తిశ్రద్ధలతో నిర్వహించాలని జిల్లా ఎస్పీ ఎం.రాజేష్ చంద్ర, ఐపీఎస్ స్పష్టం చేశారు. మంగళవారం జిల్లా పోలీస్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పోలీస్ అధికారులతో నెలవారీ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, పెండింగ్ కేసులు, ఈ-సాక్ష్యా అమలుతో పాటు గణేష్ ఉత్సవాల భద్రతా ఏర్పాట్లపై ఆయన దిశానిర్దేశం చేశారు. నిమజ్జనాలకు ముందస్తు ఏర్పాట్లు ఉత్సవాలు ప్రారంభమై రెండో రోజు కావడంతో, రేపటి నుండి కొన్ని ప్రాంతాల్లో విగ్రహాల నిమజ్జనాలు ప్రారంభమయ్యే అవకాశం ఉందని ఎస్పీ తెలిపారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలోని నిమజ్జన ప్రాంతాలను ముందుగానే గుర్తించి, తగిన బందోబస్తు, ట్రాఫిక్ మళ్లింపు చర్యలు చేపట్టాలని ఎస్‌హెచ్‌ఓలను ఆదేశించారు. ప్రతి గణేష్ మండపాన్ని పోలీస్ సిబ్బంది రోజువారీగా సందర్శించి, పగలు-రాత్రి తేడా లేకుండా 24 గంటల పాటు నిరంతరం గస్తీ నిర్వహించాలని ఆదేశించారు. డీజేలకు ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదు సుప్రీంకోర్టు మార్గదర్శకాల ప్రకారం గణేష్ ఉత్సవాల్లో డీజేల వినియోగానికి ఎట్టి పరిస్థితుల్లోనూ అనుమతి లేదని ఎస్పీ తేల్చిచెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి డీజే లు పెడితే సీజ్ చేస్తామని హెచ్చరించారు.

# డిజిటల్ రేషన్ కార్డుల పంపిణి చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్



రాజేంద్రనగర్ ప్రతినిధి సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక.

రాజేంద్రనగర్ లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం నాడు డిజిటల్ (స్మార్ట్) రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ పాల్గొని లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను తన పంపిణీ చేశారు.రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా ఉన్న సుమారు 1,23,000 (లక్షా ఇరవై మూడు వేల) పాత రేషన్ కార్డులను ప్రభుత్వం అత్యాధునిక డిజిటల్ (స్మార్ట్) కార్డులుగా మార్చి లబ్ధిదారులకు అందిస్తోందని తెలిపారు. రాష్ట్రంలో నూతనంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత, రేషన్ కార్డులు లేని అర్హులైన పేదల కోసం కొత్తగా దరఖాస్తు చేసుకునే అవకాశం కల్పించింది. దీని ద్వారా నియోజకవర్గంలో కొత్తగా నమోదైన సుమారు 60 వేల మందికి రేషన్ కార్డు నమోదుకు అవకాశం వచ్చిందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మాట్లాడుతూ.. అర్హులైన ప్రతి నిరుపేద కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు, రేషన్ సరుకులు మరింత పారదర్శకంగా అందాలనే ఉద్దేశ్యంతో ఈ స్మార్ట్ కార్డుల జారీ చేపట్టినట్లు తెలిపారు. కొత్తగా 60 వేల మందికి రేషన్ కార్డులో మెంబర్స్ గా రావడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు.దఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ తహసిల్దార్ రాములు, పౌరసరఫరాల శాఖ అధికారి పుల్లయ్య, గండిపేట్ శంషాబాద్ రెవెన్యూ అధికారులు, లబ్ధిదారులు స్థానిక నాయకులు, కార్యకర్తలు లబ్ధిదారులు పాల్గొన్నారు.

# చరిత్రను వక్రీకరించే కట్టుకథలు - మాయ మాటలు ఇంకెన్నాళ్లు

- మల్లెల రామనాథం, తెలంగాణ జన సమితి రాష్ట్ర కార్యదర్శి

కొత్తగూడెం సెప్టెంబర్ 15 తెలంగాణ పత్రిక

ఆ పేరు విన్నంతనే ఆకాశం అరుణపతాకమై రెపరెపలాడుతుంది. భూమి పిడికిలై మొలకెత్తుతుంది. గాలి అమరుల త్యాగాల రాగమై మోగుతుంది. చరిత్ర ఎరుపెక్కుతుంది. అదే తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం. జనాన్ని జెండాలుగా ఎగరేసి దొరల గడీలను గడగడలాడించిన కమ్యూనిస్టుల వీరగాథ. నాలుగువేల ప్రాణాలను ధారబోసి, పదిలక్షల ఎకరాలను ప్రజలకు పంచి, మూడువేల గ్రామాలను విముక్తి చేసి గ్రామ స్వరాజ్యాల్ని స్థాపించిన ఆ నెత్తుటి గాథకు నేటికి 77 ఏళ్లు.

ఆ మహోజ్వల వారసత్వాన్ని కొనసాగిస్తూ కమ్యూనిస్టులు వార్షికోత్సవాలు జరుపుతుండగా, మిగతా రాజకీయ పక్షాలూ తమ తమ అవకాశవాద కార్యక్రమాలతో హడావిడికి సిద్ధమవుతున్నాయి.

### సెప్టెంబర్ 17 అంటే ఏమిటి?

జాతికి గర్వకారణమైన ఆ పోరాట ఖ్యాతిని ఎవరు స్మరించినా తప్పులేదు. కానీ దానికి వక్రభాష్యాలు చెబుతూ విశాల ప్రజామోదమున్న ఈ చారిత్రక సందర్భాన్ని తమ రాజకీయ ప్రయోజనాలకు వాడుకోవడమే ఆక్షేపణీయం.సెప్టెంబర్ 17 వచ్చిందంటే వీరు చేసే హడావిడి అంతా ఇంతా కాదు. ఇంతకీ ఏమిటీ సెప్టెంబర్ 17 ప్రత్యేకత? అది యూనియన్ సైన్యాల ముందు నిజాం తలవంచిన రోజు. అంతే తప్ప ఆనాటి పోరాటానికి అది ప్రారంభమూ కాదు, ముగింపూ కాదు.కానీ చరిత్రకు సైతం వక్రీకరణలు చేస్తున్న ప్రబుద్ధుల కాలం కదా! ఇది "విమోచన దినం" అనే పేరుతో ఓ "పరివారం" నిత్యం విభజన, విద్వేష రాజకీయాలకు పూనుకుంటున్నది. "పెట్టుబడులకు కట్టుకథలకు పుట్టిన విష పుత్రికలు మన దినపత్రికలు" అని మహాకవి శ్రీశ్రీ చెప్పినట్లుగా మీడియాను ఉపయోగించుకుని ఆ పోరాటంలో పైసా వంతు పాత్ర లేని బీజేపీ, ఆర్ఎస్ఎస్ లు ప్రతియేటా విషం చిమ్ముతూనే ఉన్నాయి. కుల మతాలకతీతంగా యావత్ తెలంగాణ ప్రజలు లిఖించిన ఆ త్యాగాల చరిత్రకు వీరు మతం రంగు పులుముతున్నారు. ఇది హిందూ ప్రజలకూ ముస్లిం రాజుకూ మధ్య యుద్ధంగా చిత్రిస్తూ "ముస్లింల పాలన కింద ఉన్న హిందూ ప్రజలకు 1948 సెప్టెంబర్ 17న భారత ప్రభుత్వం విమోచన కలిగించింది" అన్న అశాస్త్రీయ వాదనను ముందుకు తెస్తున్నారు.



### వాస్తవం ఏమిటి?

పాలకుడు ముస్లిం కావొచ్చు, పాలకుల మతం ఇస్లాం కావొచ్చు. రాజు పరమ నిరంకుశుడనడంలోనూ సందేహం లేదు. కానీ ఆ రాజు ఆధారపడి పాలన సాగించింది హిందూ భూస్వాములు, దేశ్‌ముఖ్‌లు, జాగీర్దార్ల మీదేనన్నది కూడా అంతే నిజం. ప్రజలు ప్రత్యక్షంగా దోపిడీకి, విపరీతమైన పీడనకు గురయింది ఈ దొరల, భూస్వాముల చేతుల్లోనే. వీరికి అండ నిజాం రాజు. చివరికి అత్యంత క్రూరులూ మతోన్మాదులైన రజాకార్ మూకలన్నిటికీ ఈ హిందూ దొరల గడీలలోనే విడిది. రజాకార్ల సైన్యాధ్యక్షుడు కాసీం రజ్వీ ముస్లిం అయితే, ఉపాధ్యక్షుడైన విసునూర్ దేశ్‌ముఖ్ రాపాక రామచంద్రారెడ్డి ఎవరు? హిందువు కాదా? అతని దాష్టీకానికి బలైన బందగీ ఎవరు? ముస్లిం కాదా? పనికి వెళ్లిన పసిబిడ్డల తల్లుల్ని మోదుగు డొప్పల్లో పాలు పిండించి పరీక్షించిన వారు, మహిళల బట్టలు ఊడదీయించి బహిరంగంగా బతుకమ్మలు ఆడించిన దొరలు, భూస్వాములు ఎవరు? మన హిందువులు కాదా? వీరి అమానుషాలను ఎండగట్టిన షోయబుల్లాఖాన్ ఎవరు? వీరి దురాగతాలను ప్రతిఘటించిన మఖ్దూం మొహియుద్దీన్ ఎవరు? వీరికి మత విద్వేషం ఉంటే వీరు ముస్లింలు అయ్యుండి కూడా ముస్లిం రాజు పైననే ఎందుకు తిరుగుబాటు చేశారు భూసంస్కరణలను జాతీయ ఎజెండాగా మార్చడమే కాదు, వాటి ఆచరణకు మార్గదర్శిగా నిలిచిన ప్రజాయుద్ధమది. దీన్ని ముస్లింలకు-హిందువులకు మధ్య వైషమ్యంగా ప్రచారం చేయబూనడం కేవలం ఓ కట్టుకథ.

### అది విమోచనమే అయితే..?

వీరంటున్నట్టు 1948 సెప్టెంబర్ 17న జరిగింది విమోచనే అయితే, 1950 జనవరి 26 దాకా హైదరాబాద్ రాజ్యపాలన నిజాంరాజు మీర్ ఉస్మాన్ అలీఖాన్ పేరు మీదనే ఎందుకు సాగినట్టు? ఆ తర్వాత 1956 దాకా ఆయన రాజ్ ప్రముఖ్ (గవర్నర్)గా ఎలా కొనసాగినట్టు? అదే నిజమైతే ఆ తర్వాత కూడా ప్రజలు సాయుధ పోరాటం ఎందుకు కొనసాగించినట్టు? 1951 దాకా పటేల్ సేనలు తెలంగాణను ఎందుకు వీడలేదు? ఎందుకంటే అవి వచ్చింది నిజాం రాజు కోసం కాదు, కమ్యూనిస్టుల కోసం, పోరాడుతున్న ప్రజల కోసం గనుక. నాటి "ఆపరేషన్ పోలో" అసలు లక్ష్యం కమ్యూనిస్టులే గనుక. వాస్తవానికి కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాగిన తెలంగాణ సాయుధ పోరాటం దెబ్బకు నిజాం తలవంచక తప్పదని తేలిపోయాకే భారత యూనియన్ సైన్యాలు రంగప్రవేశం చేశాయి. ఎందుకంటే ఇక్కడ ప్రజలు గెలిస్తే తెలంగాణ కమ్యూనిస్టుల చేతిలోకి వెళుతుందనే భయం కాంగ్రెస్ వారిది. నిజం చెప్పాలంటే ఇది యూనియన్ సైన్యాలు తెలంగాణ ప్రజల నుండి నిజాం రాజుకు కల్పించిన విమోచన. కమ్యూనిస్టు ఉద్యమ ప్రకంపనలు హస్తినదాకా చేరకుండా నెహ్రూ ప్రభుత్వం తనకు తాను కల్పించుకున్న విమోచన. నేడు ఆకలి, అసమానత, అణచివేతలతో ప్రజా జీవితం సంక్షోభంలోకి జారిపోతున్న తరుణమిది. మత విద్వేషాలు మనుషుల మధ్య సంబంధాలను సంక్లిష్టం చేస్తున్నాయి. మతం అధికార శక్తిగా కొలువుదీరి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నిర్వీర్యం చేస్తున్న పరిణామం ఇది. ఈ నేపథ్యంలో ప్రజల చరిత్రపై, ఉద్యమాలపై విమర్శలు, దాడులు రోజురోజుకూ ఉధృతమవుతున్నాయి. మనిషిని మనిషిగా గుర్తించిన భారత రాజ్యాంగమే ప్రమాదంలో పడింది. ప్రజలు అప్రమత్తంగా ఉండి రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవాలి. జీవితాల్లో అభద్రత, విద్వేషాలు నింపుతూ మనిషిని మనిషి నుండి వేరు చేస్తున్న శక్తులను ఎదుర్కోవడం నేటి మన కర్తవ్యం. ఆ కర్తవ్యానికి దారి చూపే దీపస్తంభం వీరతెలంగాణ సాయుధ పోరాటం. చరిత్ర తెలియని వారు చరిత్ర నిర్మించలేరు కాబట్టి చరిత్రను తెలుసుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరూ గుర్తించాలి.

# ప్రజా సేవకునికి జాతీయ సేవారత్న పురస్కారం



రామవరం, సెప్టెంబర్ 15 (తెలంగాణ పత్రిక):

ఇన్ ఫాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ వారి 15వ వార్షికోత్సవ సభ బెంగళూరులో ఘనంగా నిర్వహించారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న వంద మంది స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులను ఈ సభకు ఆహ్వానించగా, ప్రత్యేక ఆహ్వానితునిగా రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షులు మహమ్మద్ ముస్తఫా హాజరయ్యారు. ఈ సభలో మహమ్మద్ ముస్తఫా మాట్లాడుతూ.. జాతీయ భావంతో కూడుకుని మనిషి జీవన విధానం ఉండాలని, మనిషిని మనిషిగా గౌరవించే సమాజ నిర్మాణానికి నేటి యువత ముందుకు రావాలని పిలుపునిచ్చారు. తన ఊరిలో తాను నిర్వహించిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలకు గాను ఈ పురస్కారం అందుకోవడం ఆనందంగా ఉందని, ఈ పురస్కారం తనది కాదు, తన గ్రామ ప్రజలదని ఆయన తెలిపారు. రాబోయే రోజుల్లో మరిన్ని ప్రజా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టడానికి ఈ పురస్కారం ప్రోత్సాహాన్నిస్తుందని అన్నారు. తన సేవలను గుర్తించి పురస్కారానికి ఎంపిక చేసిన సంస్థ ఫౌండర్ అండ్ ప్రెసిడెంట్ ఎస్. శివరాజు గారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ పురస్కారాన్ని ఐఆర్ఎస్ కస్టమ్స్ అధికారి డాక్టర్ జల్లి విద్యాధర్, ధర్మవరపు నరేందర్ రెడ్డి, సంస్థ అధ్యక్షులు సోమల శివరాజు గార్ల చేతుల మీదుగా అందుకోవడం జరిగింది

తెలంగాణ పత్రిక
GENERAL NEWS

## విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి

**-ప్రభుత్వ కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జెండా ఆవిష్కరించాలి**

**-ఎంఆర్ఓకు వినతిపత్రం అందజేసిన బీజేపీ నాయకులు**



**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15,సూర్యాపేట :**

తెలంగాణ విమోచన దినోత్సవాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు మంగళవారం అసిస్టెంట్ తహశీల్దార్ లచ్చు నాయక్‌కు వినతిపత్రం అందజేశారు. బీజేపీ రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మాజీ ఎమ్మెల్యే సంకినేని వెంకటేశ్వరరావు ఆదేశాలతో మండల పార్టీ అధ్యక్షుడు అలుగుబెల్లి సైదిరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సైదిరెడ్డి మాట్లాడుతూ.. దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్ర్యం వచ్చినా తెలంగాణ ప్రాంతం నిజాం, రజాకార్ల నిరంకుశ పాలన నుంచి 1948 సెప్టెంబరు 17న విముక్తి పొందిందన్నారు. ఈ చారిత్రక ఘట్టాన్ని గుర్తు చేసుకుంటూ సెప్టెంబరు 17ను తెలంగాణ విమోచన దినోత్సవంగా రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని కోరారు.మండలంలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాలు, పాఠశాలలు, కళాశాలల్లో సెప్టెంబరు 17న ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించి జాతీయ జెండాను ఆవిష్కరించాలని విజ్ఞప్తి చేశారు. విమోచన పోరాటంలో ప్రాణత్యాగం చేసిన అమరవీరుల త్యాగాలను స్మరించు కోవాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. విమోచన దినోత్సవ నిర్వహణ విషయంలో ఓటు బ్యాంకు రాజకీయాలకు తావివ్వకూడదని సైదిరెడ్డి అన్నారు. రాజకీయాలకు అతీతంగా చారిత్రక వాస్తవాలను గౌరవిస్తూ కార్యక్రమాన్ని అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షుడు తండ అంజయ్యగౌడ్, గిరిజన మోర్చా మండల అధ్యక్షుడు హుస్సేన్ నాయక్, మండల నాయకులు రాచకొండ వాసు, ఎల్గూరి మహేష్, సత్యం తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 17ను విలీన దినోత్సవంగా ప్రకటించాలి



**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వాపురం**

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలి. లక్షలాది ఎకరాలు పేదలకు పంచిన ఘనత సీపీఐదే చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరావు సెప్టెంబర్ 17ను తెలంగాణ విలీన దినోత్సవంగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వరావు డిమాండ్ చేశారు మంగళవారం అశ్వపురం ఏఐటీయూసీ కార్యాలయంలో తెలంగాణ సాయుధ పోరాట వారోత్సవాల సభ మేలపుర సురేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశం కు ముఖ్య అతిథిగా కమటం వెంకటేశ్వరావు హాజరై మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను పాఠ్యాంశాల్లో చేర్చి, ఆ పోరాటంలో కీలక పాత్ర పోషించిన కమ్యూనిస్టుల త్యాగాలను భావితరాలకు తెలియజేయాలని కోరారు. తెలంగాణలో భూస్వామ్య, నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా సాగిన రైతాంగ పోరాటం ఫలితంగా లక్షలాది ఎకరాల భూమిని పేదలకు పంచిన ఘనత సీపీఐకి ఉందన్నారు. వేలాది మంది రైతులు, కార్మికులు, ప్రజలు పోరాటంలో పాల్గొని త్యాగాలు చేశారని పేర్కొన్నారు. చారిత్రక వాస్తవాలను పక్కనపెట్టి తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించడం సిగ్గుమాలిన చర్య అని కమటం వెంకటేశ్వరావు విమర్శించారు. నిజమైన చరిత్రను ప్రజలకు, ముఖ్యంగా యువతకు అందించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. 1947 ఆగస్టు 15 దేశానికి స్వాతంత్రం వచ్చిన తెలంగాణ నిజాం నవాబు నిరంకుశ పాలనకు దేశముక్కులు భూస్వాములు ఈ ప్రాంత ప్రజలను పీడిస్తూ వెట్టి చాకిరి బానిసత్వం కొనసాగిస్తూ మహిళలను అత్యాచారాలు చేస్తూ దమన కాండా నిర్వహించారు. దీనికి వ్యతిరేకంగా ఆనాడు దొడ్డి కొమరయ్య, మోహిం మోహినుద్దీన్, బద్దం ఎల్లారెడ్డి, నాయకత్వాన ఆనాడు చాకలి ఐలమ్మ ,మల్లు స్వరాజ్యం ,చంద్ర రాజేశ్వరరావు ఇలా అనేకమంది నాయకత్వంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సాహితులై నిజాం నవాబుకు వ్యతిరేకంగా పోరాటం చేసి సుమారు 5000 మంది ప్రాణత్యాగం చేశారని సెప్టెంబర్ 11 నుండి 17 వరకు జరిగిన పోరాటంలో వేలాదిమంది కమ్యూనిస్టు పార్టీ నాయకులు చనిపోయారని , 1948 సెప్టెంబర్ 17న తెలంగాణ విమోచన జరిగిందని , కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో సుమారు 24 లక్షల ఎకరాల భూ పంపిణీ జరిగిందని, దేశంలోనే పెద్ద పోరాటం తెలంగాణ సాయుధ పోరాటమేనని దీనిని పాఠ్యాంశాలలో చేర్చాలని భవిష్యత్ తరాలకు అందించాలని వారు డిమాండ్ చేశారు. ఈ పోరాటం భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సమానత్వం కోసం జరిగిందన్నారు. కానీ కొందరు రాజకీయ నాయకులు తమ స్వార్థం కోసం మత రాజకీయం సృష్టిస్తున్నారని ఇది సరైన విధానం కాదని వారన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం దీన్ని గుర్తించి సెప్టెంబర్ 17న విమోచన దినంగా ప్రకటించి తెలంగాణ సాయుధ పోరాటాన్ని పాఠ్యాంశాల్లో చేర్చాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి అనంతనేని సురేష్ ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి వేర్పుల మల్లిఖార్జున్ ఏఐటీయూసీ మండల అద్యక్షుడు రాయపూడి రాజేష్ సీపీఐ మండల కార్యవర్గ సభ్యులు ఏడేళ్ళ కమలాకర్ జక్కుల రామచందర్ కొత్తపల్లి సత్యనారాయణ నాయకులు అక్కినపల్లి నాగేంద్ర నాయకులు రెడ్డిబోయిన వెంకన్న బండ్ల వేంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక కేంద్రంగా మర్పడగ క్షేత్రం

**-కంచి పీఠాధిపతులను కలిసిన మర్పడగ క్షేత్ర నిర్వహణ కమిటీ**

**నంగునూరు/కొండపాక సెప్టెంబరు 15(తెలంగాణ పత్రిక):**

సిద్దిపేట జిల్లా కొండపాక మండలం మర్పడగలోని శ్రీ విజయ దుర్గా సమేత సంతాన మల్లికార్జున స్వామి క్షేత్రం ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెందుతోంది. క్షేత్రం కేంద్రంగా చేపడుతున్న ఆర్షధర్మ పరిరక్షణ కార్యక్రమాలను కంచి కామకోటి మూలామ్నాయ సర్వజ్ఞ పీఠాధిపతి శంకర విజయేంద్ర సరస్వతి స్వామి అభినందించారు. క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులకు ఆశీస్సులు అందించారు.

**కంచి పీఠాధిపతికి ఆహ్వానం**

తమిళనాడు రాష్ట్రం కాంచీ పురంలోని మణి మండపంలో చాతుర్మాస దీక్షలో ఉన్న కంచి పీఠాధిపతిని మర్పడగ క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులు దర్శించుకున్నారు. క్షేత్ర నిర్వాహకులు చెప్పెల హరినాథశర్మ నేతృత్వంలో ఈ పర్యటన జరిగింది. ఈ సందర్భంగా మర్పడగ క్షేత్ర రజతోత్సవాల కార్యక్రమాలను స్వామివారికి వివరించారు. వచ్చే ఫిబ్రవరి 1, 2, 3 తేదీల్లో నిర్వహించనున్న శ్రీ విజయదుర్గా మహాసామ్రాజ్య పట్టాభిషేకోత్సవాలకు హాజరై ఆశీర్వదించాలని ఆహ్వానించారు. కమిటీ ఆహ్వానానికి స్వామివారు సానుకూలంగా స్పందించినట్లు సభ్యులు తెలిపారు.

**ఘనంగా మహాసామ్రాజ్య పట్టాభిషేకోత్సవాలు**





మహాసామ్రాజ్య పట్టాభిషేకోత్సవాల్లో భాగంగా పలు ధార్మిక కార్యక్రమాలను నిర్వహించనున్నారు. అష్టోత్తర శత కుమారీ పూజ, త్రి శతవటుక పూజ, గజ ఆరోహణ సేవలను చేపట్టాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమాల గురించి తెలుసుకున్న శంకర విజయేంద్ర సరస్వతి స్వామి ఆశీస్సులు అందించారు. ఉత్సవాలను శాస్త్రోక్తంగా, వైభవంగా నిర్వహించేందుకు పలు సూచనలు చేశారు.

**గో సంరక్షణతో పాటు గజ సంరక్షణ**

గో సంరక్షణతో పాటు గజ సంరక్షణకూ ప్రాధాన్యం ఇవ్వాలని కంచి పీఠాధిపతి సూచించారు. ఏనుగుల సంరక్షణపై ప్రజల్లో మరింత చైతన్యం తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. "గో సంరక్షణతో పాటు గజ సంరక్షణపై కూడా ప్రజల్లో చైతన్యం పెరగాలి" అని పేర్కొన్నారు. ఏనుగులు విస్తారంగా ఉన్న ప్రాంతాల్లో వర్షాలు సమృద్ధిగా కురుస్తాయని పేర్కొన్నారు. ప్రకృతి సమతుల్యతలో ఏనుగుల పాత్ర కీలకమని వివరించారు. కాంచీపురంలో గజ శాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గజ సంరక్షణ విధానాలను తెలుసుకోవాలని మర్పడగ క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులకు సూచించారు.

**కాంచీపురం గజశాల సందర్శన**

కంచి పీఠాధిపతి సూచనల మేరకు క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులు కాంచీ పురంలోని గజశాలను సందర్శించారు. ఏనుగుల సంరక్షణ, పోషణ, ఆరోగ్య పరిరక్షణకు సంబంధించిన అంశాలను అక్కడి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మహాసామ్రాజ్య పట్టాభిషేక ఉత్సవాల్లో చేపట్టాల్సిన కార్యక్రమాలపై శంకర విజయేంద్ర సరస్వతి స్వామి తగిన సూచనలు చేశారు. మర్పడగ క్షేత్రాన్ని ఆధ్యాత్మిక, ధార్మిక కార్యక్రమాలకు ప్రధాన కేంద్రంగా తీర్చిదిద్దేందుకు నిర్వహణ కమిటీ చేస్తున్న కృషిని స్వామివారు అభినందించారు. ఈ పర్యటనలో క్షేత్ర నిర్వహణ కమిటీ సభ్యులతో పాటు గ్రామ సర్పంచ్ ఆకారం బాలరాజు, మోహన కృష్ణ శర్మ, రాజేంద్ర ప్రసాద్, సత్యం, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# చెన్నూర్ ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం





**-2027 గోదావరి పుష్కరాలకు చెన్నూర్ లో 70 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు**

**-రాష్ట్ర కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేక్ వేంకట స్వామి**

**తెలంగాణ పత్రిక సెప్టెంబర్ 15 మంచిర్యాల జిల్లా ప్రతినిధి :**

చెన్నూర్ ను ఆధునిక పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనులు చేపడుతున్నామని, 2027 జూలై లో జరగనున్న గోదావరి పుష్కరాలను ఘనంగా నిర్వహిం చేందుకు ప్రభుత్వం ప్రత్యేక ప్రణాళికతో ముందుకు సాగుతోందని రాష్ట్ర కార్మిక,ఉపాధి శిక్షణ, కర్మాగార, గనులు భూగర్భ శాఖ మంత్రి గడ్డం వివేకానంద అన్నారు. మంగళవారం జిల్లా లోని చెన్నూర్ లో పుష్కర ఘాట్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, నీటిపారుదల శాఖ అధికారి విష్ణు, మండల తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతీ ప్రసాద్, మున్సిపల్ చైర్ పర్సన్ పెద్దింటి పద్మ లతో కలిసి భూమిపూజ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ గోదావరి పుష్కరా లు 2027 కొరకు ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తం గా అభివృద్ధి పనుల కొరకు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని,ఇందులో భాగంగా భక్తుల కు ఎలాంటి ఇబ్బందులు కలుగ కుండా చెన్నూర్ లో పుష్కరాలు, మౌలిక వసతుల అభివృద్ధి కొరకు 70 కోట్ల రూపాయలతో పెద్ద ఎత్తున అభివృద్ధి పనులు చేపడుతున్నామని తెలిపా రు. సుమారు 8 కోట్ల రూపా యలతో పుష్కర ఘాట్లు, స్నానపు గదులు, రహదా రులు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగు తుందని, పుష్కరా లకు దాదాపు 1 లక్ష మంది భక్తులు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుగుణంగా రోడ్లు, త్రాగునీరు, పారిశుధ్యం, లైటింగ్, పార్కింగ్ తదితర మౌలిక వసతులను ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. గోదావరి రోడ్డుతో పాటు చెన్నూర్ పట్టణ ంలోని రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపడుతున్నామని, అంబేద్కర్ విగ్రహం నుంచి చెన్నూర్ వరకు సుమారు 5 కోట్ల 50 లక్షల రూపాయలతో రోడ్డు విస్తరణ, లైటింగ్ పనులు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. రోడ్డు విస్తరణలో షాపులు కోల్పోయిన చిరు వ్యాపా రులకు ప్రత్యామ్నాయంగా షాపులు కేటాయించేలా చర్యలు తీసుకుంటామని, పేదలు, చిరు వ్యాపారులకు ప్రయోజనం కలిగేలా 1 కోటి 20 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులతో అభివృద్ధి పనులు చేపడు తున్నామని తెలిపారు. అమృత్ 2.0 పథకం క్రింద సుమారు 30 కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులు చేపడుతున్నామని, ప్రతి ఇంటికి నల్లా ద్వారా త్రాగునీరు అందించే దిశగా చర్యలు కొనసాగుతు న్నాయని తెలిపారు. చెన్నూర్ పెద్ద చెరువును సుమారు 17 కోట్ల రూపా యలతో చేసేందుకు చర్య లు చేపడుతున్నామని, శివ్వారం గోదావరి మొసళ్ల మడుగు ప్రాంతాన్ని అభివృద్ధి చేసి పర్యాటక కేంద్రం గా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ఆలయాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని,రాష్ట్ర వ్యాప్తంగా ఆలయాల అభివృద్ధి కోసం నిధులు కేటాయించి పనులు చేపడుతు న్నామని, కాళేశ్వరం, ధర్మపురి, బాసర,భద్రాచలం, కోటిలింగాల, చెన్నూర్ లోని అంబ అగస్తేశ్వర ఆలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులు కొనసాగుతున్నాయ ని తెలిపారు. పుష్కరాల నాటికి ఆలయాలు, పుష్కర ఘాట్లు,రోడ్లు తదితర అభివృద్ధి పనులు పూర్తి చేసి భక్తులకు అన్ని రకాల సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. చెన్నూర్ లో నిర్మించిన 100 పడకల ఆసుపత్రిని ఈ నెలలోనే ప్రారంభించేలా చర్యలు తీసుకుంటు న్నామని, ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం విద్య,వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తుందని తెలిపారు.అనంతరం పుష్కర ఘాట్‌లోని హనుమాన్ ఆలయంలో భూమిపూజ నిర్వహించారు. చెన్నూర్ మున్సిపాలిటీ పరిధిలోని 3వ వార్డు బొక్కల గూడెంలో గౌడ సంఘం కమ్యూనిటీ భవనానికి భూమిపూజ చేశారు. సుమారు 30 లక్షల రూపా యల వ్యయంతో కమ్యూనిటీ భవనం నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు.పేద గౌడ కులస్తులలో ఇందిరమ్మ ఇళ్లు లేని అర్హులైన కుటుంబాలకు ప్రభుత్వం ద్వారా ఇళ్ల సౌకర్యం కల్పించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.చెన్నూర్ లో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, సన్న బియ్యం పంపిణీ తదితర అంశాలపై మంత్రి సంబంధిత అధికారులను అడిగి వివరాలు తెలుసుకున్నారు. అనంతరం జిల్లాలోని మందమర్రి మండలం రామకృష్ణాపూర్ ప్రాంతంలోని 5వ వార్డులో గల సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాలలో విద్యార్థు లకు షేర్ ద విజన్-ఖమ్మం సంస్థ ప్రతినిధి పి.నారాయణ అందజేసిన వాటర్ బాటిల్, నోట్ పుస్తకాలు,క్రీడా సామాగ్రి లతో కూడిన కిట్లను జిల్లా కలెక్టర్, క్యాతనపల్లి మున్సిపల్ కమిషనర్, కౌన్సిలర్లు,షేర్ ద విజన్ సంస్థ సభ్యుల తో కలిసి పంపిణీ చేశారు.ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కిట్లు అందించేందుకు ముందుకు రావడం అభినంద నీయమని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో రూఫింగ్ పనుల కొరకు 30 లక్షల రూపాయల డి ఎం ఎఫ్ టి నిధులు మంజూరు చేయడం జరిగిందని, విద్యార్థుల ఆరోగ్యం, పరిశుభ్రమైన త్రాగునీటి కొరకు ఆర్.ఓ.ప్లాంట్ ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. విద్యార్థులకు రెండు జతల యూనిఫాంలు, కాస్మెటిక్ ఛార్జీలు, క్రీడా సామగ్రి తదితర సౌకర్యాలు కల్పిం చడం జరుగుతుందని తెలిపారు. మెస్ చార్జీలను 40 శాతం పెంచడం జరిగిందని, ఉపాధ్యాయుల నియామకం చేపట్టి విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడం జరుగుతుందని తెలిపారు. చెన్నూర్ మండలం సోమనపల్లిలో ఏర్పాటు చేస్తున్న యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ స్కూల్ విద్యార్థులకు ఉన్నత విద్యాభ్యాసానికి ఎంతో ఉపయోగపడు తుందని, విద్యార్థులు అందుబా టులోకి వచ్చే ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.చెన్నూర్ లో డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు కేటాయించి పనులు చేపట్టడం జరిగిందని తెలిపా రు. ప్రభుత్వం అమలు చేస్తున్న బ్రేక్‌ఫాస్ట్ పథకం ద్వారా విద్యార్థు లకు అల్పాహారం అందిస్తు న్నామని, విద్యార్థులు క్రమశిక్షణతో చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం విద్య, వైద్య రంగాల కు అధిక ప్రాధాన్యత ఇస్తుందని, జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలలో ఈ సంవత్సరం విద్యార్థుల నమోదు పెరిగిందని తెలిపారు. సోమనపల్లిలో సుమారు 200 కోట్ల రూపా యలతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టడం జరుగు తుందని, విద్యార్థులకు మెరుగైన విద్యా సౌకర్యాలు అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని తెలిపారు.100 మందికి పైగా విద్యార్థులు ఉన్న పాఠశాలలకు ఆర్. ఓ. ప్లాంట్ల ఏర్పాటు, నాణ్యమైన ఆహారం, యూని ఫాంలు తదితర సౌకర్యాలు కల్పించడం జరుగు తుందని, సొంత భవనాలు లేని పాఠశాలలకు సొంత భవనాలు కల్పించే దిశగా చర్యలు తీసుకుం టున్నామని తెలిపారు.విద్యార్థులకు మెనూ ప్రకారం పౌష్టిక ఆహారం, ఏకరూప దుస్తులు, పుస్తకాలు అందించడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో లెర్నింగ్ అవుట్‌కమ్స్ మెరుగ్గా ఉన్నాయని, ఇదే స్థాయిని కొనసాగించేలా విద్యాశాఖ అధికారులు, ఉపాధ్యా యులు కృషి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో సీనియర్ నాయకులు సుద్దపల్లి సుశీల్ కూమార్, సంబంధిత శాఖల అధికారులు, ప్రజాప్రతి నిధులు తదితరులు పాల్గొన్నారు.